Vol. VI

No. 2

27th March, 1980.
(Thursday)
7 Chaitra, 1902 S. E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

| | | PAGES. |
|---|---|---|
| Oral Answers to Questions. | .. | 119 |
| Short Notice Questions and Answers. | .. | 142 |
| Written Answers to Questions. | .. | 158 |
| Matters Under Rule 329: | | |
| re: (1) Death of two workers of Naval Dock Yard in Visakhapatnam. | | 176 |
| re: (2) Creation of terror by C.P.I. (M) Workers in the Choutuppal Police Station Limits. | | 177 |
| re: (3) Handing over the Irram Manzil Govt. Quarters to Institute of Medical Sciences. | | 180 |
| re: (4) Search by Police in the Room of Sri D. Surendar Rao MLA at New MLAs' Quarters. | | 181 |
| re: (5) Fire accident at Paravallipalem in Tenali Taluk, Guntur District. | | 187 |
| re: (6) Fire accident in Chinadoddigallu Village of Nakkapalli Taluk, Visakhapatnam District. | | 189 |
| re: (7) Death of three persons due to collapse of Railway Over Bridge at [illegible] | | 190 |

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

| | |
|---|---|
| Speaker | .. Sri D. Kondaiah Chowdary. |
| Deputy Speaker: | .. Sri K. Prabhakar Reddy. |
| Panel of Chairmen: | .. 1. Smt. D. Indira. |
| | 2. Sri A. Eswara Reddy. |
| | 3. Sri K. Govinda Rao. |
| | 4. Sri N. Ganapati Rao. |
| | 5. Sri P. Goverdhan Reddy. |
| | 6. Sri K. B. Siddaiah. |
| Secretary: | .. Sri B. Sadasiva Reddy. |
| Joint Secretary: | .. Sri D. L. Narasimham. |
| Deputy Secretary: | .. Sri M. Ramanadha Sastry. |
| Assistant Secretaries: | .. 1. Sri S. Purnananda Sastry. |
| | 2. Sri Md. Ghouse Khan. |
| | 3. Sri T. L. Balaram. |
| | 4. Sri M. Viswanatham. |
| | 5. Sri J. V. Ramana Murthy. |
| | 6. Sri P. Bashaiah. |
| | 7. Sri A. V. G. Krishna Murthy. |
| Chief Reporter: | Sri Habeeb Abdur Rahman. |

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

---

Thirtieth Day of the Sixth Session of the
Andhra Pradesh Legislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

Thursday, the 27th March, 1980.

The House met at Half past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

Mr. Speaker:—We have got five calling attentions and about eight 329 matters to-day. Besides that we have got two Bills, Supplementary Estimates as well as Appropriation Bill. Therefore, I request the hon. Members to limit themselves as far as possible so that we may finish the agenda in time.

### Change of Management of Agnigundala Copper Mines in Vinukonda Taluk

337—

*5797-Q.—Sri A. Venkateswarulu (Vinukonda) :—Will the Minister for Prisons and Mines be pleased to state:

(a) whether it is a fact that the Management of Agnigundala Copper Mines in Vinukonda taluk, Guntur district, is changed from Hindustan Copper limited to Hindustan Zinc limited;

(b) if so, the reasons therefore;

(c) the present out put in that mine and the number of workers engaged; and

(d) whether there is any proposal to increase the number of wokerks and out put in the near future?

జైళ్ళ, గనులశాఖ మంత్రి (శ్రీ నిజాంవలీ):—(ఎ) అవునండి.

(బి) భారత ప్రభుత్వం అగ్నిగుండాల రాగి గనుల కౌలును హిందుస్థాన్ జింకు లిమిటెడుకు బదిలీ చేయాలని ఇటీవల నిర్ణయించింది. ఆ ప్రకారంగా రాష్ట్ర ప్రభుత్వం దానిని మెస్సర్సు. హిందుస్థాన్ జింకు లిమిటెడు పేరిట బదిలి చేసింది.

(సి) ఈ గని రోజుకు 120 టన్నుల ముడి లోహం ఉత్పత్తి చేస్తుంది. సగటున రోజుకు 320 మంది కార్మికులు పనిచేస్తున్నారు.

(డి) అవునండీ, ఉత్పత్తిని రెట్టింపు చేయాలని ప్రతిపాదించబడింది.

---

*An astrisk before the name indicates confirmation by the member.

శ్రీ ఎం. వెంకటేశ్వర్లు :—మంత్రిగారు(బి)కి సమాధానం చెబుతూ భారత ప్రభుత్వం అగ్నిగుండాల రాగిగనుల కౌలును హిందూస్తాన్ జింకు లిమిటెడ్‌కు బదిలీ చేయాలని నిర్ణయించింది కనుక ఆ ప్రకారంగా రాష్ట్ర ప్రభుత్వం చేసిందని అన్నారు. అసలు హిందూస్తాన్ కాపర్ లిమిటెడ్ నుంచి హిందూస్తాన్ జింకు లిమిటెడ్‌కు మార్చడానికి కారణమేమిటి ? అందులో కాపర్ రావడం లేదా? జింకు మాత్రమే వస్తూ ఉండడంవల్ల చేసారా? హిందూస్తాన్ జింకు లిమిటెడ్ మిగిలిన రాష్ట్రాలలో ఉంది. అక్కడ ఉన్న వేతన స్కేల్సుకు, మన రాష్ట్రంలో ఉన్న వేతన స్కేల్సుకు, ఏమైనా తేడా ఉందా ? ఉంటే కారణం ఏమిటి ?

శ్రీ నిజాంవలీ :—ఈ రెండు సంస్థలు గవర్నమెంట్ ఆఫ్ ఇండియావి. అవి స్టేట్ గవర్నమెంటువి కావు, ప్రయివేటు కంపెనీలవి కావు, వారు కేవలం లీజు ట్రాన్స్‌ఫర్ చేయమని కోరారు. ఎందుకు కోరారు అనేదానికి సమాధానం లేదు.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :—ఇది జింకు లిమిటెడ్‌కు ఇవ్వడం ఏమిటి ? మాకు అర్థం కావడంలేదు, వారు చేయమని అన్నారు కనుక చేశాము అని చెబుతున్నారు. అసలు కాపర్ మైనును జింకు లిమిటెడ్‌కు ఇవ్వడానికి కారణం ఏమిటి ? అది పరిశీలిస్తారా ?

శ్రీ నిజాంవలీ :—అక్కడ కావలసినంత కాపర్ దొరకడంలేదు. అది అన్ఎకనామికల్ అనే అభిప్రాయంతో, అక్కడ లెడ్ దొరకుతుందనే అభిప్రాయంతో ట్రాన్స్‌ఫర్‌కు కోరారని నాకు ఆఫీసర్సు ఇచ్చిన భోగట్టా.

శ్రీ ఎ. వెంకటేశ్వర్లు :—అక్కడ స్మెల్టింగు ప్లాంటు పెడితే కనీసం 400, 500 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. అసలు స్మెల్టింగు ప్లాంటును ఏర్పాటు చేయాలని మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని కోరిందా ?

శ్రీ నిజాంవలీ :—అది గవర్నమెంటు ఆఫ్ ఇండియా అండర్ టేకింగ్. అది వారు చేయాలి, స్టేట్ గవర్నమెంటు చేసినది ఏమీ లేదు.

## Mining Operation in the District by A. P. Mining Corporation

338—

*5760(A)Q.—Sri Nallapareddi Sreenivasul Reddy (Venkatagiri):— Will the Minister for Prisons & Mines be pleased to state:

(a) whether the State Government have reserved Government and Private granite and barytes mining plots in many districts for mining operations by Andhra Pradesh Mining Corporation;

(b) if so, whether the said Corporation is doing mining in all the said plots; and

(c) if not, whether the said plots will be allotted to educated unemployed for mining operations?

శ్రీ నిజాంవలీ :— (ఎ) అవునండి. బెరైటీస్ ప్రయివేట్ గ్రానైట్ రెండూ చేయలేదు. మంగంపేట, అనంతరాజ్ పేట, ఇంజమూరు-ఈ ప్రాంతాల్లో బెరైటీస్ చేశారు. బ్లాక్ గ్రానైట్ గుంటూరు, ఖమ్మం, వరంగల్లునల్లొండ అనంతపూర్, విశాఖపట్టణం జిల్లాలలో పరిశీలించవలసిందిగా ఎ. పి. మైనింగు కార్పొరేషనును కోరడం జరిగింది. అయితే ఎ.పి.ఎమ్.సి. ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ప్రయివేటు వ్యక్తులకు ఎవరికి లీజు ఇవ్వడం లేదు.

(బి) లేదండి.

(సి) ఆంధ్రప్రదేశ్ మైనింగు సంస్థ ప్రయోజనాలకు భంగం కలుగని ఎడల ప్రభుత్వం అట్టి అభ్యర్థనలను పరిశీలిస్తుంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—ఈ మైనింగు కార్పొరేషను చాలా నష్టంలో నడుస్తున్నది. మైనింగ్ ఆపరేషన్సు చేసినటువంటిచోట వచ్చినటువంటి బెరైటీసును అక్కడ పనిచేస్తున్నటువంటి వ్యక్తులు కార్పొరేషనుకు తెలియకుండా ప్రయివేటు పార్టీలకు అమ్మివేస్తున్నారు. ఇప్పుడు చేస్తున్నటువంటివే నష్టపడుతూ ఉంటే మళ్ళీ వాటిని రిజర్వు చేసి మైనింగ్ కార్పొరేషనుకు అంటగడితే ఎడ్యుకేటెడ్ అనెంప్లాయిడ్ గ్రాడ్యుయేట్సగతి ఏమికావాలి.

శ్రీ నిజాంవలీ :—ప్రారంభంలో కొంత నష్టం వచ్చిన మాట వాస్తవమే. ఇప్పుడు నష్టం రావడం లేదు. ఇప్పుడు నష్టాన్ని పూడ్చుకుని కార్పొరేషను ముందుకు పోతున్నది. అది సంపూర్తిగా పని చేయడం లేదని భావించడంలేదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—ఇది ఘోరమైన పరిస్థితిగా ఉంది. బెరయిట్ మైన్ ఓనర్స్ మొనాపలీ పెట్టుకొని కొత్తవారికి ఇవ్వకుండా చేస్తున్నారు. ఈ కార్పొరేషనును మంచి చేసుకొని, కొంత మంది వ్యక్తులను మంచి చేసుకొని చేస్తున్నారు. ఇది అన్యాయం. పట్టా ల్యాండుతో సహా ప్రయివేటు బెరైట్సు మైన్సును వింజమూరు ఏరియాలో రిజర్వు చేసుకొని ఉన్నారు. ఎడ్యుకేటెడ్ అనెంప్లాయిడ్ గ్రాడ్యుయేట్స్ పెట్టుకున్నా ఇవ్వకుండా అక్రమంగా నిలిపివేస్తున్నారు. వెంటనే ఈ చర్యలను అరికట్టి ఎడ్యుకేటెడ్ అనెంప్లాయిడ్ గ్రాడ్యుయేట్సను మీరు ప్రోత్సహిస్తారా లేదా ? కనీసం ప్రయివేటు ప్లాట్సు అయినా ఇచ్చేదానికి పూనుకుంటారా ?

శ్రీ నిజాంవలీ :— రిజర్వు చేసిన ఏరియాలలో ఇవ్వడానికి వీలులేదు. రిజర్వు కాని ఏరియాలలో కావాలని ఎవరైనా ఎడ్యుకేటెడ్ అనెంప్లాయిడ్ గ్రాడ్యుయేట్స్ అర్జీలు పెడితే వాటిని తప్పకుండా ప్రభుత్వం పరిశీలిస్తుంది. ప్రయివేటు ప్లాట్సు కాని గవర్నమెంటు ప్లాట్సు కాని అన్ని ఒకటే. మైనింగు అనేది ఎక్కడున్నా కాని ప్రభుత్వానిదే.

శ్రీ వెంకటేశ్వరరావు (కొల్లాపూర్) :—దాదాపు 4, 5 జిల్లాలలో మైనింగు కార్పొరేషనువారి బ్లాక్ గ్రానైట్ మైన్సు పని చేయడంలేదు.

అటువంటప్పుడు ప్రయివేటు ఇంటర్ ప్రిన్యూర్స్ టేకప్ చేసి దానిని ఎక్స్‌ప్లాయిట్ చేయడానికి అవకాశం కల్పించకుండా అంతఃవిధించడంలో ఔచిత్యం ఏమిటి ?

శ్రీ నిజాంవలీ :—గత సంవత్సరం నుంచి ఎ. పి. మైనింగు కార్పొరేషను ఇన్వెస్టిగేట్ చేస్తున్నది ఇంకొక 6 మాసాలలో ఇన్వెస్టిగేషను పూర్తి చేస్తుంది. సాధ్యమైనంతవరకు పబ్లిక్ సెక్టారును ఎంకరేజి చేయాలనే ఉద్దేశం ఉంది. బ్లాక్ గ్రానైట్స్‌కు ఎక్స్‌పోర్టు క్వాలిటీ ఉంది. దానివల్ల ఎక్కువ లాభం వస్తుందని దానిని పబ్లిక్ సెక్టారుకు రిజర్వు చేశాము.

8 40 a.m. **Payment of Compensation for the Lands taken over by Government for Construction of Houses**

339—

*5762-(M)-Q.—Sarvasri K. Bala Rama Krishna Murthy (Addanki) and M. Naryana Rao (Parchur) :—Will the Minister for Housing and Harijan Welfare be pleased to state:

(a) whether it is a fact that Government issued orders for payment of compensation in full to the lands taken over by the Department for construction of houses from the small farmers;

(b) whether this order will apply to the old cases, prior to the issue of this order; and

(c) whether the Government will consider sympathetically for payment of the full amount in one instalment to those who have received one or two instalments previously?

గృహనిర్మాణ, హరిజన సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కె. రంగారావు) :—

(ఎ) రెండున్నర ఎకరాల మాగాణి లేదా అయిదు ఎకరాల మెట్టకు మించకుండా కొద్దిపాటి భూకమతాలుగల వ్యక్తుల నుండి గ్రామీణ ప్రాంతాలలో గల భూమిని సేకరించిన సందర్భంలో,ఇతర రాబడి వనర్ల మూలంగా కుటుంబఆర్థిక పరిస్థితి బాగా వున్ననే తప్ప, నిధుల లభ్యతకు లోబడి పరిహారాన్ని ఏక మొత్తంలో చెల్లించవచ్చని 17-12-75 తేదీగల ప్రభుత్వ మెమొ నెం. 5092/సి 1/75-1 లో ఆదేశాలు జారీ చేయబడ్డాయి.

(బి), (సి) లేదండీ.

శ్రీ ఎం. నారాయణరావు (పర్చూర్):—ప్రస్తుతం ఉన్న జి. ఓ. ప్రకారం ఇవ్వడానికి వీలులేదని కలక్టరుగారు చెబుతున్నారు. ఆ జీ.ఓ. ని రద్దు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే అద్దంకి తాలూకా గొల్లాపల్లి శివారు, తాటివారిపాలెం కూతలమర్రు అట్లా మరికొన్ని గ్రామాలలో ఇవ్వడానికి వీలులేదని, జి.ఓ. రద్దు అయితే తప్ప ఇవ్వము అని ఇప్పటికి కూడా కలెక్టరుగారు చెప్పడం జరుగుతోంది, అందువల్ల వెంటనే ఇప్పించే ఏర్పాటు చేసారా?

శ్రీ కె. రంగారావు:— అధ్యక్షా, 2 1/2 ఎకరాల మాగాణి 5 ఎకరాల మెట్ట లోబడి ఉన్నటువంటి రైతుల భూమి స్వాధీనం చేసుకుంటే ఇవ్వాలని ఆ పరిస్థితులనుబట్టి ఆర్థిక వనరులనుబట్టి రైతులయొక్క ఇతర ఆదాయ పరిస్థితులను బట్టి మొత్తం ఒక సారి ఇవ్వాలని ఆ జి.ఓ. 1975 లో ఆ గవర్నమెంటు ఇవ్వడం జరిగింది. కాని వాస్తవంగా అది అమలు జరగలేదు. అది అమలు జరపడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. అది అమలు జరిగేటటువంటి విషయం వచ్చినట్లయితే ఈ లోబడినటువంటి రైతులకు మాత్రం ఇంకా చెల్లించవలసిన వాయిదాలు ఏమైనా ప్రభుత్వం నిర్ణయం చేసుకున్నట్లయితే చెల్లించవలసిన వాయిదాలు ఎన్ని ఉన్నప్పటికి ఆ రైతులకు తప్పకుండా చెల్లించడానికి ఆలోచిస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. బలరామకృష్ణమూర్తి:— ఒకటి రెండు వాయిదాలు ఇచ్చిన వారికి ఇవ్వడానికి అవకాశం లేదు. ఆ జి.ఓ. మారితే తప్ప మేము ఏమి చేయడానికి వీలు లేదని కలెక్టరుగారు చెప్పడం జరిగింది. ప్రకాశం జిల్లాలో అటువంటి కేసులు దాదాపు 10, 12 దాకా ఉన్నాయి. అలానే స్టేటువైడుగా ఉన్నాయి కాబట్టి ఒకటి రెండు వాయిదాలు ఇచ్చినవారికి పూర్తిఎమౌంటు ఇచ్చేదానికి ప్రయత్నం చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. రంగారావు:— నేను మనవి చేశాను అధ్యక్షా, జి.ఓ. వచ్చింది గాని దానిని అమలు జరపలేదు. అమలు జరపడం అనేది గవర్నమెంటు నిర్ణయము చేసినట్లయితే దానిని రద్దుచేయవలసిన అవసరంలేదు. మొట్టమొదటి జి.ఓ. ఉన్నది కనుక మెమో ఉన్నది కనుక దాని ప్రకారం చెల్లించడానికి ఆలోచన చేస్తాము.

శ్రీ కె. బలరామకృష్ణమూర్తి:—కొన్ని కేసులలో ఇవ్వడం కూడా జరిగింది గాని ఒకటి రెండు వాయిదాలు ఇచ్చిన దాంట్లోనే వారిని ఇబ్బందులు పెడుతున్నారు కాబట్టి దానిని పూర్తిచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. రంగారావు:—తప్పకుండా ఆలోచిస్తాము.

శ్రీ ఎం. ఈరన్న (ఆలూరు):—కర్నూలు జిల్లా ఆలూరు తాలూకాలో స్థామనాల చెరువు క్రింద రైతుల భూములు తీసుకున్నారు. ఈ రోజువరకు 64 లక్షల రూపాయలు రావాలి. ప్రభుత్వం ఎప్పుడు ఇస్తుందో తెలియడంలేదు.

మిస్టర్ స్పీకర్ :—అది హౌవుసు సైట్సు కాదు.

శ్రీ బి. సమ్మయ్య (పర్కాల):—మంత్రిగారు 1975 లో జి.ఓ. వచ్చింది అని చెప్పారు. అది అమలు జరుపలేదని ఒప్పుకున్నారు. అసలు అమలు జరపక పోవడానికి గల కారణాలు ఏమిటి? ఇప్పటికైనా ప్రభుత్వం అమలు జరపడానికి తగిన చర్యలు తీసుకుంటుందా?

శ్రీ కె. రంగారావు:—తప్పకుండా తీసుకుంటాము.

శ్రీ పి. వెంకటరావు (నూజివీడు):—రైతులమీద టాక్సు వేసినట్లు ఉంది. అట్లా కాకుండా అల్టర్ నేటు స్కీమ్సు మనం చేసుకొని మనం డబ్బు ఇవ్వవలసిన

అవసరం ఉంది కాబట్టి ఇట్లా చేయడం ఏ మాత్రం భావ్యంగా లేదు. మనము ఎప్పుడు సైట్సు తీసుకున్నామో అప్పుడే ఇవ్వవలసిన బాధ్యత ఉంది. దీనికి ఆల్టర్ నేటుగా ఏదైనా స్కీమ్సు డెవలప్ చేయడానికి ప్రయత్నం చేస్తారా?ఏదైనా ఆల్టర్ నేటు స్కీముగాని మరొక ఏజన్సీ గాని?

శ్రీ కె. రంగారావు:—ఇళ్ళస్థలాలు కొనడానికి బ్యాంకు వారు ఇచ్చే అవకాశాలు లేవు. అయితే ఉన్నటువంటి పోలసీ ప్రకారంగా మనం తీసుకుంటు న్నాము. రైతుల దగ్గర ఇళ్ళస్థలాలకు భూములు సేకరించినప్పుడు 5 వాయిదా లలో ఇవ్వాలని ఒక పోలసీ ప్రకారం మనం చేస్తూ ఉన్నాము. బ్యాంకులనుంచి తీసుకొని ఇళ్ళ స్థలాలు కొనడానికి ఏమాత్రం అవకాశం లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రెకల్):—పాత కేసులకు ఇచ్చేదిలేదని చెప్పారు. అలాంటివారు చిన్న రైతులు ఐనప్పుడు ఉన్న రెండు ఎకరాలు తీసుకొని అసలు ఇవ్వము అని చెప్పడంలో అర్థంలేదు. అందుకు వీటికి కూడా ఇచ్చేందుకు ఆదేశం ఇస్తారా?

శ్రీ కె. రంగారావు:—చిన్న రైతులు అయితే తప్పకుండా ఆలోచిస్తాము.

## Development of Ethipothala Waterfalls

340—

*5836 Q.—Sri N. P. Venkateswara Choudary (Chittoor) :—Will the Minister for Tourism, Women and Child Welfare be pleased to state:

(a) Whether it is a fact that Ethipothala water falls near Nagarjunasagar, a tourist spot is neglected and tourist importance is not given to that place;

(b) whether it is also a fact that the approach road as well as the rest house were neglected there; and

(c) whether there is any proposal with the Government to bring the said place into thc tourist map of Andhra Pradesh?

Minister for Tourism (Smt. Roda Mistry) :—(a) No, Sir.

(b) No, Sir.

(c) Yes Sir.

8. 40 a.m.

శ్రీ ఎన్.పి. వెంకటేశ్వర చౌదరి:—అంటే ఇంతవరకు ప్రతిపాదన లేదని అర్థమా, ఇంకా కొంచెం క్లారిఫై చేస్తే బాగుంటుంది.

శ్రీమతి రోడా మిస్త్రి :—ఎత్తిపోతలను నెగ్లెక్టు చేసినారా అంటే లేదని చెప్పినాను. దానికి అవును అని కాదు కదా. The question is 'whether it is also a fact that the approach road as well as the rest house were neglected there, and the answer is 'No, Sir'. We have already spen Rs. 53,000 for construction of staff quarters at the guest house and

Rs. 23,700 for renovation of tourist guest house in 1979-80. The work is in progress. It depends how quickly the P.W.D. authorities us. The P.W.D. laid an approach road. The Transport Corporation is plying buses between Nagarjunasagar and Macherla touching Ethipothala. The Forest Department have established a crocodile sanctuary. We requested them to give a view point. The estimates are awaited.

### Introduction of Direct Train from Tirupathi to Vizag

341—

*5746-Q.—Sri A. Eswara Reddi (Tirupathi):—Will the Minister for Roads & Buildings be pleased to state:

(a) whether there is any proposal to introduce a direct train from Tirupathi to Visakhapatnam or to Srikakulam since there is a lot of traffic potential and

(b) the reasons for discontinuing th fast train from Tirupathi to Vizag?

రోడ్లు, భువనాలశాఖ మంత్రి (శ్రీ కె. రోశయ్య) :—(ఎ) లేదండి, 79/80 నెంబరు గల పూరి-తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆ ప్రయాణీకుల అవసరాలను తీరుస్తున్నాయి.

(బి) ఒంగోలు-బిట్రగుంట సెక్షనులో గండ్లుపడిన మూలంగా, లైను కెపాసిటీ తగ్గిపోయింది. అందుచేత విజయవాడ-తిరుపతి మధ్య సదరు 79/80 నెంబరు ఎక్స్‌ప్రెస్ రైళ్లను తాత్కాలికంగా నిలిపివేయడం జరిగింది. ఆ రైళ్లను ఇటీవలే అనగా 15-2-80 నుండి తిరిగి ప్రారంభించారు.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి:— ఇప్పుడు తిరుపతి నుంచి పోయే ప్రయాణీకులకు గూడూరులో దిగడం హావురా ఎక్స్‌ప్రెస్‌లో గాని హౌరా మెయిలులో గాని పోవడానికి అవి చాల క్రిక్కిరిసి ఉండడం చాలా కష్టం అవడం జరుగుతోంది. అందుచేత తిరుపతి టు పూరికి గాని లేకపోతే కలకటా వరకు గాని త్రు ట్రెయిను వేయడానికి మంత్రిగారు ప్రయత్నం చేస్తారా? తరువాత బొగ్గు కొరతవల్ల పూరి ఎక్స్‌ప్రెస్‌కి స్టాపు చేశాము అన్నారు. ట్రెయిను స్టాపు చేశారు సుమారు ఒక సంవత్సరంవరకు బొగ్గు కొరత ఉంటే ప్రయాణీకులకు ఇబ్బంది అవుతుంది. అందుచేత దానికి డీసెల్ చేసే దానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ కె. రోశయ్య:—ఈశ్వరరెడ్డిగారు నా సమాధానము విన్నట్లు లేదు. పూరి-తిరుపతి బండి గండ్లు పడిన కారణంగా తాత్కాలికంగా ఆపివేయడం జరిగింది. తరువాత ఫిబ్రవరి 15వ తారీకునుంచి పునరుద్ధరించడం జరిగింది. అందుచేత పూరి-తిరుపతి సరాసరి ప్రయాణం చేసినటువంటి ప్రయాణీకులకు ఉన్నటువంటి సౌకర్యం ఉంది. మరొక ట్రయిను ఇంటర్‌డ్యూస్ చేసే సంగతి త్రు ట్రయినుకి అవకాశం లేదని మనవి చేశాను. తిరుపతినుంచి చాలా యాత్రికులు

వస్తూ పోతూ ఉంటారు కాబట్టి వారు ప్రయాణం చేసే దానికి కొన్ని కేరేజస్ ఇతర ట్రయిన్సులో ఉంటాయి. ఇతర ట్రయిన్సు కూడా ఉంటాయి. ఇప్పుడు ఉన్న పరిస్థితిలో మరొక ట్రయినుని ఎడిషనల్ గా వేయడానికి సాధ్యం కాదు.

శ్రీ ఎన్.ఎస్.ఎన్. రెడ్డి (విశాఖపట్టణం 2):— అది ఎక్స్ప్రెస్ అని అన్నారు. అది ఎక్స్ప్రెస్ కాదు. పాసెంజరు. అది ఎప్పుడు వస్తుందో ఎప్పుడు వెళుతుందో తెలియదు. పేరుకిమాత్రం ఎక్స్ప్రెస్. అందుచేత ఫాస్టు ఎక్స్ప్రెస్ వేయడానికి మంత్రిగారు ప్రయత్నం చేస్తారా?

శ్రీ కె. రోశయ్య:— ఒకవేళ అలాంటిది ఉంటే అది ఇంకా స్పీడుగా నడిచేట్లు చేయడానికి ప్రయత్నం చేస్తాను. దానికి డీసెల్ ఇంజను వేసేదానికి కూడా అవకాశం ఉంటుందేమో ఆఫీసర్లతో డిస్కస్ చేస్తాను.

## Illegal Occupation of Government Land at Public Garden by Asif Tennis Club

342—

*5867-Q.—Sarvasri P. Janardhan Reddy (Kamalapur) Shivlal (Karvan) and S. Santosh Reddy (Armur):—Will the Minister for Roads and Buildings be pleased to state:

(a) whether it is a fact that the Government land at public gardens has been occupied illegally by the "Asif Tennis Club".

(b) whether the management of club are having any legal documents for the possession of the Government land; and

(c) if not, the action taken by the Government to vacate the Government land?

Smt. Roda Mistry :—(a) Yes, Sir.

(b) No, Sir. They have not produced any documents to Government.

(c) Action is being taken to evict the Club authorities under Andhra Pradesh Land Encroachment Act and a part of the building has been taken over. But the party has gone to Court and the matter is subjudice.

8.50 a.m.

Mr. Speaker :—We will leave it now, as the matter is under subjudice.

## Inclusion of Pondara etc. Communities in the List of B.Cs.

343—

*5761(F)-Q.-Sarvasri P. Sreerama Murthy (Amadalavalasa) and Sri K.A.N. Bhukta (Harichandrapuram):-Will the Minister for Minior Irrigation and Backward Classes Welfare be pleased to state;

(a) whether the State Backward Classes Conference recommended that castes of Pondara, Kummari, Sista Karanam, Koorakula, Buragam Kalinga etc., for inclusion in the list of Backward Classes;

(b) whether the Government implemented the said recommendation; and

(c) if not, when it is going to implement?

చిన్న తరహా నీటిపారుదల, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ జి. శ్రీరాములునాయుడు):— (ఎ) లేదండీ.

(బి) మరియు (సి) ఈ ప్రశ్నలకు తావులేదు.

శ్రీ పి. శ్రీరామమూర్తి:— ఏ ఏ కులాలను బి. సి. లలో చేర్చాలని స్టేట్ లెవెల్ బి. సి. కమిటీ రికమండ్ చేసింది? అటువంటి వాటికోసం ఒక కమిషన్‌ను వేసి ప్రభుత్వం పరిశీలన చేస్తుందా?

శ్రీ జి. శ్రీరాములునాయుడు:— స్టేటు లెవెల్ కమిటీ ఈ సిఫార్సు ఏమీ చేయలేదు. సెంట్రల్ లెవెల్‌లో ఒక కమిటీ ఉన్నది, దాని నివేదిక వచ్చిన తరువాత పరిశీలన చేసి చేస్తాము.

## Private Buses Taken on Hire by APSRTC

344—

*5854-Q.-Sri T. Amrutha Rao (Tadikonda):—Will the Minister for Transport be pleased to state:

(a) whether it is a fact that the APSRTC are running private buses taken on hire;

(b) if so, the reasons therefor;

(c) the charges paid to each bus; and

(d) the number of private buses taken on hire in each depot?

Minister for Transport (Sri A. Vengal Reddy):—(a) Yes, Sir.

(b) the Corporation had to resort to hiring of private buses in view of the inadequate supply of chassis, bus bodies and the difficulties in providing adequate finances for the replacement augmentation and other programmes.

(c) the Corporation pays at the rate of Re. 1-35 Ps. per kilometre for the actual kilometres operated in the districts.

(d) the Depot-wise break up of 18 vehicles hired is furnished hereunder:

| | | | |
|---|---|---|---|
| (1) | Kakinada | .. | 10 |
| (2) | Visakhapatnam | .. | 4 |
| (3) | Vizianagaram | .. | 2 |
| (4) | Tuni | .. | 1 |
| (5) | Amalapuram | .. | 1 |
| | | | 18 |

శ్రీ టి. అమృతరావు:— ప్రయివేటు బస్సులు అద్దెకు తీసుకొని వేలకొద్దీ రూపాయలు వారికి ఇచ్చేబదులు కొత్త బస్సులు ఎందుకు కొనకూడదు ?

శ్రీ ఎ. వెంగళరెడ్డి:— డబ్బులేక కొనడం లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రెకల్):— ఫయినాన్సు కార్పొరేషన్ ద్వారా సెట్విన్‌కు బస్సులు ఇప్పించి మనం ప్రయివేటు బస్సులు కిరాయికి తీసుకునే పరిస్థితి ఎందుకు ? ఫయినాన్సు కార్పొరేషన్ ద్వారా తీసుకున్న బస్సులు ఆర్.టి.సి.లో నడిపించే ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎ. వెంగళరెడ్డి:— అక్కడ కూడా లిమిట్ అయిపోయింది.

## Power cut to Agriculturists

345—

*5695-Q.-Sri M. Venkaiah Naidu (Udayagiri):-Will the Chief Minister be pleased to state:

(a) whether it is also a fact that cut has been imposed in the supply of electricity to agriculturists in the state;

(b) whether it is a fact that the ryots are facing much difficulties on account of the same; and

(c) whether there are any proposals with the Goverment. to supply electricity to the ryots without any interruption ?.

పంచాయతీరాజ్ శాఖమంత్రి (శ్రీ ఎమ్. బాగారెడ్డి):— (ఎ) విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడి ఉన్న దృష్ట్యా, వ్యవసాయ వినియోగదారులకు విద్యుచ్ఛక్తి సరఫరా చేసే సమయం తగ్గించబడింది. అందుకనుగుణంగా వ్యవసాయానికి విద్యుత్తు సరఫరా చేసే ఫీడర్లకు రోస్టరింగు పద్ధతి ప్రవేశపెట్టబడింది. ఈ పద్ధతి ప్రకారం ప్రతిరోజూ ప్రతి ఫీడరుకు కనీసం 8 గంటలపాటు ఒకే దఫాగా గాని రెండు దఫాలలో గాని సరఫరా లభిస్తుంది.

(బి) రైతులకు కొంత అసౌకర్యం కలిగినప్పటికీ, విధించిన పరిమితి లోపల ఈ పద్ధతి మొత్తం మీద సంతృప్తికరంగా పనిచేస్తున్నది.

(సి) నిర్ణీత సరఫరా వేళలలో వ్యవసాయ వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుచ్ఛక్తి సరఫరా అయ్యేటట్లు చూడడానికి చర్యలు తీసుకోబడ్డాయి.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు: — టెక్నికల్ రిప్లయి కాకుండా అసలు రిప్లయి చెప్పిస్తారా ? వారికి గ్రామాలలో పరిస్థితి తెలుసు. అసలు పరిస్థితి చెపుతారా ?

శ్రీ ఎం. బాగారెడ్డి:— ఇబ్బంది ఉన్నమాట వాస్తవం. మన రాష్ట్రంలోనే కాక వేరే కొన్ని రాష్ట్రాలలో కూడా వ్యవసాయానికి సంబంధించినంత వరకు ఇబ్బంది వున్నమాట ప్రతి వ్యక్తికి తెలిసిన విషయమే. మన రాష్ట్రంలో

థర్మల్ పవర్ 1050 మెగావాట్సు ఉత్పత్తి కావలసింది 607 మెగావాట్సు మాత్రమే అవుతున్నది. హైడ్రో పవర్ 838 మెగావాట్సు ఉత్పత్తి కావలసింది 285 మెగావాట్సు మాత్రమే అవుతున్నది. మొత్తానికి 1888 మెగావాట్సు ఉత్పత్తి కావలసింది 972 మెగావాట్సు మాత్రమే అవుతున్నది. అందువల్ల 30 శాతం వరకు ఎస్.టి. పవర్ ఇండస్ట్రీస్‌కు కూడా కట్ చేయడం జరిగింది. వ్యవసాయానికి సంబంధించిన విద్యుచ్ఛక్తి సరఫరా పరిస్థితిని గురించి విద్యుచ్ఛక్తి డిమాండులో ఇంతకుముందు మనవి చేశాను. 8 గంటలు విద్యుచ్ఛక్తి ఇచ్చేందుకు ఏర్పాటు చేయబడింది. డివిజనల్ ఇంజనీర్లు ఏ ఏ ఫీడర్ల మీద ఎన్ని గంటలు ఇస్తున్నారు అనే విషయం కరపత్రముల ద్వారా తెలుపడం జరిగింది. ఈ 8 గంటలు బావులలో నీరు ఉండదు. అందుకని ఒకసారి 4 గంటలు ఒకసారి 4 గంటలు ఇవ్వాలని ఏర్పాటు చేయబడ్డది. కొన్నిసార్లు ఈ 8 గంటలు కూడా రాలేదన్న సంగతి నాకు తెలుసు. ఈ పరిస్థితుల్లో తొందరగా దీనిని ఇంప్రూవ్ చేయాలనే ఉద్దేశం విద్యుచ్ఛక్తి బోర్డుకు, ప్రభుత్వానికి వుంది. థర్మల్ పవర్ స్టేషన్, విజయవాడ 210 మెగావాట్సును ఏప్రిల్, మే లో జనరేట్ చేయడం జరుగుతుంది. ఏప్రిల్ ఫస్టు వీక్‌లో నాగార్జునసాగర్‌లో 100 మెగావాట్సు ఉత్పత్తి చేసే ఇంకో సెట్టు కూడా పని చేయడం ప్రారంభమవుతుంది. పరిస్థితులు బాగుపడవచ్చు. ఒరిస్సా ప్రాంతంలో వర్షాలు లేనందువల్ల హైడ్రో ఎలక్ట్రిసిటీ జనరేషన్ తక్కువ అయినందువల్ల ఈ ఇబ్బంది ఎదుర్కొంటున్నాము. మన రాష్ట్రమే కాకుండా ఒక్క కేరళ తప్ప, మిగతా రాష్ట్రాలలో–నేను చూసిరావడం జరిగింది–బీహారు, బెంగాల్, హరియానా రాష్ట్రాలలో మనకంటే ఎక్కువ ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. వారు ఎదుర్కొంటున్నారు కాబట్టి మనం ఎదుర్కోవాలని కాదు. వ్యవసాయానికి కొంత ప్రాధాన్యత ఇచ్చి వారికి కట్ చేయకుండా ఏర్పాటు చేస్తున్నాము. ఇంత చేసినా కూడా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అనే విషయం నాకు తెలుసు.

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు:— ఇప్పుడు

Mr. Speaker:— You limit yourself Mr. Naidu. Because the Minister says there is a limit at the supply of electricity. We cannot help. The Govt. can't bring the rain here.

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు :— మీరు అట్లా చెబితే ఎట్లా అధ్యక్షా. Then Engineers cannot bring electricity at all. సీజనుకు ముందు విద్యుచ్ఛక్తి ఇలా తగ్గుతుందని బోర్డువారికి తెలుసు. సీజనుకు ముందు ఇలా తగ్గుతుందని ప్రకటించి, ఇన్ని గంటలు రెగ్యులేట్ చేస్తామని ప్రకటించాలి. మంత్రి హామీ ఇచ్చిన తరువాత హౌసులో ఆందోళన జరిగిన తరువాత కరపత్రాలు పంచారు. రైతులు చాలా నష్టపడిన తరువాత పవర్ కట్ వుందని కరపత్రాలు పంచడం జరిగింది. ఇవన్నీ తరువాత జరిగాయి. రైతాంగానికి నష్టం జరిగింది. ఈ 8 గంటలు పెట్టడంవల్ల అనేది నిజమే కదా? వాకాడులో గ్రామస్థులందరికి నష్టం జరిగిందని పిటిషన్ పెట్టడం జరిగింది. అంటే ఈ పరిస్థితి ఒక ముఖ్యమైన వి.ఐ.పి. విశేషకే ఉంటే, 8 గంటలు నష్టాయి

లేకుండా ఉంటే you can imagine about the villages where are no important people. రైతాంగము నష్టపోయారు. నష్టపోయిన రైతాంగానికి మీరు ఏ విధంగా నష్టపరిహారం చెల్లిస్తారు. నష్టపరిహారం చెల్లించే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? మంత్రిగారు కనీసం ఇప్పుడయినా ఈ విషయం పరిశీలిస్తారా?

9.00 a.m. శ్రీ యం. బాగారెడ్డి :—ఎలక్ట్రిసిటీవల్ల ఎఫెక్టు అయ్యేదానిలో వి.ఐ.పి. అని నాన్-వి.ఐ.పి. అని అందులో తేడా ఏమీ లేదు. నాకు నాలుగు మోటార్సు ఉన్నాయి. నేనూ వ్యవసాయదారుడినే. ఈ విధంగా జరిగింది. ప్రయత్నం చేశారు. అసలు ప్రయత్నం చేయలేదని కాదు. కొన్ని సార్లు ప్రయత్నము చేసినా కూడా సిట్యుయేషన్సు మన కంట్రోలులో లేనటువంటి పరిస్థితులు ఉంటాయి. ఇప్పుడు నష్టపరిహారం విషయం అది వేరే సమస్య, దీనికి సంబంధము లేదు.

శ్రీ జి. నాగేశ్వరరావు (పొన్నూరు) :— కేరళకు మనము ఒక ఎగ్రిమెంటు ప్రకారంగా లాస్టు ఇయర్ పవర్ ఇస్తాము అన్నాము. మన పవర్ సప్లయి పొజిషన్ బాగా ఉంది అప్పుడు. లాస్టు ఇయర్ బాగా ఉన్నప్పుడు ఈ సంవత్సరం ఈ మాదిరిగా సార్టేజి రావడానికి కారణం ఏమిటి? కేరళకు మనము ఇంకా కంటిన్యూ చేస్తున్నామా? మనము చేసుకున్న ఎగ్రిమెంటు ప్రకారంగా ఇంకా ఇసున్నామా, ఆ వివరాలు తెలియజేస్తారా?

శ్రీ యం. బాగారెడ్డి :— గౌరవనీయసభ్యులు నాగేశ్వరరావుగారు చెప్పినది నాకు తెలిసినంతమటుకు కేరళ వారికి హైడ్రో ఎలక్ట్రిసిటీ ఉంది. మనము ఇవ్వవలసిన అవసరం లేదు. వారు బెంగల్ విషయం అంటున్నారో, ఏమో? బెంగాల్ కు ఇస్తామని చెప్పి అంటిమి. కాని కేరళకు ఇవ్వవలసిన అవసరం లేదు. బెంగాల్ కు ఇస్తాము అన్నాము కాని అది కూడా ఇవ్వలేదు. ఒరిస్సాలో చాలా తక్కువ వర్షాలు కురిసినందువల్ల మచ్ కండ్ డామ్ లోపల నీరు లేనందువల్ల హైడ్రో జనరేషన్ పవర్ 500, 600 మెగావాట్సు తగ్గిపోయింది. అందువల్లనే ఈ ఇబ్బంది.

శ్రీ యన్. రాఘవరెడ్డి :—ముందు ప్రకటించి చెప్పకపోవడంవల్ల పైర్లు ఎండిపోయాయి. నష్టపరిహారం పూర్తిగా ఇవ్వకపోయినా కనీసం వారికి మినిమమ్ మాఫీ చేస్తారా? నెల వారీ బిల్స్ అయినా మాఫీ చేస్తారా? పైరు ఎండిపోయింది. పెట్టిన పెట్టుబడి అంతా పోయింది.

శ్రీ యం. బాగారెడ్డి :—ఇది సెపరేట్ సమస్య.

శ్రీ పి. వెంకట్రావు :— ఇప్పుడు ఈ స్థితి వచ్చిన తరువాత విజయవాడ నాగార్జునసాగర్ వి ఎక్స్పిడైటు చేసి 300 మెగావాట్సు తీసుకొని రావడం జరిగింది. సంతోషం. ఉన్న దానికి డిస్ట్రిబ్యూషన్ ఎట్లాగ అన్నప్పుడు ఈ నెలాఖరు లోపల షుగర్ ఫ్యాక్టరీలు క్లోజ్ అయిపోతున్నాయి. వ్యవసాయానికి ఇంతకు ముందు 8 గంటలు కాబట్టి, కొత్త యూనిట్సు వచ్చాయి కాబట్టి దీనిని 12 గంటలకు మీరు చేయడానికి అవకాశం ఉంది. ఇండస్ట్రీసు ఏదో రకంగా దొంగ మార్గంలో వారు ఫీడ్ చేసుకోడానికి జరిగిపోతోంది, ఒకే ఫీడరు అనే

మాట రైతులకు సరిపోదు. అందరు రైతులూ ఒకే టైము కోరతారు, తెల్లవారుజామున అయితే నీరు బాగా ఎక్కుతుంది. ఇది మాత్రము రైతులకు అప్లయి చేయకుండా 8 గంటల నుంచి 12 గంటలకు పెంచడానికి అవకాశం ఉంది. 300 మెగావాట్సు వచ్చింది కాబట్టి దీనిని ఇప్పుడయినా కన్సిడర్ చేస్తారా ?

శ్రీ యం. బాగారెడ్డి :—వెంకట్రావుగారు అన్నది వాస్తవం. ఇప్పుడు ఇంకా రాలేదు. ఏప్రిల్ మొదటి వారంలో నాగార్జునసాగర్ ది తీసుకురావాలని ప్రయత్నము చేస్తున్నాము. ఫస్టు పీక్ లేకపోతే సెకండు పీక్ అవుతుంది విజయవాడది ఇంకో నెల రోజులు పట్టవచ్చు. ఈ 300 మెగావాట్సు వచ్చినట్లయితే పరిస్థితి బాగయితే తప్పకుండా చేయవలసి వస్తుంది. చేస్తాము.

## Extention of Left Channel of Vansadhara Project up to Sompeta

346--

*5732-Q.—Sri K. Narasaiah (Etcherla):--Will the Chief Minister be pleased to state:

(a) whether there is any proposal before the Government to extend the left channel of Vamsadhara Project upto Sompeta;

(b) if so, when the work is likely to commence; and

(c) if not, the reasons therefor?

శ్రీ యం. బాగారెడ్డి:—(ఎ) లేదండీ.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

(సి) ఆ ప్రతిపాదన గురించి పరిశీలించడం జరిగింది, ఆ కాలువను పొడిగించే ప్రాంతానికి సరిపడినంతనీరు లేనందువల్ల ఆ ప్రతిపాదన విరమించబడింది.

శ్రీ కె. నరసయ్య :—అసలు ఫస్టు రిపోర్టులో సోంపేట తలూకా, ఇచ్ఛాపురం తాలూకా వరకు పడేది గుణామూరి గడ్డలో ఈ వంశధార లెఫ్టు ఛానల్ వెళ్లడానికి అవకాశం ఉంది. ఇది పూర్తిగా ఇచ్ఛాపురం వరకే గాక అసలు శ్రీకాకుళం వరకు ఉన్నదనే అభిప్రాయం ఉంది. కాని అక్కడ పొలిటికల్ గా దీనికి ఆటంకాలు కలుగుతూ ఉన్నాయి. దయచేసి మరల ఒకసారి సర్వే చేయిస్తే తప్పనిసరిగా పలాసా తాలూకా రెంటికోట, ఆ తరువాత సోంపేట తాలూకా నందుకూరు, ఖిలోయ్. గోపాలపురం నుండి సోంపేట వరకు వెళ్ళడానికి అవకాశాలు ఉన్నాయి. It is only two are three miles or not more than five miles. అందుచేత దయచేసి సర్వే చేయించే అవకాశం ఎందుకు కలిగించకూడదు ? లేనప్పుడు సోంపేట వారు చాలా కష్టాలలో ఉంటారు కాబట్టి ఎక్స్టెన్షన్ చేయడానికి తిరిగి సర్వే చేయించి దీనిని మరల పరిశీలిస్తారా ?

శ్రీ యం. బాగారెడ్డి :—17-3-1971 లో అప్పుడున్నటు వంటి మినిస్టరుగారి చాంబర్ లో మీటింగు జరిగింది. దాని తరువాత ఎక్స్పర్ట్సు ఒపీనియన్ తీసుకోవడం జరిగింది. ఈ వంశధార ప్రాజెక్టు సోంపేట వరకు పోయేటందుకు నీళ్లు సరిపోవు. నీళ్లు అసలే లేవు కాబట్టి సర్వే చేసి డబ్బు ఖర్చు

పెట్టి ఏమి లాభమని ఎక్స్‌పర్ట్సు ఒపీనియన్‌కు వచ్చారు, వాటర్ ఎవైలబిలిటీ లేదు కాబట్టి ఇది తీసుకోడానికి వీలుకాదని ఎక్స్‌పర్ట్సు ఒపీనియన్.

Sri K. Narsaiah:—The present Superintending Engineer has also agreed that there is a provision to supply water upto Sompeta. Will the Hon'ble Minister kindly consider it and get the report please.

శ్రీ యం. బాగారెడ్డి :—దీనికి మొదటే ఈ ప్రశ్నకు సమాధానం కౌన్సిల్‌లో చెప్పారు అప్పుడు ఉన్నటువంటి మేజర్ ఇరిగేషన్ మినిస్టరు గారు. అది పరిశీలించినాము. నేను మరల నరసయ్యగారి ప్రశ్న వచ్చిన తరువాత చీఫ్ ఇంజనీర్సును, వారందరిని పిలిచి డిస్కస్ చేశాను. కొద్దిగా అవకాశం ఉన్నా శ్రీకాకుళం జిల్లావరకు అంటే ఎక్స్‌పర్టు ఒపీనియన్ ఏమిటి అంటే దీనిలో ఏమాత్రం అవకాశం లేదు. నీరు లేదు కాబట్టి మనము సర్వే చేసి ఖర్చు పెట్టుకున్నా లాభము లేదని వారు అభిప్రాయపడుతున్నారు. అయినా గౌరవనీయసభ్యులు చెప్పిన ప్రకారం ఇంకొకసారి చీఫ్ ఇంజనీర్లకు చెప్పడం జరుగుతుంది.

(Re.c ; L.A.Q· No. 342,)

Mr. Speaker :—The answer has not been received yet. the complete information is also not readily available. So, the question is postponed.

శ్రీ యన్.యస్.యన్.రెడ్డి :—ఇంత టైము ఇచ్చినా ఆన్సర్ రాకపోవడం బాగోలేదు.

Mr. Speaker :—The answer has not yet been received· The answer will be sent to you.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—డ్రింకింగువాటర్ అంటే కొంపలు మునిగిపోయే ప్రశ్న. మంచినీటి కొరత అంటే, ఆ ప్రశ్న వాయిదా వేస్తే. . .

మిస్టరు స్పీకరు :—ఇద్దరు మంత్రులు చెప్పవలసిన జవాబు. వారికి ఇన్ఫర్మేషన్ పూర్తిగా రాలేదట.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— వచ్చినవరకు చెప్పమనండి, మిగతా ఇన్ఫర్మేషన్ మేము ఇస్తాము.

శ్రీ యం. బాగారెడ్డి :—ఆ రిప్లయి గౌరవసభ్యులకు పంపిస్తాము.

శ్రీ యన్. యస్. యన్. రెడ్డి:— మూడవ మంత్రిగారు జవాబు చెపితే సరయిన సమాధానం వస్తుంది.

మిస్టరు స్పీకరు:— తరువాత యన్. యస్. యన్. రెడ్డిగారిచేత కూడా జవాబు చెప్పించవలసి వస్తుంది ఏమో?

శ్రీ యం. వెంకయ్యనాయుడు: — నో సింపుల్ పర్ "విజ్ఞప్తులు అందాయా, అందితే ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి"? మంత్రిగారు

సీరియస్‌గా ఎస్యూరెన్సు ఇస్తే అక్కడ ఉన్న అధికారులందరూ i.e, the Engineers there, will act and get drinking water to the villages.

శ్రీ యం. నారాయణరావు :—అధ్యక్షా ...

మిస్టర్ స్పీకర్ :—పూర్తిగా ఇన్ఫర్మేషన్ లేదు. వచ్చాక మెంబర్ గార్కి పంపిస్తాము అంటున్నారు.

శ్రీ యం. నారాయణరావు :—మంచి నీరు యుద్ధప్రాతిపదిక మీద ఇస్తాము అన్నారు ఈరోజుకు నాగార్జునసాగర్ నుంచి నల్లమడలో గాని పెరుచూరలోగాని నీళ్లు లేవు. అక్కడ ఇంజన్సు బిగించి ఆఫీసర్సు ఉన్నారు. అయితే వారు ఇ జన్సుకు అద్దె ఎవరు ఇస్తారు అని చెప్పి వెళ్లి పోతున్నారు. అటువంటి పరిస్థితిలో నీరు ఇవ్వకుండా ఉంటే ఎట్లాగ? నీరు ఇచ్చే దానికి ప్రయత్నం చేయమని కోరుతున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి :— చీఫ్ ఇంజనీరు, జనరల్‌తో మాట్లాడాను. ఏర్పాట్లు జరుగుతాయి. తమరు సెలవిచ్చినట్లుగా ఈ ప్రశ్న ఇంకొక మినిస్ట్రీకి ట్రాన్స్‌ఫర్ అయినందువల్ల డిలే అయింది, వేరే కారణం ఏమీ లేదు. గౌరవ సభ్యులకు నేను రిప్లయి పంపిస్తాను.

(Re.. L.A.Q. No. 348..)

Mr. Speaker:- The Chief Minister has requested that some more time may be granted to furnish the reply, in view of the difficulty in obtaining the information. So, I am postponing the question.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— అధ్యక్షా, ఇది షార్ట్‌నోటీస్ క్వశ్చన్ కాదు. స్టార్‌డ్ క్వశ్చన్. తమరు ఒకసారి చూడండి ఎప్పుడు ఎడ్మిట్ చేసారో. 9-10 a. m.

మిస్టర్ స్పీకర్ :— నేను చూస్తాను.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, దారుణంగా వుంది ఈ పరిస్థితి. ప్రతి క్వశ్చన్ పోస్టుపోన్ చేస్తే ఎట్లా?

మిస్టర్ స్పీకర్ :—ఏవి పోస్టుపోన్ చేయలేదండి. పోస్టుపోన్ అయినవాటి సమాధానాలు పెడుతున్నారు.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—పోస్టుపోన్ అయిన క్వశ్చన్స్ తిరిగి పోస్టుపోన్ చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ :—లేదు.

శ్రీ పూల సుబ్బయ్య :—అధ్యక్షా, ఇది స్టార్డు క్వశ్చన్. 21 రోజుల తరువాతకూడా మన యంత్రాంగం సమాచారం తెప్పించలేకపోయింది. వాళ్ళకు ఫీలింగ్ వుంటే తెప్పించవచ్చు.

మిస్టర్ స్పీకర్ :—ఈ క్వశ్చన్ 29-2-80 నాడు వేయబడింది.

శ్రీ పూల సుబ్బయ్య :— అంటే ఒక నెల అయింది.

మిస్టర్ స్పీకర్ :—ఒక నెల కాలేము, 27 రోజులు అయింది.

శ్రీ పూల సుబ్బయ్య (మార్కాపురం) :—అధ్యక్షా, ఒక నెల రోజులకు కూడా సమాచారం రాకపోతే ప్రభుత్వం ఎలా ఫంక్షన్ చేస్తుందనుకోవాలి ?

L.AQ postponed from 11-3-1980 for further Supplementaries Misappropriation of Land Revenue and Government Loan Collection by a Trainee officer of Pudi Village in Chittoor District. (No. 28. L.A.Q. No. *5019)

శ్రీ ఎన్.జనార్థన్ రెడ్డి (రెవెన్యూశాఖా మంత్రి) :— అధ్యక్షా, ఈ ప్రశ్నకు సమాధానం తిరిగి చదువుతున్నాను.

(ఎ) అవునండి. అయితే, వాస్తవంగా దుర్వినియోగం చేయబడిన మొత్తాన్ని గురించి దర్యాప్తు జరుగుతున్నది.

(బి) ట్రయినీ అధికారి రుణాల విషయంలో రూ. 500/-లు దుర్వినియోగ పరచినట్లు పుడి గ్రామ సర్పంచు మరికొన్ని ఆరోపణలు చేస్తూ ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

(సి) ట్రయినీ అధికారిని సస్పెన్షన్‌లో ఉంచడం జరిగింది. అయితే, అయనను సస్పెన్షనులో వుంచుతూ జారి చేసిన ఉత్తరువులను, తదితర అన్ని ప్రొసీడింగులను నిలిపివేస్తూ హైకోర్టు నుండి ఉత్తరువులు పొందారు.

L. A. Q. Postponed from 13-3-1980

Drought Conditions in the State.

253—

L. A. Q. No. 5237 (Starred). Sri B. Rama Subba Reddy:— Will the Minister for Revenue be pleased to State :

(a) Whether it is a fact that drought conditions are now (July, 79) prevailing all over the State except in one or two districts; and

(b) If so, the measures proposed to be taken to meet the situation ?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి (రెవెన్యూ శాఖా మంత్రి) :— (ఎ) అవునండి.

(బి) అప్పట్లో నెలకొనివున్న తీవ్ర అనావృష్టి పరిస్థితుల కారణంగా ఉత్పన్నమైన తక్షణ అవసరాలను తీర్చేనిమిత్తం ప్రభుత్వం, కేంద్ర సహాయం ఆశిస్తూ వివిధ శాఖల అధిపతులకు, కలెక్టర్లకు రూ. 21.1275 కోట్ల మొత్తాన్ని మంజూరు చేసింది. పశువుల మేత సరఫరా, గ్రామ సహాయక పనులు చిన్న తరహా నీటిపారుదల మరియు రోడ్డు పనులు, బలహీన వర్గాల వారి యిండ్ల నిర్మాణ పథకాలు, మంచినీటి ఏర్పాటు విత్తనాల పంపిణీ మొదలైన వాటికి ఈ

మొత్తం వెచ్చించబడుతున్నది. పై సహాయక చర్యలకు తోడుగా మంచి నీటి ఎద్దడిగా వున్నచోట్ల మరికొన్ని నిధులను మంచి నీటి ఏర్పాటు కొరకు విడుదల చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వం అనావృష్టి సహాయక చర్యలు కొనసాగించడానికి కనీసం మరో రూ. 20 కోట్ల సహాయాన్ని అదనంగా చేయాలని కేంద్రాన్ని కోరింది పనికి ఆహారం ప్రత్యేక కార్యక్రమం క్రింద మన రాష్ట్రానికి తొలుత కేటాయించిన 72 వేల మెట్రిక్ టన్నులకు అదనంగా అనావృష్టి పీడిత ప్రాంతాల్లో పనికి ఆహారం కార్యక్రమం క్రింద ప్రత్యేక కోటాగా నెలకు 60 వేల టన్నుల బియ్యాన్ని కేటాయించవలసిందని కూడా భారత ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— అధ్యక్షా, రాష్ట్రమంతటా వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయా అంటే 'ఔనండి' అన్నారు. తమకు తెలుసు. దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడినప్పుడు కూడా ప్రకాశం, నెల్లూరు, మహబూబ్‌నగర్ జిల్లాలకు తుఫాను క్రింద సహాయ కార్యక్రమాలు అందజేస్తున్నాము కాబట్టి వాటికి నిధులు ఇవ్వవలసిన అవసరంలేదని గతసారి మంత్రులు శాసనసభలో చెప్పారు. అయితే నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో తుఫాను క్రింద చేపట్టిన కార్యక్రమాలలో ఎడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ వచ్చినా నిధులు లేనందువల్ల ఆగిపోయిన కార్యక్రమాలు వున్నాయి. పదే పదే నేను ఈ శాసనసభలో సెకండ్ అండ్ థర్డ్ ఫేజ్ వర్క్స్ గురించి అడిగాను. ఈ కరువు పనుల క్రింద ప్రత్యేకంగా గ్రాంటు ఇచ్చి వాటిని చేబట్టడానికి ఏమి చేయబోతున్నారు ? ప్రభుత్వం ఈ విషయంలో ఏమైనా చర్య తీసుకొంటోందా ?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :— అధ్యక్షా, తొలి దఫాగా ఇచ్చిన మొత్తంలో ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు ఇవ్వలేనని ఉద్దేశంతో ఇప్పుడు రిలీజు చేయబోయే గ్రాంట్సులో ప్రకాశం, నెల్లూరుజిల్లాలకు ప్రెయారిటీఇచ్చి ఆపనులు కొనసాగించడానికి ప్రయత్నం చేస్తాం.

శ్రీ పూల సుబ్బయ్య (మార్కాపూర్) :— అధ్యక్షా, ఇప్పుడు ఏ ఏ ప్రాంతాలు కరువు ప్రాంతాలుగా గుర్తించబడ్డాయి. ఐడెంటిఫై చేయబడ్డ తాలూకాలు ఏవి ? అక్కడ తీసుకున్న చర్యలు ఏవి అనే విషయాలు చెప్పాలి. తాము కరువు పనులు చేపట్టామని జనరల్‌గా వారు చెపుతున్నారు. ఫలానా ఫలానా తాలూకాలను కరువు ప్రాంతాలుగా గుర్తించాం, ఫలానా కరువు పనులు చేపట్టాం అని చెపితే స్పష్టంగా అర్థమవుతుంది.

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:— అధ్యక్షా, డిపార్టుమెంటు-వైజ్ కేటాయింపులు నా దగ్గర వున్నాయిగాని, ఇరిగేషన్ క్రింద ఏ ఏ పనులు చేపట్టారు మొదలైన వివరాలు ఇక్కడలేవు.

శ్రీ పూల సుబ్బయ్య:— అధ్యక్షా, ఫలానా తాలూకాలు కరువు ప్రాంతాలుగా ఐడెంటిఫై చేసామని చెప్పమనండి.

శ్రీ ఎన్. జనార్ధన్ రెడ్డి:— అధ్యక్షా, ఆ వివరాలు వారికి అందజేస్తాను. నేను ఒక విషయం మాత్రం మనవి చేస్తాను. నెల్లూరు జిల్లాలోని కొన్ని ప్రాంతాలు, ప్రకాశం జిల్లాలోని కొన్ని ప్రాంతాలు, డెల్టా ఏరియాలు తప్ప కృష్ణా జిల్లాలోని అప్‌ల్యాండ్స్ అన్ని కూడా డ్రాట్ ఏరియాస్‌గా డిక్లేర్ అయ్యాయి.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) :— అధ్యక్షా, 1979 కరువు సంగతి చెపుతున్నారు. ఇపుడు 1980 కూడా అయిపోయే పరిస్థితి వస్తుంది. ఇక రాబోయేది ఎండాకాలం కాబట్టి మిగతా పనులను కాస్తా ఆపుచేసి ముందు మంచి నీటి సమస్యను పరిష్కరించడానికి ఆ డబ్బు, ఈ డబ్బు అంతా కూడా దానికి ప్రత్యేకంగా ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:— అధ్యక్షా, జిల్లా కలెక్టర్సు ఆ విధంగా ఆలోచించి డబ్బును ట్రాన్స్‌ఫర్ చేసుకుంటున్నాం అంటే మేము అవన్నీ ఒప్పుకుంటున్నాం. అంతేకాకుండా టాప్ ప్రయారిటీ నీటికొరకే ఇస్తున్నాం.

## L.A.Q. POSTPONED FROM 11-3-1980 FOR FURTHER SUPPLEMENTARIES

Re: Change in the classification of Jamindari Canals into Government Canals

Question No. 33 L.A.Q. No. 3944 U.

Minister for Minor Irrigation (Sri G Sriramulu Naidu):—Sir, the information is placed on the Table of the House.

Statement placed on the Table of the House with reference to the L.A.Q.No. 3944-U

The above L.A.Q. has been answered on 11-3-1980 and postponed by the Honourable Speaker for further supplementaries and reposted on 27-3-1980.

After the postponenment of the question, the matter was re-examined by me with Secretaries of Irrigation and Power, Revenue, Law and Chief Engineers of Major Irrigation and General, Medium Irrigation and Minor Irrigation on 21-3 1980. During those discussion it was considered to take up the repairs and maintanace of the said channels in Krishna Delta which are said to be in disrepair, in a phased manner subject to availability of funds. Necessary instructions and orders will be issued shortly.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు(ఉయ్యూరు):— అధ్యక్షా, చీఫ్ ఇంజనీర్స్‌ను సమావేశపరచి నిధుల లభ్యతను బట్టి దశలవారీగా మరమ్మత్తులు చేయడానికి నిర్ణయించామన్నారు. కాని ఇది మిస్ లీడింగ్ వుంది. ఎందుకంటే ప్రతి సంవత్సరం కాలువలకు కూడా కలిపి ఎకరానికి 10 రూపాయల చొప్పున డిపార్టుమెంటు

నుండి డిస్ట్రిక్టుకు వెడుతుంటుంది. కాబట్టి సబ్జెక్టు టు ఎవైలెబిలిటి ఆఫ్ ఫండ్స్ అని చెప్పడం నిరుపయోగం. Already you are givining funds but that money is not being utilised on those canals just because it is not under the classi fication of Government canals.

కాబట్టి దయచేసి తక్షణమే మీరు ఆ క్లాసిఫికేషన్ చేంజ్ చేసి వెనువెంటనే వాటిని గవర్నమెంటు కెనాల్స్‌గా ట్రీట్ చేయమని మీరు ఆర్డర్స్ పంపించినట్లయితే అక్కడ ఆటోమేటిక్‌గా వర్కు జరుగుతుంది. కాబట్టి ఆ విషయంలో మంత్రిగారు స్పెసిఫిక్‌గా హామీ ఇస్తారా ?

శ్రీ జి. శ్రీరాములు నాయుడు:— అధ్యక్షా, అది తీసుకోనడానికి ప్రభుత్వం నిర్ణయం చేసింది. ప్రతి సంవత్సరం మెయింటెనెన్స్ గ్రాంటు ఇస్తున్నారు. మెయింటెనెన్సు గ్రాంటు క్రింద రిపేర్సు టేకప్ చేస్తారు. ఎక్కడైనా రెనొవేషన్‌గాని, రెస్టొరేషన్‌గాని కావాలంటే ప్రత్యేకంగా గ్రాంట్సు కావాలి కాబట్టి దాని విషయంలో ఎవలెబిలిటీ ఆఫ్ ఫండ్సు అన్నామేగాని మరమ్మత్తులు చేయడానికి అభ్యంతరంలేదు. ఈ ఫసలీనుంచే మరమ్మత్తులు చేయడానికి ప్రభుత్వం ఉత్తర్వులు ఇస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య:— అధ్యక్షా, మేము గత పర్యాయం ఈ ప్రశ్న వేసినప్పుడు కొన్ని విషయాలు మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాం. అది వారు నోట్ చేసుకొన్నారో, డిపార్టుమెంటువారు నోటు చేసుకున్నారో మాకు తెలియదు. దానికి స్పెసిఫిక్‌గా సమాధానం చెప్పాలని చెప్పి ఈ ప్రశ్నను వాయిదా వేయడం జరిగింది కొత్తగా కాలువలు తీసుకొంటారా అనేది సమస్యకాదు. ఇదివరకే డ్రైనేజి బోర్డులో ఒక తీర్మానం చేసాం. పి.డబ్ల్యుడి. సెక్రటరీగారు కూడా హాజరయ్యారు. ఏకగ్రీవంగా చేసిన తీర్మానం ఏమిటంటే ఇదివరకే ఈ ఎస్టేట్స్ క్రింద వున్న ప్రైవేటు కాలువలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొంది. ఏటేటా మిగిలిన గవర్నమెంటు కెనాల్సుకు ఏ రకంగా డబ్బు ఇస్తున్నామో, మురుగు కాలువలకు ఏ రకంగా డబ్బు ఇస్తున్నామో అదే రకంగా వీటిని కూడా రిపేరు చేయడానికి కూడా డబ్బు ఇస్తామని అన్నాం. కాని ఏ కారణంవల్లో ఇవన్నీ గవర్నమెంటు కెనాల్స్ అని జి. ఓ. ఇస్యూ చేయలేదు కాబట్టి వీటికోసం సాంక్షన్ చేస్తున్న డబ్బును వీటికోసమని ఖర్చు పెట్టకుండా ఇతర గవర్నమెంటు కెనాల్స్ మీద ఖర్చు పెడుతున్నారు. తప్పలేదు. దాదాపు ఎనిమిది నెలలక్రితం ఆ జి.ఓ. ఇస్తామని చెప్పి ఇంజనీర్సు, పి డబ్ల్యుడి. సెక్రటరీ డ్రైనేజి బోర్డుముందు హామీ ఇచ్చారు. ఆ విషయంలో రెండుసార్లు జ్ఞాపకం చేస్తే ఇరిగేషన్ డిపార్టుమెంటు సెక్రటరీగారు ఇమిడియట్‌గా ఆర్డరు పంపుతాను అన్నారు. అది జరిగి ఎనిమిది నెలలు అవుతున్నాకూడా మంత్రిగారు ఈ విషయంలో ఎందుకు చర్య తీసుకోలేదు. అందువల్ల తక్షణమే ఆ ఆర్డరును గెజిట్‌లో ఈ రోజే ప్రచురించడానికి ప్రభుత్వం చర్య తీసుకొంటుందా ? లేక ఆ విషయంలో అనుమానం వున్నట్లయితే ఈ వేళగాని, రేపుగాని దానికి సంబంధించిన అధికారులను, పి. డబ్లు.డి. సెక్రటరీగారిని, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరును మొదలగు వారిని సమావేశ పరచి

కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి మొదలగు ప్రాంతాలలోవున్న ఎస్టేట్ కాలువల విషయంలో ఈ ఆర్డరును ఇమిడియట్‌గా ఇవ్వడానికి ప్రభుత్వం చర్య తీసుకొంటుందా ?

శ్రీ జి. శ్రీరాములు నాయుడు:— అధ్యక్షా, నా సమాధానంలో నేను వివరంగా మనవి చేసి వున్నాను. ఈ విషయంలో సుందరయ్యగారు చెప్పినట్లుగా ఇరిగేషన్ సెక్రటరీతోనూ, చీఫ్ ఇంజనీర్స్‌తోనూ డిస్కస్ చేయడం జరిగింది. జరిగిన తరువాత ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. There is a lapse on the part of the Government, I do agree with the Hon'ble Member, కాబట్టి ఇప్పుడు కృష్ణా డెల్టాలోగాని, ఇతర చోట్లగాని వున్న ఈ కాలువలను ప్రభుత్వ యాజమాన్యంలోకి తీసుకొని వాటిని మరమ్మత్తులు చేయడానికి ఉత్తర్వులు జారీచేస్తాం.

Sri P. Sundaraiah :—Sir, During those discussions it was considered to take up the repairs and maintenance of the said channels in Krishna delta which are said to be in disrepair in a phased manner subject to availability of funds. అది నాకు అర్థం కావడం లేదు. అవి గవర్నమెంటు కెనాల్సు అని చెప్పి జి. ఓ. ఇస్యూ చేసారా ? చేయకపోతే వెంటనే చేస్తారా ? ఇంతవరకు మీరు గవర్నమెంటు కెనాల్సును, డ్రైనేజస్‌ను రిపేరు చేయడానికి డబ్బు కేటాయిస్తున్నారు, కాని దానిని సరిగా ఖర్చు పెట్టడం లేదు. కాబట్టి ఇప్పుడు ఈ సంవత్సరం గ్రాంటు చేసిన డబ్బులో ముందు ఈ కాలువలకు ప్రయారిటీ ఇచ్చి టేకప్ చేస్తారా ? అయితే ఇప్పుడువున్న డబ్బు చాలకపోతే అదనంగా డబ్బు కేటాయించడమనేది వేరే విషయం.

శ్రీ జి. శ్రీరాములు నాయుడు :— అధ్యక్షా : ఈ సంవత్సరం మంచి టేకప్ చేస్తున్నామని మనవిచేస్తున్నాను.

9-20 a.m. శ్రీ పి. సుందరయ్య :—జి.ఓ. యిస్యూ చేయరా అంటే చెప్పరేమి ?

శ్రీ జి. శ్రీరాములునాయుడు : —ఇప్పుడు చేయలేదు, చేస్తాము. ఇంచుమించుగా ఈ నెలలోనే చేస్తాము.

శ్రీ పి. సుందరయ్య :—పది పండ్లుగా డబ్బును యితర కాలవల మీద ఖర్చు పెడుతున్నారు. ఈ సంవత్సరం డబ్బును ఈ కాలవలకు ప్రియారిటీ యిచ్చి ఖర్చు పెడతారా ?

శ్రీ జి. శ్రీరాములు నాయుడు :—ఈ కేటాయించిన డబ్బు ఈ కాలవల మీద ఖర్చు పెట్టడానికి నిర్దిష్టంగా ఆర్డర్స్ జారీ చేస్తాము.

L.A.Q. Postponed from 13-3-1980

Special Police Force in the State

264—

*5455 Q.—Sarvasri G. Mallikarjuna Rao (Gurajala) and K. B. Siddaiah (Puttur):—Will the Minister for Home and Forest be pleased to state:

(a) the strength of the special police force in the State at present;

(b) whether that strength is sufficient to maintain Law and Order in the State;

(c) whether the Government is considering in any increase in the present strength; and

(d) if so, to how many companies it will be increased?

Minister For Home (Sri M.M. Hashim) :—

(a) There are 7 Andhra Pradesh Special Police Battalions.

(b) No, Sir.

(c) and (d) In the year 1979 four additional companies were sanctioned. A proposal to raise a new Battalion is under cosideration.

శ్రీ జి మల్లికార్జునరావు (గురజాల) :—ఎక్కడైనా గొడవ జరిగినప్పుడు స్పెషల్ పోలీసు అంతా హెడ్ క్వార్టర్స్‌లో ఎక్కడో ఉంటున్నాయి, అక్కడ నుంచి యిక్కడకు రావాలంటే కన్ వేయన్స్ లేక త్వరగా రావడానికి అవకాశం లేదు. ఇదివరకు మంత్రిగారికి చెపితే ప్రజలకు ఉపయోగపడేటట్లు చేస్తామని చెప్పారు. సర్వీస్ కండిషన్ ఒకటి చెప్పారు. గుంటూరు జిల్లా వున్నది అనుకోండి. గుంటూరు జిల్లా ఏరియా పోలీసులను ఎక్కడో తీసుకుపోయి విశాఖ పట్టణము, కర్నూలులో వేస్తున్నారు. అలాకాక ఏ ఏరియా వారిని ఆ ఏరియాలో ఉంచే పరిస్థితి ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

Sri M. M. Hashim :—I will get this suggestion of the hon. Member examined.

L.A.Q. Postponed from 18-3-1980

Revision of pay Scales to the Internal Auditor of A. P. State Police Housing Corporation

285—

*5791 Q.—Sri P. Srirama Murthy (Amadalavalasa) :-Will the Minister for Home be pleased to state :

(a) Whether it is a fact that the Internal Auditor of the A.P. State Police Housing Corporation who was originally appointed as Company Secretary on a basic salary of Rs. 995/— after giving 11 advance increments in the scale of Rs. 600- 1100 was again given a basic salary of Rs. 1350—within one month after hurriedly revising the scale to Rs. 1200—1800 and giving three advance increments even in the revised scale, without advertisement at new scale;

(b) if so, the reasons for the sudden and hurried revision of the scale within one month and for giving three advance increments even in the revised scale;

(c) The candidate acquired any additional qualifications in between warranting the revision and whether it is not a clear case of favouritism;

(d) whether there are any similar cases of above type shown to any other employee in the Corporation?

Sri M. M. Hashim:—

(a) and (b): The Andhra Pradesh State Police Housing Corporation Limited issued an advertisement in the newspapers no 17-7-1978 inviting applications for the post of Secretary which was vacant. In response to the advertisement, three applications were received by the Corporation and the Internal Auditor was one of them. The three candidates were called for interview on 11-2-1970. But only one candidate i.e. the Internal Auditor in the Corporation appeared for the interview and was selected by the Board of Interview on a pay of Rs. 995— per month as originally indicated by him. However he declined his selection as he had got a better appointment elsewhere on a salary of Rs. 2000— per month and also tendered resignation to the original post of Internal Auditor. Considering the qualifications, merit and experience of the candidate, the Corporation persuaded him to accept the appointment as Secretary–cum-Internal Auditor and offered a pay of Rs. 1350 – in the scale of rs. 1200-50-1800.

(c) The candidate was fully qualified for appointment to the post of Secretary-cum-Internal Auditor when he applied for and was selected for the post of Secretary. He did not acquire any additional qualifications after he was selected.

(d) Does not arise.

Sri P. Sriramamurthy (Amadalavalasa):—Firstly he was appointed in the scale of Rs. 600–1100 and then without any advertisement for the post or calling from the employment Exchange they have increased the salary to Rs. 1200–1800. They have also given increments and altogether the amounts of salary has gone up to Rs. 2000 within a short period of one month. There are so many unemployed post-graduates suitable for this post in the State. Why was this boy appointed on Rs. 600 in the first instance and within a month his salary was increased to Rs. 2000.

Sri M. M. Hashim :—During the meeting of Board of Directors of the Corporation held on 23–12–78 the resignation tendered by the

internal auditor came up for discussion. After perusing the letter of Messrs. Neoppan India Ltd. offering the Post of Company Secretary on a salary of Rs. 2000 p.m. that Chairman suggested as follows – that either Sri Ramakrishna, internal Auditor should seek for extension of time to join the new post in Neoppan (India) Ltd. for 3 months or consider continuation in the service of the Corporation on the same salary as was offered by Neoppan (India) Ltd. The individual expressed his inability to obtain extension from Neoppan (India) Ltd. and agree to continue in service as Company Secretary provided his salary is not less than what was offered by Neoppan (India) Ltd. The Board has agreed to retain him in the service of the Corporation, as Company Secretary by offering suitable salary without loss to him. The Board requested the Managing Director to take necessary action and put up the matter before the next Board meeting for ratification.

Sri M. Venkayya Naidu :– If they had advertised the post with a scale of Rs. 1200–1800 some more qualified candidates would have applied. But they have followed an usual procedure. I bring it to the notice of the Government that this Company Secretary who was appointed as internal Auditor to this Police Corporation is the son of the auditor who is doing audit for the Police Corporation in A. G's Office. Has this come to the notice of the Minister and will the Minister order an enquiry into this ?

Sri M M. Hashim :—As I said, the Board has taken a decision and taking up action for ratification. Before its coming for ratification I will inform the concerned to look into it and take a serious view about it.

L. A. Q Postponed from 20-3-1980

Export of Jaggery to Sri Lanka and other Countries

220—

*3622-Q.—Sri B. Srirama Murthy (Paranada) :—Will the Minister for Tribal Welfare & Commerce and Export Promotion be pleased to state :

(a) whether the State Government propose to export Jaggery to Srilanka and other countries from the State ;

(b) if so, whether the necessary clearance in this behalf has been obtained from the Government of India ; and

(c) the quantity of Jaggery proposed to be exported to other countries ?

ఆదివాసి సంక్షేమ, వాణిజ్య ఎగుమతి అభివృద్ధి శాఖల మంత్రి (శ్రీ కె. వి. ఆర్. ఎస్. పద్మనాభరాజు) :—(ఎ) లేదండీ.

(బి) మరియు (సి) ఈ ప్రశ్నలు ఉత్పన్నం కావు.

శ్రీ కె. గోవిందరావు :—బెల్లం యితర దేశాలకు ఎక్స్‌పోర్ట్ చేయడానికి రాష్ట్రప్రభుత్వానికి ఏమైనా ఉద్దేశ్యం వున్నదా ? అవసరం అయినప్పుడు సపోర్ట్ ప్రైస్ యివ్వలేకపోయిన సందర్భంలో యితర దేశాలలో ఫారెన్ మార్కెట్ అయినా చూడడం మంచిదిగదా ?

Board of Management for Vemana Yoga Research Institute, Secunderabad

284—

4315-Q.—Sri K. B. Siddaiah:—Will the Minister for Medical and Health be pleased to state:

(a) whether it is a fact that a Board of Management was constituted to the Vemana Yoga Research Institute at Secunderabad;

(b) the details of salaries paid to the persons and instructor employed in the said Vemana Yoga Research Institute and the total amount spent per moth; and

(c) the activities and work that has been done so far by the Vemana Yoga Research Institute?

A.—

(a) Yes, Sir.

Statement indicating the details of salaries paid to the persons and instructors employed in the Vemana Yoga Research Institute per month for the period from November, 1978 to the end of December, 1979 is given below.

| Month | | | On establishment Rs. | On other items Rs. |
|---|---|---|---|---|
| November 1978 | .. | .. | 3,479-40 | 70-80 |
| December 1978 | .. | .. | 6,251-00 | 2,004-44 |
| January 1979 | .. | .. | 7,4404-53 | 1,11,300-50 |
| February 1979 | .. | .. | 8,697-50 | 3,02,066-28 |
| March 1979 | .. | .. | 8,396-72 | 21,266-03 |
| April 1979 | .. | .. | 12,442-10 | 16,678-51 |
| May 1979 | .. | .. | 13,407-00 | 14,562-06 |
| June 1979 | .. | .. | 12,306-31 | 8,758-39 |
| July 1979 | .. | .. | 12,732-00 | 7,863-58 |
| August 1979 | .. | .. | 11,818-70 | 5,390-47 |
| September 1979 | .. | .. | 12,421-74 | 18,303-25 |
| October 1979 | .. | .. | 12,135-67 | 10 840-46 |
| November 1979 | .. | .. | 13,(25-38 | 19,715-26 |
| December 1979 | .. | .. | 12,926-92 | 19,308-78 |

(c) So far 300 candidates from general public have been given training in Yoga from Ist November, 1978. Special course of training for 100 Physical Education Teachers deputed by the District Educational Officer, Hyderabad was given in Yoga. Besides practical training by the Demonstrators of the Institute under the supervision of the Director, Special Lectures is Basic Medical Sciences were delivered by the Professors of Gandhi Medical Callege and Osmania Medical College, Hyderabad for a period of 6 months and certificates were awarded to the successful candi dates. Out-patient work has been conducted and after examining the patients by the Medical Officers treatment has beengiven. Efforts are also being made to undertake research programmes.

Death of Children due to Unknown Disease in Yerrareddipalli Village, Kandukoor taluk.

285—

572 — Q.—Sri M. Venkiah Naidu:—Will the Minister for Medical and Health be pleased to state:

(a) whether it is a fact that five children died in Yerrareddipalli village, Raudukoor taluk in Prakasam district about on 20th January, due to some unknown disease;

(b) if so, whether the Government have enquired in the matter; and

(c) the steps taken by Government to prevent the said disease?

A.—

(a) Yes. The deaths were due to complications of measles,

(b) and (c) The District Medical and Health Officer, Prakasam district has investgated into the matter.

Ths epidemic report was received only on 21st January, 1980, even though the epidemic existed from 15th December, 1979. The District Medical and Health Officers visited the village on 21st January, 1980 itself. Altogether there was 31 attacks with five deaths. No further attacks were reported. The village is kept under surveillance by the Primary Health Centre staff. Measles is an air borne disease. There is no known drug to cure the disease. Death mainly occurs due to secondary infection which is curable. The deths can be prevented if early reporting is done.

The epidemic could be brought under control by contro' measuerr like disinfecting the infected houses and by isolating the persons suffering from the disease.

Mass immunisation cannot be undertaken as measles vaccine is not avaiable in India.

Nallamada Drainage Scheme

286—

4610 Q.—Sri K. Govinda Rao:— Will the Minister for Medium Irrigation be pleased to state:

(a) whether Nallamada Drainage Scheme in Guntur district had been sanctioned;

(b) if so, the estimated cost for the same;

(c) whether the attention of the authorities has been drawn to the unlisfactory work upper execution in (1) Saki Kaluva; (2) Appapuram Chanel; (3) Cherukuru Tank Drain; (4) Kankatepalem Darivada Kaluva; (5) Bapatla Bhimmikunta Kaluva; and

(d) if so, the action taken thereon?

A.—

(a) Yes, Sir.

(b) Administrative sanction was accorded by Government for Rs. 444.32 lakhs.

(c) and (d) The attention of authorities has not been drawn (except Appapuram Channel) to the unsatisfactory work regarding execution of (1) Saki Kalva; (2) Cheruvuru Tank; (3) Kankatapalem Darivada Kalva; (4) Bapatla, Bhimunikunta Kalva.

As regards the excution of Appapuram Channel, it is to be mentioned that esrimates were sanctioned and works were commenced during March, 1979 towards improvements to the super passages of the channel. In order to arrest the water leakage from upstream and downstream edges of the slab of the super passage, the newly constructed vent was plugged and leakage arrested and water was supplied to the downstream to its maximum capacity with the existing three vents. The repairs to damnge inside and outside of the slab will be attended to after closure of the canals and instructions were also issued for rectifying defects by the contractors themselves at their cost.

Payment of Sugar-Cane price to the Ryots in Mangalagiri Taluk

287—

4486 Q.—Smt. G. Dhanasuryavati, Sarvasri K. Satyanarayana, M. Omkar and M. Yerraiah Reddy:— Will the Minister for Finance Planning and Sugar Industries be pleased to state:

(a) whether it is a fact that the payment of sugarcane price supplied in 1976 to the tune of lakhs of rupees was not made till to day to the ryots of Mangalagiri taluk, Guntur district by M/s. Vijaya Durga Khandasari Mills, Pedavadlapudi; and

(b) if so, action taken in this regard?

A.—

(a) Yes, Sir.

(b) The amount due from the firm to cane supplier is Rs. 78,103-37 paise. Some machinery belonging to the firm M/s. Vijaya Durga Khandasari Sugar Mills was auctioned and the amount of Rs. 73,000 is kept in Revenue deposit. M/s. Southern Sales Manufactures Private Ltd., Vijayawada are reported to have issued a suit notice to the Collector stating that they had supplied a weight-bridge to the Kandasari unit requesting not to disburse the amount till the issue is settled in the Court. Criminal case is reported have been filed against the defaulters from the side of the Department also.

Loans and Special Casual Leave for Government Employees for Cultural Tours

288—

5131 Q.— Sri Nallapareddy Sreenivasul Reddy:— Will the Minister for Finance, Planning and Sugar Industries be pleased to state:

(a) whether it is a fact that the Government of Andhra Pradesh have been giving loans and special casual leave to its employee for Cultural tours;

(b) if so, the said opportunity is applicable only to Employees in the Secretariat and whether the same is not applicable to the Employees working in Directorates;

(c) whether it is also a fact that the said opportunity has been rejected to the Cultural Association in the Government Printing Press Hyderabad,

(d) if so, the reasons therefor;

(e) whether Government will take steps to extend the said opportunity to all Cultural Associations of all Directorates including Secretariat;

(f) whether the Government will set up a revolving fund with Rs. 5 lakhs collected from the Employees (N.G.Os. and Class IV Employees Welfare Fund) for such tours;

(g) if so, the time by which it will be done; and

(h) if not, the reasons therefor?

A.-

(a) Yes, Sir.

(b) Yes, Sir.

(c) Yes, Sir.

(d) Since the above facility was only for Andhra Pradesh Secretariat Cultural Association and not for other Associations, the request of the Cultural Association in the Government Printing Press has not been considered.

(e) This does not arise in view of the fact that this facility to the Members of the Andhra Pradesh Secretariat Cultural Association itself has since been withdrawn by the Government.

(f), (g) ahd (h) Does not arise in view of (e) above.

C· A. to Government Employees working in Warangal City

289—

5770 G.D. Q.—Sri M. Omkar, Smt. Mallu Swarajam, Sri K. Satyanarayana and Sri N. Raghava Reddy :—Will the Minister for Fanance, Planning and Sugar Industries be pleased to state:

(a) the names of places in the State in which the City Allowance to the Government employees is being implemented;

(b) the criterion for the payment of city allowance;

(c) whether it is a fact that the Warangal city is included in the list of purpose of payment of House Rent Allowance on par with the Vizag city on the basis of population in 1974 and the House Rent Allowance (15%) is being given at Warangal on par with Vizag since then;

(d) whether it is a fact that the city allowance is being given at the Vizag city but not in the Warangal city ; and

(e) if so, the reasons therefor ?

A.—

(a) City Compensatory Allowance (not Allowance) is being paid to the twin cities of Hyderabad and Secunderabad at 6% of pay subject to a maximum of Rs. 75 per mensem. The same is also admissible to the emdloyees working in offices situated within a radius of 8 K.Ms. from the periphery of the municipal limits of Hyderabad and Secunderabad.

(b) The twin cities of Hyderabad and Secunderabad being 'A' Class cities, the City Compensatory Allowance is allowed on the pattern of Government of India due to the expensiveness in the city.

(c) Yes, Sir.

(d) No, Sir.

(e) Does not arise.

Acquisition of land for Cosmopolitan Colony in Huzurnagar Taluk

290—

1910 Q.-Sarvasri A. Lakshmi Narayana and N. Raghava Reddy : Will the Minister for Housing and Harijan Welfare be pleased toctate :

(a) whether it is a fact that the laud bearing Survey No. 822, 823, and 824, purposed to be acquired for Cosmopolitan Colony in Mathampalli village of Huzurnagar taluk, belongs to poor Harijans who have one to five acres of land ;

(b) if so, the reasons why the said land is proposed to be acquired inspite of the Government orders not to acquire the ayacut land under the Sagar that too from the persons owing very limited holding;

(c) the reasons why no action has so far been taken inspite of the fact that the Ex-Chief Minister had directed the District Collector, not to aquire the lands of Harijans and small ryots following the representations made by the said Harijans Pattadars ; and

(d) whether the Government will issued directions at least now to acquire any dry lands instead of the said wet lands ?

A.—

(a) It is a fact that an extent of 18 acres in Survey Nos. 822' 823 and 824 has been acquired. But not of 18.00 acres, only Ac. 7.03 gts. belong to 4 Harijans and one Backward Class families, who are small farmers and the remaining 10.37 acres belong to big farmer,s who are having more than 5 acres of land each,

(b) and (c) The small land holders are co-pattadars with the big pattadars and to maintain the contiguity of the land' their land has been acquired to provide house- sites to the needy familie's of Scheduled Castes, Backward Classes and Weaker Sections.

(d) Does not arise.

Development of one village in each district by Social Welfare Department

291—

5227 Q.—Sri K. B. Siddaiah:—Will the Minister for Housing and Harijans Welfare be pleased to state :

(a) whether it is a fact that the State Social Welfare Department has taken a dectsion to adopt and develop one village in each district ;

(b) the nature of programmee to be executed in such adopted villages ;

(c) the basis on which adoption will be taken ;

(d) the number of villages adopted so far ;

(e) the programmes executed in these villages ; and

(f) whether the said programme of adoption will be extended to one village in each Samithi?

A.—

(a) No, Sir.

(b), (c), (d), (e) and (f) Do not arise.

Protected Water Supply At Repalle Municipality

292—

2294-M Q.—Sarvasri Koratala Satyanarayana and Evuri Subba Rao :—Will the Minister for Municipal Administration and Information and Public Relations be pleased to state:

(a) the estimated cost of protected water Supply scheme of Repalle Municipality;

(b) whether the scheme was sanctioned in February, 1978;

(c) the amount deposited by the Municipality;

material drawan for the scheme;

(d) whether the Government deferred the above scheme;

(e) if so, the ressons therefor; and

(f) whether the Government re-consider the matter and issue orders to begin the work?

A.—

(a) Rs. 28.03 lakhs.

(b) Yes, Sir.

(c) No amount was deposited by the Municipality then but the Public Health Department, pending receipt of financial assistance from the L.I.C., on the assurance of the Municipality incurred an expenditure of Rs. 6.636 lakhs towards purchase of materials from its own funds.

(d) Yes, Sir.

(e) Due to poor financial position of the Municipality.

(f) Yes, Sir. Orders were issued in G.O. Ms. No. 732, Municipal Administration, dated, 13th July, 1979 reviving the administrative sanction accorded to the Water Supply Scheme of the Repalle Municipality and permitting the Municipnlity to deposit Rs. 5.00 lakhs from its own funds with the Public Health Engineering Department gnd the Municipality deposited the amount thereafter.

Special Sub-Division for Irrigation and Power Department at Puttur

293—

4673 Q.—Sarvasri K. B. Siddaiah, B. R. Doraswamy Naidu K. V. Pathi and R. Changa Reddy:—Will the Minister for Minor Irrigation and Backward Classes Welfare be pleased to state:

(a) whether it is afact that the Government have issued orders to establish an Investigation Special Sub-division of Irrigation & Power Department at Puttur, Chittor district; and

(b) if so, whether Jeep and staff are allotted to the said Sub-division and the date from which it will start functioning?

A.—

(a) Yes, Sir,

(b) The staff for Puttur Sub-division was sanctioned in G. O. Ms. No. 57, Irrigation and Power Department, dated 5th February, 1979 and the Sub-division sarted functioning from 18th July, 1979 No. jeep was sanctioned due to ban on un budgetted items of expenditure. The Chief Engineer (Minor Irrigation) was however instructed to make internal arrangements with the existing jeeps of the other Divisions under the jurisdiction of Chittoor Circle.

Construction of Bus Depot at Markapur by R.T.C.

294—

1988 Q.—Sri Poola Subbaiah:—Will the Minister for Transport be pleased to state:

(a) whether any site has been acquired by the Road Transport Corporation for the construction of the bus depot at Markapur, Prakasam district; and

(b) if so, when it will be opened?

A—

(a) No, Sir.

(b) Notifications were issued under sections 4 (1) and 6 of the Land Acquisition Act for acquiring land measuring Acres 11.21 cents in S. Nos. 2&259 at Markapur in Prakasam district far construction of bus station. In view of certain representations received, Government decided to exclude a portion of land in S. No. 252 belonging to an oil mill situated in the land in question. For this purpose an erratum has to be issued. The draft errata is awaited from the Collector, Prakasam district. As soon as the draft errata received from Collector it will be approved and published by the Government. Construction work will be taken up on acquisition of the land in question after following the procedure prescribed under the provisions of the Land Acquisition Act.

Land for Bus Depot at Bhadrachalam

295—

3992 Q.— Srt M. Yerriah Reddy:— Will the Minister for Transport be pleased to state:

(a) the extent of land acquired for Bus Depot at Bhadrachalam;

(b) whether compensation has been paid completely for the said land;

(c) if not, the time by which the said amounts will be paid; and

(d) the reasons for not making payments till now?

A.—

(a) an extent of 10.85½ acres of land has been acquired and in addition to this an extent of 1.39 1/2 acres of land is proposed to be acquired.

(b) No, Sir.

(c) and (d) The Corporation is ready to pay the compensation to the land measuring 5.85½ acres to the owners for the structures, if they are willing to take the compensation and handover the land to Corporation pending completion of formalities under the Land Acquisition Act.

Buses owned by R.T.C.

296—

4151 Q.—Sri G. Mallikarjuna Rao:—Will the Minister for Transport be pleased to state;

(a) the number of buses owned by the Road Transport Corporation now;

(b) the number of buses that are not in a good condition now;

(c) the number of passengers travelling in the buses daily;

(d) whether these buses are sufficient to carry passengers according to the rule;

(e) whether there is any proposal to increase the number of buses; and

(f) if so, their number?

A.—

(a) 6,598.

(b) 473.

(c) An average of about 32.65 lakhs passengers (excluding pass holders in city service) are travelling daily in the APSRTC buses.

(d) The present fleet strength of the Corporation is sufficient to clear the traffic on normal days. All efforts are made by the Corporation to clear the normal traffic by operating 15.42 lakhs kilometres daily. Occasionally there is overloading in the buses during peak hours and peak days.

To supplement these operations, Corporation pressed into service 10 more buses taken on hire from Setwin which has been acquired under 'Self-Employment Scheme'. The Setwin proposes to increase their fleet to 50 buses by 31st March, 1980.

(e) Yes, Sir.

(f) The Corporation proposed to purchase 1.200 new vehicles in the year 1979-80 excluding the expected spill-over of 600 vehicles for the year 1978-79.

Accommodation to Government Junior College, Podili

297—

1846 Q. Sri B.G. Prakasam:—Will the Minister for Education be pleased to state:

(a) whether there is any proposal to provide accommodation in the Government Junior College, Podili, Prakasam district in place of the thatched sheds destroyed in the fire accident;

(b) if so, when will be provided; and

(c) if not, the alternate arrangements made in this regard?

A—

(a), (b) and (c). According to the District Educational Officer, Prakasam district's report the northern side of rooms with Mangalore tile roof was burnt in fire accident. Instead of providing additional accommodation to Government Junior College, Podili, Prakasam district in the place of tiled rooms which were burnt special repairs

have been made to the said College buildings with an estimated cost of Rs. 25,000 by the Executive, Engineer (Roads and Buildings Prakasam district.

Non-Payment of Salaries to the Teaching and Non Teaching Staff of Sarada Primary School, Tenali

298—

3383 Q.—Sarvasri K. Satyanarayana, M. Yerraiah Reddy A. Lakshminarayana and M. Omkar:—Will the Minister for Education be pleased to state:

(a) whether it is a fact that the aided management of Taluk Junior College, Taluk High School (Branch) and Sarada Primary School at Tenali Town in Guntur district are not making payments of salaries to the teaching and non-teaching staff working in the said institutions in time and delaying the payments months together;

(b) whether it is a fact that a representation dated 21st October, 1978 has reached the Government in this regard; and

(c) the action taken thereon?

A—

(a) No, Sir. There was however delay in payment of salaries for the months of March, Aril and May 1978 due to administrative reasons.

(b) Yes, Sir. A representation dated 24th October, 1978 from Sri M. Omkar, M.L.A. was received by Government.

(c) The Director of Higher Education enquired into the matter and reported that there is no need for the arrangement of direct payment of salaries to the staff as suggested in the representation.

Remuneration to the Examiners of S.S C. Public Examinations

299—

4835 Q.—Sri N.S.N. Reddy:—Will the Minister for Education be pleased to state:

(a) whether the Government have received any representation from the Teachers' Organisations for the enhancement of the remuneration now being paid to the examiners of the S.S.C. Public Examination Papers;

(b) if so, the action taken by the Government thereon;

(c) the additional expenditure involved, if the request of the examiners is conceded; and

(d) when will the Government pass orders in the regard?

A—

(a) Yes Sir.

(b) The request was negatived.

(c) Rs. 16.39 lakhs.

(d) The Government have negatived the request in October 1979.

Shifting Of Additional Sessions Court From Machilipatnam To Vijayavad a

300—

3947-(Y) Q.-Sri B. Niranjana Rao:—Will the Minister for Agriculture and Law be pleased to state:

(a) whether it is a fact there is a proposal with the Government to shift the Additional Sessions Court frome Machilipatnam to Vijayavada;

(b) Whether there are any representations from Narsapur in West Godavari district, Tirupathi in Chittoor district and Kakinada in East Godavari to shift the Additional Courts to the respective place;

(c) Whether the Govetnment have accepted the request of Tirupathi, Narsapur and Kakinada for locating the Additional Courts; and

(d) if not, the reasons for Considering the case of Vijayawada alone?

A—

(a) No, Sir,

(b) and (c) A representation from the Bar Association, Narsapur in West Godavari district has been received in the High Court and it is under its consideration.

No representation has been received for shifting the Additional Court to Tirupathi from Chittoor.

Represéntions received from Kakinada, East Godavari district are under consideration of the Government.

(d) In pursuance of the recommendations of the Seventh Finance Commissions, sanction has been accorded to an Additional Sessions Court at Vijayawada.

## MATTERS UNDER RULE 329:

(1) re: Death of two workers Naval Dock Yard in Visakhapatnam on account of suffocation in gas chamber.

శ్రీ ఎన్. ఎస్. ఎన్. రెడ్డి :—అధ్యక్షా, 18-3-80 నాడు విశాఖపట్నం నావల్ డెక్ యార్డులో విచారకరమైనటువంటి సంఘటన జరిగింది. ఇద్దరు వర్కర్సు గ్యాస్ ఛాంబర్సులోకి వెళ్ళి ఊపిరి ఆడక రాలేకపోతే మరో యిద్దరు తెలుసుకుందామని వెళ్ళి వారు రాకపోతే యింకొక యిద్దరు వెళ్ళి, మొత్తం ఆరుగురు కూడ స్పృహ తప్పి పోయారు. వారిని హాస్పిటల్‌కు తీసుకువెడుతూ వుంటే యిద్దరు మరణించారు విచారకమైనటువంటి విషయం. నావల్ డెక్ యార్డులో పోలీసులకు వర్కర్సుకు రెగ్యులర్‌గా యుద్ధం జరిగింది. పోలీసువారు రాళ్లు వేశారని లాఠీ చార్జి చేశామంటారు. లాఠి చార్జీ చేయడంవల్ల 27 మందికి బలమైన గాయాలు తగిలాయి. పోలీసువారు మాకు దెబ్బలు తగిలాయి అంటారు. అక్కడ రామరావణ యుద్ధంగా జరిగింది. నావల్ డెక్ యార్డులో నావల్ పోలీసు వుంటారు. ఆ యార్డులోకి పోలీసువారు వెళ్ళి కొట్టడం ఎంతవరకు సబబు? ఇది రిపీటు అవుతున్నది. నాలుగైదు సార్లు జరిగింది. పోలీసు వారు ఫైర్ చేయడం కూడ జరిగింది. లా అండ్ ఆర్డరుకు భంగం కలుగుతున్నది. ఏ పరిస్థితులలో వారు చనిపోయారు, ఏ పరిస్థితులలో పోలీసులు లోపలకు వెళ్ళి కొట్టడం జరిగింది. యివి అన్ని ఎంక్వయిరీ జరిపించాలి. ఇదివరకు బస్సులను ఎటాక్ చేయడం జరిగింది. దీనిమీద సమగ్రమైనటువంటి దర్యాప్తు జరిపించుమని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

10-20 a. m.

శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ (వె.మ.ర్తి) :—అధ్యక్షా, ఏమైనా దీనిమీద చర్చించడం మంచిదికాదని నేను అనుకొంటున్నాను. 6 రోజులుగా జరుగుతున్న సమ్మె ముగిసి ది. అక్కడ ప్రశాంతమైన పరిస్థితి ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వ డిఫెన్సు డిపార్టుమెంటుకు సంబంధించినచోట ఇది జరిగింది. అక్కడ ఆఫీసర్సును కొట్టాలని వర్కర్సును కొంతమంది ప్రొవోక్ చేయడం జరిగింది. పోలీసువారు సకాలంలో జోక్యం చేసుకొని ఉండకపోతే పరిస్థితి ఇంకొక విధంగా ఉంది. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరుగకుండా సరైన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డాక్టరు ఎమ్. చెన్నారెడ్డి :—అధ్యక్షా, గౌరవనీయులైన ద్రోణంరాజు సత్యనారాయణగారు చెప్పిన భావం చాలా అవసరం. ఇప్పుడు ప్రశాంతత ఏర్పడే పరిస్థితులు వచ్చాయి. ఇప్పుడు ఉన్నటువంటి సమాచారం మీముందు ఉంచుతాను.

శ్రీ కొరటాల సత్యనారాయణ :–ఈ రోజు పేపర్లలో వచ్చింది. కార్మికులు చేస్తున్న సమ్మె పరిష్కారం అయినట్లు వచ్చింది. విక్టిమైజేషను ఉండదని, కేసులను విత్ డ్రా చేస్తారని వారు సమ్మెను విత్ డ్రా చేయడం జరిగింది. ఆ ఛాంబర్ లో జరిగినటువంటి ఇన్సిడెంటులోకి ఆరుగురు వెళ్ళడం ఇద్దరు చనిపోవడం జరిగింది. అక్కడ అన్ని సంఘాలకు సంబంధించిన కార్మికులు ఉద్రేక పడ్డారు బాధ్యతగల అడ్మిరల్ టాక్ట్ లెస్ గా వ్యవహరించడం, వీరిని అనేక రకాలుగా నిందించడం, దానివల్ల వారు ఉద్రేకపడడం జరిగింది. అప్పుడు వారు పోలీసులను పిలవడం, లాఠీఛార్జి చేయడం, గాలిలో కాల్పులు జరగడం—ఇవన్నీ జరిగాయి. ఆ ఆఫీసరు వల్లనే ఆ ఉద్రిక్తత ఏర్పడింది. కనీసమైన సానుభూతి కాని జాగ్రత్త కాని ఆ బాధ్యతగల ఉద్యోగికి లేకపోవడంవల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం ముఖ్యమంత్రిగారు గుర్తించాలని మనవి చేస్తున్నాను.

## (2) re : Creation of terror by C.P.I. (M) Workers in the Choutuppal Police Station limits since Parliament elections

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :—అధ్యక్షా, నల్గొండ జిల్లాలో చవుటుప్పల్లి పోలీసు స్టేషను నేషనల్ హైవేస్ రోడ్డుమీద ఉంది. గత మూడు నెలలనుంచి మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీవారు కాంగ్రెస్ కార్యకర్తలను తీవ్రంగా హింసించడం, దెబ్బలు కొట్టడం, గడ్డివాములు తగలబెట్టడం మొదలైన కార్యక్రమాలు చేస్తున్నారు. 6–1–80 వ తేదీన పంతంగి గ్రామంలో పోలింగు స్టేషనులో కూర్చొని ఉన్నటువంటి గరిగెండ లక్ష్మయ్యను గుండి తల పగులగొడితే ఈ రోజు వరకు అతను హాస్పిటల్ లో ఉన్నాడు. అదేరోజు రాత్రి చినగుండూరు గ్రామంలో మోహానరెడ్డి అనే వ్యక్తిని గరికమట్టెలతో శరీరంఅంతా కోసివేసారు. అతను ఆ రోజు నుంచి ఈ రోజు వరకు హాస్పిటల్ లోనే ఉన్నాడు. 7–2–80వ సామల లక్ష్మారెడ్డి అనే ఆయన పెదపాడుగూడ అనే గ్రామం దగ్గరకు వెళితే అక్కడ ఎండ్రిన్ పోసి చంపారు. 8–2–80వ సాయంత్రం 5 గంటలకు సామల మల్లారెడ్డి యొక్క 500 మోపుల గడ్డివాములను తగులబెట్టారు. 28–2–80వ తేదీ రాత్రి 9, 10 గంటలకు పంతంగి గ్రామంలో కాళ్ళ మల్లయ్యను కొట్టి గడ్డివాము తగులబెట్టారు. 5–3–80వ తేదీ సాయంత్రం 6, 7 గంటల మధ్య చినకొండూరు

అనే గ్రామంలో యాదిరెడ్డి అనే వ్యక్తిని కొట్టడం జరిగింది. అక్కడ ఒక అనామకుడు చనిపోతే గ్రామస్థులందరూ కలిసి ఫ్యూనరల్ చేసి వస్తూ ఉంటే గడ్డపారలతో ఆయన కాళ్ళపైన, చేతులపైన. కళ్ళపైన కొట్టడం జరిగింది. ఆయనకు కన్ను పోయింది, కాలు తీసివేసారు. అదేవిధంగా చాలా హింసలు పెట్టారు. 8-3-80న పంతంగి గ్రామంలో అంతటి రామయ్య అనే వ్యక్తియొక్క గడ్డివాము, కొట్టం తగులబెట్టారు. ఆ ప్రాంతంలోనే కాకుండా నారాయణపురం పోలీసు స్టేషను ప్రాంతంలో కూడా మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీవారు దమన కాండ సాగిస్తున్నారు. నానా ఇబ్బందులు పెడుతున్నారు. ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్యగారు, ఇంకా కొంతమంది వరంగల్ జిల్లాలోని కొన్ని ప్రాంతాలు తిరిగి వచ్చారు. వారు తిరిగి వచ్చిన తరువాత విపరీతంగా మర్డర్సు జరిగాయి. 10, 12 రోజుల క్రితం 2, 3 మర్డర్సు జరిగాయి. కాబట్టి ఇటువంటి దమన కాండను, ఇటువంటి దౌర్జన్యాన్ని, ఇటువంటి హత్యాకాండను వెంటనే అరికట్ట డానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఈ విషయంలో మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీపైన తీవ్రమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

Dr. M. Channa Reddy:—On 6–1-80 one J. Bixapathi a C.P.M. worker was found canvassing in Panthangi village while polling was going on. 9 Congress workers of the same village led by B. Muthyam Reddy beat J. Bixapathi and caused bleeding injuries vide Cr.No. 2/80 under section 147 and 324 IPC of Police Station Choutappal. All the accused were arrested on 20-1-80 and the case is being charged.

In retaliation to the above incident 3 CPM workers beat Congress I workers on the same day vide C.No. 2/80 under section 324 IPC of the same police station. All the accused were arrested on 15-1-1980 and the case is being charged.

On 21-1-80, it was alleged that B. Mutyam Reddy and 22 other Congress I workers of Panthangi and neighbouring village set fire to the hay stack and cattle shed of K. Ranga Reddy (CPM). A case in Cr. No 9/80 under section 147, 436 R.W 149 IPC was registered and the police arrested all accused on 19– 0 and the case was charged on 29-1-80.

On 28-2-80, it was alleged that K. Ranga Reddy and 28 other of CPM of Thumbavi H.O Panthangi village set fire to the cattle shed and hay stack of Pallemallaian causing damage to a tune of Rs. 10,500/– A case in Cr. No 27/80 under section 435 IPC was registered on 22-2-80. The Police arresed 13 accused on 3-3-1980 and they were released on bail on the same day, Two more accused were

arrested, in the same case, on 21-3-80 and are now in judicial custody. Efforts are being made to apphrehend the remaining acused who are still absconding,

On 5-3-1980, workers Ella Narsi Reddy and 18 others of Seeralla village H/O Chinna Kondur armed with sticks attacked Yadla Yadireddy (Congress-I) and caused him severe bleeding injuries due to political rivalry. A case in Cr. No. 29/80 under section 147, 307, 324 IPC R/W 149 IPC was regsitered and the police arrested accused on 13–3–80. The case is under investigation. The police have taken prompt action in all cases and arrested the accused. On 8-3-80, some unknown offenders set fire to the hay stack of Adhanti Danaiah of Panthangi village. A case in Cr. No, 30/80 under section 435 IPC was registered and is under investigation. There are 24 accused involved in this case, and efforts are being made to arrest the absconding accused. The situation at present in Choutuppal area is peaceful.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి (మునుగోండె):—దీంట్లో ముఖ్యమంత్రిగారు ఒకటి చెప్పారు. రంగారెడ్డి గడ్డివాము ఏదో కాంగ్రెస్ వారు తగలబెట్టినారు దానిపైన కేసు పెట్టినారు అని అది ఫాల్సుకేసు అని చీఫ్ మినిష్టరుగారికి రిప్రిజంటు చేయడం జరిగింది. రెండు కమ్యూనిస్టుపార్టీల మధ్య జరిగిన గొడవతోనే అతని గడ్డివాము తగులబెట్టినారు తప్ప కాంగ్రెస్ కార్యకర్తలకు సంబంధం లేదు. దానిపైన అన్యాయంగా అక్రమంగా బలహీన వర్గాల పైన, ఆ కేసు పెట్టినారు కాబట్టి దయచేసి దానిని విచారించాలని ముఖ్యమంత్రిగారిని కోరుతూ ఉన్నాను.

శ్రీ నరశింహారెడ్డి (షాద్‌నగర్):—ఇది గత పార్లమెంటు ఎన్నికలలో మొదలు అయినప్పటికి ఈ పార్లమెంటు ఎన్నికలలో నల్గొండ నియోజకవర్గంలో గెలవాలని ప్రతిపక్షాలు చాల విపరీతమైన ప్రయత్నం చేశారు. మా కాంగ్రెసు వారికి అసలు పోలింగు ఏజంట్సు లేకుండా చేశారు. వారే ఓట్లు గుద్ది వేసుకున్న సందర్భాలు ఉన్నాయి. మా ప్రాంతంలో ఒక గ్రామంలో, అట్లా జరిగినా కాంగ్రెస్(ఐ) పార్టీయే గెలిచినందున ఈ బలహీనవర్గాలప్రజలు కాంగ్రెస్ (ఐ)కే ఓట్లు వేశారనే ఉద్దేశం పైన జరుగుతున్నాయి. ఇందులో ఒక పార్టీ వర్కర్సు మీదనే కాదు, అందరిమీద జరిగినాయి. మోహనరెడ్డి అనే అతనిని గరిగమ్మలతో కోసారు. ఇతను జనతా పార్టీ వాడు. అదే విధంగా ఇంకొక గడ్డివాము తగలబెట్టారు. ఆ గడ్డివాము సి.పి.ఐ. పార్టీకి చెందినది. ఆ విధంగా ఆ పార్టీ ఈ పార్టీ అని కాకుండా ప్రజలందరిలోపల భయభ్రాంతులు కల్పించేందుకు చేశారు. నాకు పెద్దలు సుందరయ్యగారు అన్నా మిగతావారు అన్నా చాల గౌరవము. వారిమీద నాకు వ్యతిరేకము లేదు అందుచేత నేను వారిని అడిగేది ఇది ఎవరిమీద చేసినారు, భూస్వాములమీదనా, బలహీనవర్గాల మీదనా అని. వారు సిద్ధాంత పరంగా పేదవారికే న్యాయం జరగాలి అంటారు. కాబట్టి ఇది ఎవరిమీద చేశారని అడుగుతున్నాను. ఈ ఇన్సిడెంటు జరిగినప్పుడు మేము డి.ఐ.జి. గారికి, ఐ. జి. గారికి రిప్రిజెంటు చేసి అక్కడ ఉన్న సబ్ ఇన్స్పెక్టరు చాల మెత్తనివాడు అతనిని

మార్చి వేరే అతనిని వేయండిఅంటే ఈ వేళ వేస్తాము అంటున్నారు. ఈ వేళటికి 2 నెలలనుంచి ఇది జరగలేదు. అందుచేత మరొక సబ్ ఇన్స్పెక్టరుని అక్కడ వేసినట్లయితే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:—గౌరవ నాయకులు సభ్యులందరు లేవదీసిన ఆ పార్టీల వివరాలు నా దగ్గర లేవు. వారు చెప్పినట్లు అన్ని ఎంక్వయిరీ చేయిస్తామని మనవిచేస్తున్నాను.

(3) Re: Handing over the Irram Manzil Govt. Quarters to Institute of Medical Sciences.

10-30 a. m. శ్రీ ఎం. ఓంకార్:—ఎర్రమంజిల్ కాలనీ సుమారు 500 మంది నివశిస్తున్న క్వార్టర్సును మార్చి ఇప్పుడు నిజాము ఆర్థోపెడిక్ హాస్పిటల్‌కి ముఖ్యంగా ఇటీవల గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేస్తున్న మెడికల్ ఇన్‌స్టిట్యూట్‌కి వారియొక్క శిబ్బంది నివాసం గురించి ఇవి ఇస్తున్నట్టుగా ప్రకటించబడింది. దానిమీద అక్కడ ఉన్నటువంటి స్త్రీలు, పిల్లలు అందరూకూడా దానికి సంబంధమైన మంత్రిగారి దగ్గరకు రావడం తమ ఇళ్ళను ఖాళీ చేయించే ఏర్పాటు చేయవద్దని కోరడం జరిగింది. మొన్న ఎసంబ్లీలో కూడా ఒక ఎస్యూరెన్సు ఇచ్చారు. వారిని ఎట్టి పరిస్థితిలోనూ మేము బేదఖలు చేయమని అన్నారు. కాని దానిలో ఒక మర్మగర్భితమైన సూచన చేశారు. ఆల్టర్‌నేటు ఎకామడేషను ఇస్తామని అన్నారు. ఆ ఆల్టర్‌నేటు ఎకామడేషను మెడికల్ ఇన్‌స్టిట్యూట్ వారికే ఇవ్వడం మంచిది. ఉన్నవారిని తరలించకండి. వారిని అక్కడ నుండి ఖాళీ చేయించము అని చెప్పి ఒక కేటగారికల్ ఎష్యూరెన్సు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి:—అధ్యక్షా, 1979 జనవరిలో ప్రభుత్వం ఒక ఉత్తరువు జారీ చేసింది. రిటైర్డు ఎంప్లాయీస్‌ని గురించి. ఆ ఇళ్ళను ఉన్నవారికే అమ్మేస్తామని వారిని ఖాళీ చేయించమని అక్కడ వారిని కంటిన్యూచేసే దానికి అవకాశం ఇచ్చింది. అక్కడ 477 క్వార్టర్సు ఉంటే 86 ఫ్యామిలీ క్వార్టర్సు ఉన్నాయి. అక్కడ ఉన్న వారిలో 60 పర్సెంటు షెడ్యూల్డు కాస్టు, షెడ్యూల్డుట్రయిబ్సు ఇంకా ఇతర బ్యాక్‌వర్డు కమ్యూనిటీస్‌కి సంబంధించినవారు రిటైర్ అయినవారుగాని ఉద్యోగాలలో ఉన్నవారు గాని. 22 సంవత్సరాలనుంచి అక్కడ ఉంటున్నారు. అటువంటప్పుడు ఒక్కుమ్మడిగా వారినందరిని ఖాళీ చేయించడము న్యాయము కాదు. అది అన్యాయము అనిపిస్తుంది. మెడికల్ సంస్థకు సంబంధించిన ఉద్యోగులకు ఇళ్లు మరెక్కడైనా ఇవ్వవచ్చు. ఇళ్ళు కట్టించవచ్చు. వారికి వేరే ఒక కాలనీ ఏర్పాటు చేయవచ్చు. బస్సులలో వస్తూ పోతారు. ఉన్నవారిని తరిమి వేయడం మంచిది కాదు. ఈ మెడికల్ సంస్థ రావడం రాష్ట్రానికి మంచిదే. కానీ వారికోసం ఉన్నవారిని తరిమి వేయడం మంచిది కాదు. ఉన్నవారికి ఆ క్వార్టర్సు అమ్మివేయడం మంచిది. ఈ మెడికల్ సంస వారికి మరెక్కడైనా క్వార్టర్సు కట్టించి ఏర్పాటు చేయండి.

Dr. M. Chenna Reddy:— There are nine Medical Colleges in the State including one Dental College. All the city colleges have facilities for post-graduate education for/various specialities. ఈ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ విషయం అందరూ సంతోషంగా చెప్పారు కనుక ఎక్కువ టైము తీసుకుని ఇదంతా చదవకుండా టేబిల్ మీద పెడుతున్నాను. అక్కడ ఉన్నవారిని తీసివేసి మెడికల్‌వాడిని పెడతాము అనేది వారికి ఆల్టర్‌నేటివ్ ఎకామిడేషన్ ఏర్పాటు చేసిన తరువాత అవుతుంది, ఇక్కడికి వారు డెప్యుటేషన్ వచ్చింది. వారితో చర్చ చేసిన తరువాత మూడు విషయాలు చెప్పారు. త్రీసైట్స్-పాటిగడ్డ, బేగంపేట పబ్లిక్ స్కూల్ దగ్గర, ఇంకొకటి ఇక్కడికి సమీపంగా 25 ఎకరాలు ఉంది అని చెప్పాను, ఆల్టర్‌నేటివ్ ఎకామిడేషన్ కట్టిన తరువాత, ఇప్పుడు ఉన్నచోటి నుంచి లేపడానికి పూర్తిగా ఏర్పాట్లు అయిన తరువాత చేస్తామని అనే మాట వారికి ఇచ్చాను, మెడికల్ సంస్థ వారికి ఇక్కడ కాకుండ బయట ఎక్కడైనా పెట్టాలనడం మంచిది కాదు. వారు మెడికల్ సంస్థలో రాత్రింపగళ్ళు ఎప్పటికప్పుడు ఎవయిల్‌బుల్‌గా ఉండాలి. కనుక వారికి వసతి అవకాశం కల్పించడం ప్రభుత్వ ఉద్దేశం.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:— వారు అంగీకరించారు అని అంటున్నారు అక్కడ ఉన్నవారు అంగీకరించడం లేదు. వారు విజ్ఞప్తి చేశారు. ఆ ఆలిండియా మెడికల్ సంస్థ వారికి ఇళ్ళు ఇవ్వడానికి మన రాష్ట్రం ఎందుకు ఒప్పుకుందో అర్థం కాదు, మరోచోట ఇచ్చే సైట్స్ వారికి ఎందుకు ఇవ్వకూడదు ? ఉన్నవారిని బయటికి తొలగించడం మంచిది కాదు కదా ?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి:— ఈ సంస్థ సెంట్రల్‌ది కాదు, మనదే, వీరికి త్రీ ఆల్టర్‌నేటివ్ సైట్స్ ఇచ్చాను. వారు అంగీకరించారు అన్నాను గానీ పంపిస్తాము అంటే అంగీకరించారు అనలేదు.

re:—(4) Search by police in the room and house of Sri D. Surender Rao at MLAs Quarters on 17-3-80.

శ్రీ డి. సురేందరరావు (జగిత్యాల):— అధ్యక్షా, 8-3-80 తేదీన కరీంనగర్ జిల్లా చిన్నమెట్టుపల్లిలో ఒక హత్య జరిగింది. అది నా నియోజకవర్గానికి సంబంధించినది కాదు. దానికి సంబంధించి, 17-3-80 ఉగాది రోజు కొత్త సంవత్సరంనాడు, దయతో ప్రేమతో పోలీసులు నా గదికి వచ్చి మేలుకొలుపు పాడి, గంటా, రెండు గంటలు సేపు నానా రభసా చేశారు. చిన్నమెట్టుపల్లిలో చనిపోయినవారికి నాకు దగ్గర సంబంధం, ఎంతో ఆత్మీయత, అనురాగం ఉంది. ఆయనకు నాకు ద్వేషం ఉంటే నా దగ్గరకు వస్తే అర్థం ఉంది. నిందుతుడు జగిత్యాల నుంచి పారిపోయి వచ్చాడు, ఆయన మీ దగ్గరకు వచ్చాడు అని నా రూము సోదా చేయడం జరిగింది పోలీసువారితో వాదం చేయడం కంటే ఊరుకోవడం మంచిదని నేను ఊరుకున్నాను. నాకు ఆశ్చర్యం వేసింది

ఏమంటే ఏ వ్యక్తి నా దగ్గర ఉన్నాడని వచ్చారో ఆ వ్యక్తిని అసలు నేను ఎన్నడూ చూడలేదు. ఆ వ్యక్తిని మూడు రోజుల క్రితమే అరెస్టు చేసి ఇంటరాగేషన్‌కు తీసుకువెళ్ళారు. ఆ మనిషిని కొట్టి చంపి తీసుకువచ్చి నా క్వార్టరులో పడేసి నేనే చంపానని అంటే కూడా నేను చేయగలిగింది ఏమి ఉంది? అతన్ని తమ దగ్గరే ఉంచుకుని, మూడు రోజులనుంచి టార్చర్ చేస్తూ, నా క్వార్టరులో ఉన్నాడని రావడం ఆశ్చర్యంగా ఉంది. జగిత్యాలకు సంబంధించి రాడికల్సు సి.పి.ఎమ్.ల్, నక్సలైట్సు ఎక్టివిటీస్ ఎక్కువగా ఉన్నాయని డిస్ట్రిబ్డు ఎరియా అని పెట్టిన తరువాత నేరాలు తగ్గలేదు. పోలీసులు నక్సలైట్సు లాలూచీ వల్ల రైడ్సు జరగడం, మర్డర్సు జరగడం రెండు వేలో, మూడు వేలో ఇస్తేనేగాని విడిచిపెట్టం అనడం జరుగుతోంది. హరిజనులను; మామూలు కార్యకర్తలను తీసుకువచ్చి కొట్టడం జరిగితే—వారునా దగ్గరకు వచ్చి చెప్పడం జరిగింది. వారి గతి ఎవరూ పట్టించుకోవడం లేదు. హత్య చేయిస్తున్నది పోలీసులు. నిందితుడు వారి దగ్గరే ఉంటే-నా దగ్గర ఉన్నాడని చెప్పినా రూమును రైడ్ చేసి పర్మిషన్ ఉందో లేదో తెలియదు—వాచ్‌మన్ పర్మిషన్ తీసుకున్నారో, వార్డెన్ పర్మిషన్ తీసుకున్నారో-నా రూము రైడు చేసి భీభత్సం చేసిపోయారు.

10-40 a. m. శ్రీ నల్లపు రెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— అధ్యక్షా, శాసనసభ్యుల క్వార్టర్సు మీద ఇప్పుడు మరొక పోలీసుల దాడి జరిగింది. ఇంతకుముందు న్యూ ఎమ్.ఎల్.ఏ. క్వార్టర్సులో జనార్ధన రెడ్డి గారి ఇంటి మీద పోలీసుల దాడి జరిగంది. ఇప్పుడు సురేందరరావు గారి ఇంటి మీద దాడి జరిగింది. మొదటిసారి జరిగినప్పుడే ప్రభుత్వం హామీ ఇచ్చింది-ఇకముందు ఇట్లాంటిది జరగదు అని. అయినా ఇప్పుడు మళ్లీ దాడి జరిగింది. ఇది చీకటితోనే నాలుగున్నర, ఆరు గంటల మధ్య జరిగింది. పగలు కూడా కాదు, తెల్లవారుజామున జరిగింది. ఇది కక్ష సాధింపు చర్య కాదా ? ఆరోజున మీరు స్పీకరు పర్మిషన్ తీసుకోవాలి, వార్డెన్ పర్మిషన్ కూడా కాదు అని అన్నారు. అందుకు విరుద్ధంగా స్పీకరు అనుమతి లేకుండా ఎందుకు ఈ రైడు జరిగింది ? ఎందుకు ఈ సర్చి జరిగింది? ఈవిధంగా శాసనసభ్యులను హెరాజ్ చేస్తున్నారు. దీనికి ఎక్కడ అంతం? ఇది శాసనసభ్యుల హాస్టలులో జరిగింది. మీ అధీనంలో ఉండే శాసన సభ్యుల హాస్టలులో ఈ దాడులు జరుగుతున్నాయి. మీరైనా మా రక్షణకు రండని కోరుతున్నాను.

Sri M. Venkaiah Naidu:—Point of Order. The Hon. Member Sri Surender Rao is not an ordinary Member of the House. He is a Government Whip.

Mr. Speaker:—All the Members are equal. There is no extraordinary Membership here.

Sri M. Venkaiah Naidu:—I am trying to bring to your notice no special feature. He is a Government paid whip. He is also forced to raised the matter in the House.

Mr. Speaker:—It is not a point of Order.

Sri M. Venkaiah Naidu:—I want to know from the side of the Government.

Dr. M. Chenna Reddy: —The Sub-Inspector of Police of Koratla Police Station Jagtyal taluk, Karimnagar district while engaged on investigation work connected with arrest of 14 absconding accused responsible for the murder of M. Jaganmohan Rao, a landlord of Chinnamettapalli village in the jurisdiction of Koratla received information that some of the accused are taking shelter in Hyderabad city. In pursuance of this information the S.I. of Police of Koratla police station immediately visited New MLA Quarters at about 4 a.m. on 17–3–80 to contact Sri D. Surender Rao, M.L.A. to ascertain from him the details of the accused and he was reportedly aware of the details. The S.I. of police Koratla visited room No. 18 of New MLA hostel where he was informed by watchman to contact the Warden of the hostel. Accordingly the S.I. of police contacted the Warden who told him that the M.L.A. was residing in Quarter No. 113 and he would contact the M.L A. at the said quarter. Then the S.I. of Police went to Quarter No. 113 and knocked at the door and when the M.L.A. opened the door and came out the S.I. of Police enquired from him whether he had any information or knowledge about the where abouts of the absconding accused who is said to be taking shelter in Hyderabad city. As the M.L.A. expressed that he had no knowledge of the where abouts of the absconding accused the S.I. of Police left the place immediately to pur sue further enquiries. As such it is not true to say that room No. 18 and Quarter No. 113 were searched by S.I. of Police Koratla between 4-30 a.m. and 6 a.m. on 17-3-81 and that the police behaved in a high-handed manner. It may be recalled in this connection that Sri Jaganmohan Rao. landlord of Chinnamettapalli was way laid on 8th March, 1980 near Mohanraopet while he was going on a motor cycle as a pillion rider from his village shot at with a fire arm and be headed by extremists led by Sri Prabhakar. Investigation revealed that the murder resulted from the conspiracy hatched by Tirupati Rao, his son Raviprasadarao and his son-in-law Madhavarao of Chinnamettapalli with the active connivance of extremists. As the deceased was instrumental in making the proposal for acquisition of land.....

Sri N. Srinivasul Reddy :—On a point of order, what all he is saying is not relevant, it has no connection with the subject on hand.

Mr. Speaker :—You must quote some rule. What is the rule under which you are interrupting.

Dr. M. Chenna Reddy :—Continued...and as the deceased antogonised the extremists by opening fire on them when his house was attacked, the conspiracy was hatched and murder was committed. అధ్యక్షా, ఇందులో ఈ కేసు, ఏ కేసులో ఈ అరెస్టుల కొరకు వెతుకుతున్నారు అనేది చెప్పడానికి తప్ప, ఈ కేసు మరొక ఉద్దేశముతో చెప్పడం లేదు. ఇప్పుడు అరెస్టు అయినవారు 21-3-80 న, ఉగాది ఏమో 17-3-80 న. ఆ నాటికే అరెస్టు అయినటువంటి వారి పేరు పెట్టుకొని వచ్చారని చెప్పడం కరెక్టు కాదు. మెయిన్ పాయింటు ఏమంటే వార్డెన్ ఇవ్వడం సరిపోతుంది అనేటటువంటి క్లారిఫికేషను మీరు ఎప్పుడు మాకు డైరెక్టివ్ ఇచ్చినా రాష్ట్రం ప్రభుత్వం దానిని పాటిస్తుంది. పోలీసు ఆఫీసర్లు అందరికీ తప్పదుండా అటువంటి ఆర్డర్లు ఇస్తానని మనవిచేస్తున్నాను.

10-50 a.m. శ్రీ డి. సురేందరరావు :—ముఖ్యమంత్రిగారిమీద గౌరవం కొద్దివారు చెప్పిన స్టేటుమెంటు వింటున్నాను. కాని నిజానికి ఆలోచిస్తే, తప్పుగా అనుకోపోతే మీరు ఏ చర్య తీసుకున్నా బాధపడేది లేదు ఆ స్టేటుమెంటు కట్టకట్టి ఏ గంగలో అయినా పడెయ్యండి. నాకేమీ బాధ్యతలేదు. నా ఇల్లు వాచ్ మెన్లు- వీరు సెర్చిచేసిన తరువాత కూడా చేయలేము అని చెప్పేంత పరిస్థితి వచ్చింది అంటే అసలు చేసినదికూడా చేయలేదని చెప్పకోవలసిన అవసరం ఏమి వచ్చింది ? చేసినది చేసినట్లు చెప్పకుంటే సరిపోతుంది గదా! తరువాత, మూడు నాలుగు రోజుల ముందు 16 వ తారీఖున అరెస్టుచేసి బస్ స్టాండునుండి వందలమంది చూడగా ముద్దాయిని డి.యస్.పి. పోలీసువారందరు వెహికల్ లో కరీంనగర్ తీసుకు వెళ్ళిన సాక్ష్యాలు ఉన్నాయి. ముద్దాయిని తీసుకుపోయినా అరెస్టు చేయలేదు అని నా ఇంటిలో సెర్చి చేసినా చేయలేదని ఇంకా ఏమీ చేయలేదు అంటే అసలు ఏమీ చేయలేదని చెప్పంటే అయిపోతుందికదా, కనీసం మీరు రిపోర్టు తెప్పించేముందు, చదివేముందు అయినా నిజానిజాలు తెలుసుకొనే దానికి ప్రయత్నము చేస్తే బాగుండేదని మీ ద్వారా వేడుకుంటున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ గౌతు లచ్చన్న :—అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్ :—ఇందులో మీ ప్రమేయం ఏమీ లేదు ఇది 329.

శ్రీ డి. సురేందరరావు :—అధ్యక్షా, నాఇంటిలో సెర్చి జరక్కపోతే నేను నా శాసనసభ్యత్వానికి రాజీనామా ఇవ్వడానికి సిద్ధముగా ఉన్నాను. నేను

ఛాలెంజి చేస్తున్నాను, నా ఇంటికి పోలీసులు రాలేదని ఋజువు అయితే తరువాత అక్కడ ఉన్న వాచ్ మెన్ చూడగా రెయిడ్ జరగలేదని ఋజువు అయితే నేను శాసనసభ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చేందుకు సిద్ధముగా ఉన్నాను, కాని ఆ రిపోర్టు తీసుకువచ్చి ఇక్కడ కూర్చున్న పెద్ద మనుష్యులను అడుగుతున్నాను, ఒక వేళ తప్పయితే రిజైన్ చేస్తారా?

(ఇంటరప్షన్స్)

Mr. Speaker : —I request all the members to resume their seats. I will make an observation and then you can talk. Last time I made it clear that no Police officer shall enter the premises of the hostel without my permission and that is a fact. (Applause). In this case, on the question as to whether there was a search or only information was sought from the member, there are two different versions. The Chief Minister's version is that the Police Sub-Inspector wanted to collect some information from the member and the member says his house is searched. Therefore I will make an enquiry about the matter.

(Interruptions)

Sri M. Venkaiah Naidu:—It is the Police version, not the Chief Minister's version.

Mr. Speaker : —Any Minister gives the information furnished by his department.

Sri S. Jaipal Reddy : —Here the member offers to resign his membership, Let the Chief Minister agree for the appointment of a House Committee.

Mr. Speaker : —I will make enquiries.

Sri S. Jaipal Reddy:—The member is a paid Government whip.

Mr. Speaker:—I will enquire into the whole matter.

Sri M. Venkaiah Naidu;—Speaker has no machinery to do it.

శ్రీ గౌతు లచ్చన్న:— పాయింటు ఆఫ్ ఆర్డరు సార్. ఒక గౌరవ సభ్యుడు తెల్లవారు జామున నా దగ్గరకు సబిన్స్పెక్టరు వచ్చి నా గది అంతా సోదాచేసి అవమాన పరిచాడని చెప్పి ఫ్లోర్ ఆఫ్ ది హౌస్ మీద స్టేట్ మెంటు చెప్పుతున్నాడు సియమ్ గారి స్టేటుమెంటు ఏమిటంటే తెల్లవారుజామున రావడం నిజమే కాని ఎంక్వయిరీకి వచ్చాడు. లేదంటే వెళ్లిపోయాడు అంటున్నారు. ఇది పరస్పర విరుద్ధమైన స్టేట్ మెంట్సు, అధికార రీత్యా బాధ్యత పూర్వకంగా హౌస్‌లో చేసినటువంటి స్టేట్ మెంట్సు. ఇవి పరస్పర విరుద్ధంగా ఉన్నాయి. ఇందులో పాయింటు ఆఫ్ ఆర్డరు ఏమంటే, ఇందులో పరస్పర విరుద్ధమైన స్టేట్ మెంట్స్ ఉన్నాయి గాబట్టి నిజము ఏదో తెలుసుకోడానికి హౌస్ కమిటీని వేయవలసిన అవసరం లేదా అనేది పాయింట్ ఆఫ్ ఆర్డరు.

Mr. Speaker:— There is no point of order in that. Point of order arises only when a rule is violated. This is not a point of order You may give a statement and he may give a statement. It does not mean that there is a point of order.

Sri S. Jaipal Reddy : — The Chief Minister represent the Government. The Government whip, though this matter concerns him personally, has presented a diametrically different version. Can the Government present two versions simultaneously on the same issue in the House. That is the point of order.

11-00 a. m.

శ్రీ ఎస్. శ్రీనివాసులు రెడ్డి :—అధ్యక్షా, ఈ హౌసులోవున్న కన్వెంక్షన్‌ను బ్రేక్ చేయకూడదు. కన్వెంక్షన్ బ్రెడిపను బ్రేక్‌చేస్తున్నా పాయింట్ ఆఫ్ ఆర్డర్ రైయిజ్ చేయడానికి అవకాశంవుంది. ఇక్కడ ఏ సభ్యుడైనా ఒక స్టేట్ మెంట్ చేసినప్పుడు unless and until it is other wise proved మనం నమ్మితీరాలి. ఇక్కడ ఒక సభ్యుడు స్టేట్ మెంట్ ఇచ్చినప్పుడు దానిని డిఫై చేయుడానికి వీలులేదు, డినై చేయడానికి ఎవరికి హక్కులేదు. అందువల్ల ఏ పరిస్థితుల లోనూ అది నిజమని నమ్మాలి. అది నిజంకాదని ఋజువు చేసేవరకూ అది నిజమే. నిజంకాదని రుజువుచేసే శక్తి ఈ ప్రభుత్వానికి వుందా ? దానికి ఒక హౌస్ కమిటీని వేసి విచారించాలి.

Sri S Jaipal Reddy:—The member is a Government Whip.

డాక్టర్ యం. చెన్నారెడ్డి : —అధ్యక్షా, డిఫరెంట్ వర్సన్స్ అనే ప్రశ్న కాదు. ఈ రూల్‌లో ఉన్న ఇబ్బంది ఏమిటంటే నిన్న మీరు ఇచ్చారు. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు నుండి డిప్యూటీ ఇనిస్పెక్టర్ - జనరల్ ఆఫ్ పోలీసుకు పంపబడిన రిపోర్టు ఈరోజు ఉదయం ఎనిమిదిన్నర గంటలకు నాకు డిప్యూటీ ఇనిస్పెక్టర్ - జనరల్ ఆఫ్ పోలీసు ఇస్తే నేను ఇక్కడ చదివాను. నిజానికి ఈ వివరాలన్నీ నాకు చదువుతున్నప్పుడే తెలుసు. అందుకే నేను రెండు విషయాలు స్పష్టం చేసాను. ఆనాడు వాచెమెన్ ఆపితే అతను వార్డెన్‌ను అడిగాడు, వార్డెన్‌గారు పోయి చూడమన్నారు. ఇది సరిపోతుందా లేదా అనే విషయం మీమైన వదలిపెట్టాను. ఇది సరిపోదు అంటే ఏ చర్య తీసుకోవాలో తప్పకుండా తీసుకొంటాం. ఇకముందు ఆ విధంగా ఆర్డర్స్ ఇవ్వబడతాయి. ఇక రెండవ విషయం ఏమిటంటే కనీసం వార్డెనుకైనా చెప్పారా అనే మాట లాప్స్‌టెం అన్నారు. కాబట్టి అతనికి చెప్పారు. ఇకపోతే అసలు సెర్చి జరిగిందా లేదా అనేగానిపై రెండు వర్షన్స్ వున్నాయి. సెర్చి జరిగింది అంటే తప్పకుండా మేము వారిపై చర్యతీసుకుంటాము. ఆ విషయం స్వయంగా పరిశీలిస్తామంటున్నాడు. కాబట్టి నేను ఎక్కువ చెప్పదలచుకోలేదు మీరు ఆ విషయం పరిశీలించి మీకుఒక నిర్ణయం తీసుకోని నాకు వ్రాసినట్లయితే తప్పకుండా చర్య తీసుకొంటాను.

శ్రీ యం. వెంకయ్యనాయుడు:— అధ్యక్షా, తమకు మిషనరి లేకపోయినా ఎంక్వయిరీ చేస్తామంటున్నారు. ఒక గౌరవసభ్యుడు హాస్టల్లో ఉండే తన గదిని సోదా చేసారంటూ సభాముఖంగా చెపుతున్నారు. తమరు చీఫ్ మినిష్టరు గారి వర్షన్ విన్నారు. వారేమో ఇక్కడికి వచ్చిన తరువాతే మొదటిసారిగా అది చదివానని ఒప్పుకొన్నారు అటువంటప్పుడు ఈ వర్షన్ పబ్లిక్‌లోకి కూడా పోతుంది, విచారణ జరపకుండానే చెప్పడం సరికాదు. Government version will have precedent. అందువల్ల నేను మనవిచేసేది ఏమిటంటే గౌరవ సభ్యులు శ్రీనివాసులురెడ్డిగారు చెప్పినట్లుగా ఒక గౌరవ సభ్యుడు చెప్పిన విషయం నిజం కాదని రుజువు అయ్యేదాకా నిజమని నమ్మాలి. అందువల్ల సభలో చెప్పిన విషయంలో తమరు ఇమిడియట్‌గా యాక్షన్ తీసుకోవలసిన అవసరంవుంది. The people who were responsible for entering in the house. Whether they have taken permission from the warden or not, they must be kept under suspension immediately. ఈ సభలో గౌరవ సభ్యుడు ఎంత బాధతో చెపుతున్నారో మీరు చూస్తున్నారు. ఇది మాపార్టీకి సంబంధించిన వ్యవహారమా? ప్రతిపక్షాలకు సంబంధించిన వ్యవహారమా ? గౌరవసభ్యుల గౌరవంపట్ల ప్రభుత్వం ఎందుకింత ఉదాసీనత వహిస్తున్నది? కనీసం మీరైనా మమ్ములను రక్షిస్తారా ?

Mr. Speaker:—Don't generate any heat,

Dr. M. Chinna Reddy:—I am prepared to go a step further. In anticipation of your final directive, I am placing the concerned Sub-Inspector under suspension.

Mr. Spaker:— I go to the next question.

re: (5) Fire accident on 23-3-1980 at Peravaripalem in Tenali Taluk, Guntur Dist.

శ్రీ కొరటాల సత్యనారాయణ (రేపల్లె) :—అధ్యక్షా, తెనాలి తాలూకా పెరవారిపాలెంలో 23వ తేదీన ఒక ఫైర్ యాక్సిడెంట్ జరిగింది. సామాన్యంగా ఏవో కొన్ని ఇళ్ళు కాలిపోయాయని కాకుండా కొన్ని ఇళ్ళు మినహాయించి గ్రామానికి గ్రామం అగ్నికి ఆహుతి అయింది. అన్ని రకాలైన ఆస్థిపాస్తులు, ధాన్యం గడ్డి, ఇతర సామాను మొత్తం అన్నిపోయాయి. వెయ్యి కుటుంబాలు నిరాశ్రయమైన పరిస్థితి వచ్చింది. కనీసం తినడానికి పళ్లెం కూడా లేకుండా అన్ని వస్తువులూపోయినవి. నేను వెళ్లి 25వ తేదీన చూసివచ్చాను. ఆ గ్రామం ఒక స్మశానవాటికగా వుందంటే అతిశయోక్తి కాదు. చాలా భీకరమైన పరిస్థితివుంది. ఇది ఒక పెద్ద ప్రమాదం. ఊళ్ళో ఏదో పది ఇండ్లు తగలబడిపోతే తక్కినవాళ్ళు సహాయం చేయడం, వాళ్ళ పునరావాసానికి తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కాని ఇక్కడ మాత్రం ఏవో కొన్ని ఇళ్ళు మినహాయించి మొత్తం వెయ్యి కుటుంబాలవాళ్ళు నిరాశ్రయులైన సంఘటన ఇది. బట్టలు కాలిపోయాయి. కట్టుకున్న బట్టలతో వాళ్ళు బయటకు రావలసి

వచ్చింది. మరొక బట్టలేదు. యుటెన్సిల్స్ అన్నిపోయాయి; బంగారుపోయాయి ధాన్యం, సామానులు దగ్ధమైపోయాయి. ఈ రకంగా అన్నికూడా అగ్నికి అహూతి అయిపోయిన పరిస్థితి వుంది. అందువల్ల మామూలు పద్ధతిలో వాళ్ళకు సహాయం అందజేయడం, ఇండ్లు కోల్పోయిన వారికి 150 రూ.లు ఇవ్వడం అనే పద్ధతిలో కాకుండా తక్షణమే వాళ్ళను 10, 15 రోజులు ఫీడ్ చేయడానికి, బట్టలు మొదలైనవి సరఫరా చేయడానికి తగిన చర్యలు తీసుకోవడమే కాకుండా వాళ్ళకు పర్మినెంటుగా పునరావాసం కల్పించడానికి హుడ్కో ద్వారా ఇండ్ల నిర్మాణం చేయడానికి, వాళ్ళ వ్యవసాయ పనిముట్లు, బండ్లు మొదలైనవి కొని కోవడానికి లాంగ్ టర్మ్ లోన్స్ ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. వాళ్ళకు తినడానికి తిండిలేదు, పశువులకు గడ్డిలేదు. చుట్టు ప్రక్కల వున్న గ్రామాల నుంచి రోజుకు ఒక గ్రామం వాళ్ళు వాళ్ళకు అన్నం మొదలైనవి తెచ్చిపెట్టినా కూడా తినడానికి పళ్ళెంకూడా లేని పరిస్థితులు వున్నాయి. ఇలాంటి పరిస్థితిలలో చీఫ్ మినిస్టరు రిలీఫ్ ఫండునుంచి, ప్రైమ్‌మినిస్టరు రిలీఫ్ ఫండు నుంచి మరియు ఇతర రిలీఫ్ ఆర్గనైజేషన్స్‌నుంచి సాధ్యమైనంత సహాయాన్ని అందజేయాలని ఈ సందర్భంలో మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎస్. జనార్ధన్‌రెడ్డి :—అధ్యక్షా ! 23వ తేదీన 3 గంటలకు ఫైర్ ఏక్సిడెంట్ జరిగింది. 425 ఇండ్లు తగులబడిపోయినట్టుగా ప్రభుత్వం అంచనా వేసింది. సుమారు 32 లక్షలరూపాయలు నష్టం కూడా జరిగివుంటుందని చెప్పడం జరిగింది. వెంటనే కలెక్టరుగారు, జాయింట్ కలెక్టరుగారు అక్కడికి వెళ్ళారు. మా తోటి మంత్రిగారైన పెద్దలు ఎడ్లపాటి వెంకట్రావుగారు కూడా అక్కడికి వెళ్ళడం జరిగింది. నేను స్వయంగా కలెక్టరుగారితో మాట్లాడడం కూడా జరిగింది ఇప్పుడు ఏమి చర్యలు తీసుకున్నారు, ఇంకా ఏ చర్యలు తీసుకోవలసి వుంటుందనే విషయంపై ఆయనతో మాట్లాడడం జరిగింది. కలెక్టరుగారు నాకు చెప్పారు, ఇప్పుడు, రిపోర్టుకూడా పంపించారు. వాళ్ళకు వెంటనే 150 రూపాయల చొప్పున సహాయం చేయడం జరిగింది. అంతేకాకుండా తెనాలి నుంచి సుమారు 200 బండ్ల గడ్డి తెప్పించి పశు గ్రాసం కూడా ఇవ్వడం జరుగుతున్నది. రెండు రోజుల పాటు ఫ్రీ ఫీడింగ్ ఇచ్చారు. కలెక్టరుగారు మరో రెండు రోజులపాటు ఫ్రీ ఫీడింగ్ ఇవ్వాలన్నారు. అవసరమయితే మరో రెండు రోజులు కూడా ఇస్తారు. గౌరవ సభ్యులు చెప్పినట్లు వాళ్ళకు వ్యవసాయ పనిముట్లు మొదలైనవి పోయినవి అన్నప్పుడు లోన్స్ విషయంలో ఏమిచేయాలన్నది కలెక్టరుగారి నుంచి రిపోర్టు తెప్పించుకొని వాళ్ళకు సహాయం చేయడానికి ప్రయత్నిస్తామని మనవి చేస్తున్నాను. నేను స్వయంగా కలెక్టరుగారితో టచ్‌లో ఉన్నాను. ఎంతవరకు సహాయం చేయగలిగితే ప్రభుత్వం అంత సహాయం చేస్తుందని హామీ ఇస్తున్నాను.

శ్రీ యం. ఓంకార్ :—అధ్యక్షా! దీనిని ఎక్స్ట్రార్డినరీ కేసుగా భావించి చీఫ్ మినిస్టరుగారి రిలీఫ్ ఫండు నుంచి మరియు ప్రైమ్‌మినిస్టరుగారి రిలీఫ్ ఫండు నుండి సహాయం అందజేయాలని కొరటాల సత్యనారాయణగారు కోరారు. మామూలుగా వారు రెవెన్యూపై నుంచి ఇస్తే వందా. వందాయాభై రూపాయలు ఏ మూలకూ సరిపోవు. మీ రూల్సు కూడా పర్మిటుచేయవు. అందువల్ల ఈ రిలీఫ్ ఫండ్సునుండి సహాయం అందించడానికి ఏమైనా చర్యతీసుకోంటారా ?

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి :—అధ్యక్షా, చీఫ్ మినిష్టరుగారి రిలీఫ్ ఫండు నుంచి సహాయంచేయడానికి ప్రపోజల్సు పంపిస్తే ఎగ్జామిన్ చేస్తాము కాని ప్రస్తుతం అవసరమైతే ఫారెస్టు డిపార్టుమెంటుద్వారా కొంత కలపను కూడా ఇవ్వమని చెప్పడం జరిగింది. అన్ని విషయాలు ఆలోచించి ఎంతవరకు సహాయం చేయాలో అంతవరకు చేస్తాము.

(6) Fire accident in Chinadoddigalla Village of Nakkapalli Taluk, Visakhapatnam. 11.10 a.m.

శ్రీ ఎమ్. అదెయ్య (పాయకారావుపేట) :—అధ్యక్షా, ఫైర్ యాక్సిడెంట్ మా తాలూకాలో నక్కపల్లి పంచాయతి సమితిలో ఈ నెల 13వ తారీఖున జరగడం, 148 కుటుంబాలు ఏ విధమైన యోగ్యతా లేకుండా పూర్తిగా కాలిపోవడం జరిగింది. షుమారు 70 వేల రూపాయల ఆస్థి నష్టం జరిగింది. వారంతా సన్నకారు రైతాంగం. వెనుకబడిన వర్గాలవారు. గ్రామంలో ఫైర్ యాక్సిడెంట్ జరిగినప్పుడు 60 పర్సంట్ డామేజ్ అయితేతప్ప ఫుడ్ గ్రెయిన్స్ గాని, వస్త్రములు గాని ఇవ్వడానికి వీలులేదని చెప్పడం జరిగింది. 10 యిళ్ళు కాలిపోయినా, 20 యిళ్ళు కాలిపోయినా పర్సంటేజ్ అనే రూలు పెట్టకుండా ఏ మాత్రం కాలిపోయినప్పటికి గవర్నమెంట్ యిచ్చే ఫెసిలిటీస్ వారికి అందేటట్లు చేయాలి పర్సంటేజ్ ఫిక్స్ చేసినట్లయితే ఆ ఫెసిలిటీస్ వారు పొందలేకుండా ఉన్నారు. కలెక్టరుగారితో మాట్లాడినప్పుడు సర్టెన్ పర్సంటేజ్ కాలిపోతేతప్ప యివ్వడానికి వీలులేదని చెప్పారు. ఆ విధంగా 60 పర్సంట్ అని పెట్టకుండా ఎన్ని యిళ్ళు కాలిపోయినప్పటికీ గవర్నమెంట్ యిచ్చే ఫెసిలిటీస్ యివ్వాలని మనవి చేస్తున్నాను

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—13వ తారీఖున నాలుగున్నర గంటలకు అక్కడ అగ్ని ప్రమాదం జరిగింది. 148 యిండ్లు కాలిపోయినాయి. 150 రూపాయల చొప్పున దాదాపు 18,520 రూపాయలు పంచిపెట్టడం జరిగింది. తిరిగి యిళ్ళు కట్టుకోవడానికి వెదుళ్ళు కూడ సప్లయి చేస్తున్నారని చెప్పినారు. ఇంకా ఏదైనా సహాయం చేయడానికి ఈ నిబంధనలను తొలగించి సహాయము చేయమని చెపుతాను.

శ్రీ ఎమ్. అదెయ్య :—60 పర్సంట్ డామేజ్ అయితేనే గవర్నమెంట్ యిచ్చే ఫెసిలిటీస్ యిస్తామని అన్నారు. పర్సంటేజ్ అనే సిస్టమ్ లేకుండా ఎన్ని యిళ్ళు కాలిపోయినప్పటికి డబ్బు, బియ్యం మొదలైనవి ఏర్పాటు చేయండి.

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి :—బియ్యం మొదలైనవి యిచ్చే ఏర్పాటు లేదు. ఫిలాంత్రోఫిక్‌గా అక్కడ ఉండే కలక్టర్స్ ప్రక్కన ఉండేవారి సహాయం పొందుతున్నారు. వారు చెప్పిన అటువంటి నిబంధన వున్నదని నాకు తెలియదు. క్రొత్తగా సభ్యులు చెపుతున్నారు. యిళ్ళు కాలిపోయినవారికి 150 రూపాయలు యిచ్చి ఫారెస్టు డిపార్టుమెంట్ నుంచి వెదుళ్ళు యిచ్చే పరిస్థితి వున్నది.

శ్రీ ఎమ్. ఆదెయ్య :—రెవిన్యూ మంత్రిగారికి తెలియకుండా కలెక్టరుగారు మాట్లాడారంటే...

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి :—నేను యిప్పుడే విచారిస్తాను. ఈ రోజే ఏ నిబంధనలు అడ్డు వచ్చాయో వాటిని తొలగించి సహాయం చేస్తాను.

re: (7) Death of three persons due to Collapse of Railway over Bridge at Nidubrolu.

శ్రీ జి. నాగేశ్వరరావు (పొన్నూరు):—అధ్యక్షా, ఈ నెల 18వ తేదీ సాయంత్రం మూడు గంటలకు నిడుబ్రోలులో ఓవర్ బ్రిడ్జి స్లాబ్ వేసే టైమ్‌లో సెంటరింగ్ కూలి దాదాపు వెయ్యి మంది వర్కర్స్ పని చేస్తున్నారు—50, 60 మందికి వర్కర్స్‌కు గాయాలు తగలడం, ముగ్గురు చనిపోవడం జరిగింది. రోశయ్యగారు 19వ తేదీ వెళ్ళి ఎంక్వయిరి చేసి రిలీఫ్ యిస్తామని ప్రామిస్ చేసి వచ్చారు. వర్క్‌మెన్ కాంపెన్‌సేషన్ యాక్ట్ ప్రకారం ఎంత రావలసి ఉంటుందో అది అందేలాగా చూస్తామని అన్నారు. వర్క్‌మెన్ కాంపెన్‌సేషన్ యాక్ట్ క్రింద కనుక్కుంటే 6 వేల రూపాయలు చనిపోయిన వారికి ముట్టుతుంది అని విన్నాను. తిరుపతిలో ఘాట్ రోడ్ ప్రమాదంలో చనిపోయిన వారికి దేవస్థానం తరఫున గాని, ఆర్.టి.సి. తరఫున గాని రెండూ కలిపి 16 నుంచి 18 వేల రూపాయలవరకు యిస్తున్నారు. అదే రకమైన ప్రమాదం కనుక ఆరువేల రూపాయలు యిచ్చినట్లయితే వారిలో అసంతృప్తి ప్రబలిపోతుంది. చనిపోయిన వారికి కంపెన్‌సేషన్ పెంచమని, గాయాలు తగిలిన వారికి వర్క్‌మెన్ కంపెన్‌సేషన్ యాక్ట్ క్రిందనే కాకుండా చీఫ్ మినిస్టర్ ఫండ్ నుంచి గాని, ఇతరత్రా గాని ధన సహాయం చేసి ఆదుకోవలసిందిగా కోరుతున్నాను. యాక్సిడెంట్ ఎలా జరిగిందో ఎవరికీ తెలియడం లేదు. నేను కూడ ఆ ఏరియా విజిట్ చేసి ఉన్నాను. చనిపోయిన వారిని, హాస్పటల్‌లో ఉన్న వారిని, వారిబంధువులను, ఇంజనీర్స్‌ను, కాంట్రాక్టర్స్‌ను కలిసివస్తే వారు కూడ యిదమిద్ధంగా చెప్పలేకుండా ఉన్నారు. ఎక్కువ మంది అభిప్రాయం సెంటరింగ్ ఫాల్టు అని, 24 అంగుళాల ఎత్తున ఉండే స్లాబ్‌కు సెంటరింగ్ పెట్టేటప్పుడు దాని నిలబెట్టడానికి కావలసిన మెటీరియల్ ఏదైనా స్టాండర్డ్ స్పెసిఫికేషన్స్ ఆర్. అండ్. బి లో ఉన్నాయా? అవి ఫాలో అవుతున్నారా లేదా? ఇట్లాంటి యాక్సిడెంట్స్ ముందుముందు రాకుండా ఉండే దానికి స్టాండర్డ్స్ ప్రిస్క్రైబ్ చేయవలెనని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:—అధ్యక్షా, గుంటూరు జిల్లా పొన్నూరువద్ద రోడ్డు ఓవరు బ్రిడ్జి ఇంకా అప్రోచ్‌లకు సంబంధించిన ప్రధాన పనులను నిర్వహించటం జరుగుతున్నది. అందులో ఒక భాగంగా చేపట్టిన గుంటూరు వైపునగల అప్రోచ్‌కు సంబంధించి తుంగభద్ర డ్రెయినుమీద వంతెన నిర్మాణం అవుతున్నది. ఈ పని జరుగుతున్న సందర్భంగా ప్రమాదం 18-3-80 తేదీన వాటిల్లింది. ఈ వంతెన పని 1979, మార్చి నెలలో మొదలై, చురుకుగా కొనసాగుతున్నది. దానికి ఒక్కొక్కటి ఎనిమిది మీటర్ల ఎడంలో ఎనిమిది స్పాన్లు ఉంటాయి. పునాదుల పని పూర్తయి, స్థంభాల నిర్మాణం పూర్తి అయింది. గుంటూరు వైపునగల మొదటి స్పానుకు సంబంధించిన సెంటరింగు ఏర్పాటు జరిగింది. 18-3-1980 తేదీన డెక్ స్లాబుకు కాంక్రీటు వేసే పని చేపట్టబడింది. ఆరోజున సుమారు ఉదయం 9-30 గంటలప్పుడు కాంక్రీటు పని మొదలైంది. కూలీలంతా ఈ పనిలో నిమగ్నమై ఉన్న సమయంలో అంటే మధ్యాహ్నం 3-15 గంటలకు సెంటరింగు విడిపోయింది. దానిమీద పనిచేస్తున్న వారంతా అంతవరకు వేసిన కాంక్రీటుతో సహా క్రింద పడిపోయారు. శాఖకు చెందినవారు కాంట్రాక్టు ఇలాకా మనుషులు, స్థానికులు వెంటనే వారిని కాపాడటానికి పూనుకున్నారు. గాయపడినవారిని పొన్నూరు, నిడుబ్రోలు, గుంటూరులో వున్న వివిధ ఆసుపత్రులలో చేర్చారు. ప్రమాదం తాలూకు శవాలను, పోలీసులు పొన్నూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చారు. ఈ సందర్భంలో ఒక ముఖ్య విషయం పేర్కొనవలసి ఉంది. ఏమంటే ప్రమాదం జరిగిన సంగతి తెలిసిన వెంటనే 18-3-1980 తేదీ సాయంత్రం జిల్లా కలెక్టరు, గుంటూరునుండి ఒక వైద్య బృందాన్ని, అగ్నిమాపక దళాన్ని ప్రమాదస్థలానికి తరలించారు. పొన్నూరులో జరిగిన వైద్య సహాయక చర్యలను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. గాయపడిన అనేకమందిని పొన్నూరు సైనిక ఆసుపత్రిలో చేర్చారు. కెప్టెన్ జార్జి స్కాట్, అతని అనుయాయులు అక్కడికక్కడే తగిన వైద్య సహాయాన్ని అందించి, ఎంతో ఓర్పుతో వారందరికి సేవచేశారు.

19-3-1980 తేదీన జరిగిన తనిఖీవల్ల ఇద్దరు మొగవాళ్లు, ఒక అమ్మాయి చనిపోయినట్లు, 56 మందికి రకరకాల గాయాలు తగిలినట్లు తెలియవచ్చింది. డెక్ పై భాగంలో జరుగుతున్న పనిని పర్యవేక్షిస్తున్న ఒక అసిస్టెంటు ఇంజనీరు, జూనియరు ఇంజనీర్లు కూడా పడిపోయారు. వారికి కూడా కొద్దిపాటి గాయాలు తగిలినాయి. 18-3-1980 తేదీ సాయంత్రం 5 గంటలు తరువాత చీఫ్ ఇంజనీరు గుంటూరులోని సూపరింటెండింగు ఇంజనీరు ద్వారా ఈ ప్రమాదం

సంగతి తెలుసుకొన్నారు. ఆయన 19–8–1980 తేదీ ఉదయం పొన్నూరు వెళ్ళి ఆ వంతెనను తనిఖీచేసి, పని వైనం గురించిన వివరాలను సేకరించారు. వంతెన పని అయినంతవరకు పాడవటంగాని, కూలిపోవటంగాని జరగలేదని కాగా సపోర్టులు పడిపోవడంవల్ల 18–8–1930 తేదీన జరుగుతున్న కాంక్రీటు పని యావత్తు కూలిపోయిందని ఆయన తెలియజేశారు.

ఈ ప్రమాదం సంభవించినట్లు సమాచారం అందిన వెంటనే శాసనసభలో నేను ప్రాథమిక వివరణ ఒకటి ఇచ్చాను. 19—8—1980 తేదీ మధ్యాహ్నం ప్రమాద స్థలాన్ని సందర్శించి, ఈ విషయంలో వెంటనే మెజిస్ట్రీరియల్ విచారణ జరిపించవలసిందని గుంటూరు కలెక్టరును ఆదేశించటం జరిగింది. పొన్నూరు, నిడుబ్రోలు, గుంటూరు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ప్రతి ఒక్కరిని పరామర్శించి, వారిపట్ల ప్రగాఢ విచారాన్ని వెలిబుచ్చాను.

ఆసుపత్రిలో అడ్మిటు అయి పెద్దపెద్ద గాయాలు తగిలిన వారిలో ఒక్కొక్కరికి అయిదేసి వందలు, తేలికపాటి గాయాలు తగిలిన వారిలో ఒక్కొక్కరికి రెండు వందల యాభై ఎక్స్ గ్రేషియా మొత్తం మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. చనిపోయిన వారి కుటుంబాలకు వెయ్యి రూపాయల వంతున ఇది వరకే చెల్లించడం జరిగింది. ఇది కాకుండా గౌరవసభ్యులు శ్రీ నాగేశ్వరరావు గారు తిరుపతి ఘాట్ రోడ్ ప్రమాదంలో రు. 16 వేలు వచ్చినదని, ఆ మేరకు యివ్వాలని చెప్పారు. చనిపోవడం జరిగింది గాని ఆ సంఘటన వేరు. ఈ సంఘటన వేరు. రోడ్ రవాణా బస్సులో ప్రయాణం సాగిస్తున్న సందర్భంలో ఆ బస్సు ప్రమాదానికి గురై చనిపోవడం జరిగింది. దానికి చెల్లించే కంపెన్సేషన్ విధానం వేరు. ఈ పని ప్రభుత్వం నిర్వహించే పని కాదు. గవర్నమెంట్ వర్కును కాంట్రాక్టర్స్ తీసుకొని కాంట్రాక్టర్స్ నియమించి పని చేస్తున్నప్పుడు దురదృష్టశాత్తు ఈ సంఘటన జరిగింది కాబట్టి ఉన్నటువంటి చట్టం ప్రకారం వర్క్‌మెన్ కంపెన్సేషన్ యాక్టు ప్రకారంగా యిప్పించాలి. అంతే కాకుండా ప్రభుత్వం వెంటనే సానుభూతితో సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు యివ్వడం జరిగింది. వర్క్‌మెన్ కంపెన్సేషన్ యాక్టు ప్రకారం యిప్పించే చర్యలు తీసుకోవడం జరిగింది. 500, 250 రూపాయలు యివ్వాలి అని ప్రభుత్వం దగ్గర నుండి అందగలిగిన సహాయం అని మనవి చేస్తున్నాను.

re: (8) Sanction of second sluice to pattern Channel of Parudhi Anicut.

శ్రీ వి. వి. రామారావు (తెర్లాం) :—పాత్తేరు కాలువ పైన ఒక స్లూయిస్ పెట్టినారు. ఒక స్లూయిస్ వల్ల 4,520 ఎకరాలు సాగుకావలసి వున్నది. టెయిల్ ఎండ్‌లో చాలవరకు క్రిందటి సంవత్సరం పంటలు పోయినాయి. రెండవ స్లూయిస్ ఆవశ్యకత వున్నదని తమ ద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ జి. శ్రీరాములు నాయుడు :— అధ్యక్షా, బొబ్బిలి తాలూకాలో వేదవతి నదికి కుడి, ఎడమ వైపుల రెండు ప్రధాన కాలువలు ఉన్నాయి. ఈ ఓపెన్ హెడ్ కాల్వలకు వాత్తేరు కాలువ, పెంట కాలువ అని పేర్లు. పార అనే ఊరు వద్ద పక్కా ఆనకట్ట 1965 సంవత్సరంలో రూ. 39.52 లక్షల వ్యయంతో నిర్మాణం చేయబడింది. వాత్తేరు కాలువ, 8′ × 3′ 6″ ల సెక్షనుతో 60 క్యూసెక్కుల నీరు విడుదల చేయడానికి రూపొందించబడింది. ఈ కాలువ, 3345 ఎకరాల స్థిరీకరించిన ఆయకట్టుకు నీరు సరఫరా చేయడానికి ఉద్దేశించ బడింది. పెంట కాలువ, 8′ × 4′ ల సెక్షనుతో 78 క్యూసెక్కుల నీరు విడుదల చేయడానికి రూపొందించబడింది. ఈ కాలువ 5223 ఎకరాల స్థిరీకరించిన ఆయకట్టుకు నీరు సరఫరా చేయటానికి ఉద్దేశించబడింది. వాత్తేరు కాలువకు, 117 క్యూసెక్కులు విడుదల చేసే సామర్థ్యంగల 6′ × 3′ 3″ ల పరిమాణపు తూము వున్నది. పెంట కాలువ ప్రధాన తూముకు రెండు చిన్న తూములు ఏర్పాటు చేయబడ్డాయి. నీటి పరిమాణం 6′ × 3′ 3″ లు. ఒక అడుగు మళ్ళింపు స్థానంతో వున్న వీటి నీరు విడుదల చేసే సామర్థ్యం 234 క్యూసెక్కులు.

వాత్తేరు కాలువను, దాని విడుదల సామర్థ్యాన్ని పెంచే నిమిత్తం శ్రీకాకుళంలోని సూపరింటెండెంటు ఇంజనీరుగారు రూ. 8 లక్షల వ్యయంతో రీమోడలు చేశారు.

8-3-1980 తేదీన విశాఖపట్నంలోని నీటి పారుదల విభాగం సూపరింటెండింగు ఇంజనీరు ఈ పథకాన్ని తనిఖీ చేశారు. రీ మోడలింగు ఫలితంగా, పారుదల అవకాశాన్ని కోల్పోగల వ్యయబద్ధమైన రిజిస్టర్డు ఆయకట్టుకు సరఫరాలు ఏర్పాటు చేసే నిమిత్తం, పథకాన్ని పరిశీలించి, రెగ్యులేటర్లు నిర్మించడం ద్వారా గాని ఎగువస్థాయి కాలువ త్రవ్వడం ద్వారా గాని నివారణ చర్యలు తీసుకోవల సిందని ఆయన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును ఆదేశించారు.

1979-80 సంవత్సరంలో, వాత్తేరు కాలువ క్రింద దాదాపు వేయి ఎకరాలలో పంటలు విఫలమయ్యాయని, సావధాన తీర్మానంలో పేర్కొనడం జరిగింది. వాత్తేరు కాలువకు 2వ తూము ఏర్పాటు చేయాలని అభ్యర్థన చేయడం

కూడ జరిగింది. పైన వివరించినట్లుగా ప్రధాన తూములు రెంటికీ ఏర్పాటు చేసిన చిన్న తూము పరిమాణము ఆయాకాలువలకు రూపొందించబడిన సామర్థ్యం లేకుంటే చాల ఎక్కువ. 1979-80 అనావృష్టి సంవత్సరం ఆ అనావృష్టి ప్రభావం ఈ కాలువ దిగువ భూములపై పడి ఉండవచ్చు. అయినప్పటికీ, ఆయాకాలువల క్రింద ఇపుడున్న రిజిష్టర్డు ఆయకట్టు తీరభూమి హక్కులను పరిశీలనలోకి తీసుకుంటూ రెవిన్యూ శాఖతో సంప్రదించి ఈ పథకం క్రింద స్థిరీకరించబడిన ఆయకట్టు విషయం క్షుణ్ణంగా పరిశీలించబడదు. కాలువ విధానానికి తూములకు అవసరమైన మరమ్మత్తులు చేపట్టేందుకు పైన వివరించినట్లుగా అవసరమని కనుగొనబడే తగు చర్యలు తీసుకోబడగలవు.

## Condolence motion

### re : On the demise of S riTeegala Saiyanarayana, Ex-M.L.A.

11-20 a.m. డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:—అధ్యక్షా, మన శాసనసభలో 1967-72 వరకు సభ్యుడిగా వుండి, రాష్ట్ర రాజకీయాలలో ప్రముఖ పాత్ర వహించి, వెనకటి హైదరాబాద్ స్వాతంత్ర్య ఉద్యమంలో కూడా పాల్గొని, అనేక త్యాగాలు చేసి కమ్యూనిస్టుపార్టీలో ప్రముఖపాత్రవహించిన తీగెల సత్యనారాయణ గారు అకాల మరణానికి సంతాపం తెలియస్తూ నేను మీ అనుమతితో ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నాను.

I move : " That this House places on record its deep sense of sorrow at the demise of Sri Teegala Styanarayana a former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deeps sense of sympathy to the members of the bereaved family. "

Mr. Speaker :—Motion moved.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:-అధ్యక్షా, వీరు వరంగల్లు జిల్లా మహబూబాబాద్ తాలూకాకు సంబంధించిన ఒక ముఖ్యమైన నాయకుడు. విద్యార్థిదశలో, లా కాలేజీలో చదివే సందర్భంలోనే కమ్యూనిస్టు సిద్ధాంతాలతో ఆకర్షించబడి, చాలా పట్టుదలతో పని చేసిన ఒక నాయకుడుగా ఈ రాష్ట్రానికి చిరపరిచితుడు, ఆయన పార్టీలో ప్రముఖ బాధ్యత కూడా వహించి, ఎంతో, పట్టుదలతో స్థానికంగా వుండే ప్రజలకు ఆయన సిద్ధాంతం ప్రకారం సేవచెయ్యడానికి ఎంతో కృషి చేసిన వారిలో ఒకరు. వారి అకాల మరణం వలన మనకు ఎంతో నష్టం వాటిల్లినదని భావిస్తూ నేను ఈ తీర్మానాన్ని ఆమోదించవలసినదిగా అందరిని కోరుతూ ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—అధ్యక్షా, తీగెల సత్యనారాయణగారు ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడేగాకుండా, స్వాతంత్ర్యయోధుడిగా కూడ సేవ చేశారు. వారు యీ సభలో సభ్యుడిగా వుండి, ఇక్కడ కూడ కంట్రిబ్యూట్ చేశారు. వారి మృతిపట్ల మా పార్టీ తరపున ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న :—అధ్యక్షా, సభానాయకులు ప్రవేశపెట్టిన యీ తీర్మానాన్ని బలపరుస్తున్నాను. తీగెల సత్యనారాయణగారితో నాకు సన్నిహితమైన పరిచయం లేదు. 1967–72 మధ్య వారితోబాటు సోదరసభ్యుడిగా శాసన సభలో వుండే అవకాశం నాకు కలిగినది. వారు ఒక సిద్ధాంతానికి కట్టుబడి, ప్రజాసేవా రంగములో ఒక ఆదర్శాన్ని పెట్టుకుని పనిచేశారు. నీతి నిజాయితీలు గలిగిన కార్యకర్తలలో ఒకరని నేను వారికి నా జోహార్లు అందజేస్తూ, మా పార్టీ తరఫున వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. సుందరయ్య :—అధ్యక్షా, కామ్రేడ్ తీగెల సత్యనారాయణ అకాలమరణానికి సంతాపాన్ని తెలియజేసే తీర్మానాన్ని సభానాయకుడు, ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించారు. వారు చెప్పినట్లుగా, 1945–46లోనే, విద్యార్థిగా ఉన్నప్పుడే, ఆంధ్రమహాసభ యొక్క ప్రభావం క్రింద, కమ్యూనిస్టుపార్టీ ప్రభావం క్రింద—కమ్యూనిస్టు పార్టీలో జేరి, నైజాముకు వ్యతిరేకంగా, భూస్వాములకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటములో ఆయన రహస్యంగా పని చేయవలసివచ్చింది. ఆ సందర్భంలోనే, మానుకోట ప్రాంతంలో నైజాం రజాకార్లతో పోరాడే సమయంలో తీవ్రంగా గాయపడ్డారు. అయినా ధైర్యంగా అక్కడ నుంచి బయటపడి మద్రాసుకు వెళ్ళి రహస్యంగా చికిత్సపొంది, ఇంకా కొంత కాలం విశ్రాంతి తీసుకోమన్నా, ప్రమాదానికి గురవుతారని అన్నా, లేదని కార్యకర్తలతో తిరిగి పోరాటంలో పాల్గొనడానికి వచ్చేశారు. మానుకోట తాలూకాలో ఆనాడు, యీనాడు కూడా అక్కడవున్న భూస్వాములకు వ్యతిరేకంగా, వేలకొలది ఎకరాలున్న భూస్వాములతో, రజాకార్లతో పోరాడిన యోధుడు. హైదరాబాద్ సంస్థానాన్ని విలీనం చేసి ఆంధ్రప్రదేశ్ ఏర్పడాలని, భాషాప్రయుక్త రాష్ట్రాలకొరకు ముందు వుండి పోరాడిన వ్యక్తి. శాసనసభలో కూడ వుండి ప్రజాసమస్యల పరిష్కారం కొరకు ఎంతో కృషి చేసినవారు. భూస్వాములు మీదపడితే ఆత్మరక్షణ చేసుకోవడానికి ఆయుధాలు పట్టుకోవడం అవసరమని—అది ఎవరివైపు నుంచి వచ్చినాసరే—అందులో తప్పులేదన్నప్పుడు, అప్పుడు వారిని వ్యతిరేకించే నూకల రామచంద్రారెడ్డిగారు కూడా దానిని అంగీకరించారు. మా కమ్యూనిస్టు ఉద్యమంలో చీలికలు వచ్చిన తరువాత ఆయన సి. పి. ఐ. లో ఉంటూ పనిచేస్తూ వచ్చారు. నాలుగైదు సంవత్సరాలుగా వారి ఆరోగ్యం బాగాలేదు. క్రమక్రమంగా రాజకీయాల్లో యాక్టివ్‌గా పని చేయడానికి లేకుండా పోయింది. ఈ మధ్య చనిపోవడం చాలా దురదృష్టకరమైన విషయం. ఇదివరకు ఎన్ని భేదాభిప్రాయాలున్నప్పటికి ఆంధ్రప్రదేశ్ కోసం నైజాం నిరంకుశపాలనకు వ్యతిరేకంగా పనిచేసి తన జీవితం అంతా ఈ ఉద్యమంలోను పేదలకు భూములు ఇప్పించాలనే ఉద్యమంలోను పనిచేసిన కామ్రేడ్ తీగెల సత్యనారాయణకు మార్క్సిస్టుపార్టీ తరఫున జోహార్లు అర్పిస్తూ సభానాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, కీర్తిశేషులు కామ్రేడ్ తీగెల
11-30 a.m. సత్యనారాయణగారు, ఇంతవరకు గౌరవ సభ్యులు సుందరయ్యగారు సెలవిచ్చినట్లు తెలంగాణా పోరాటం సృష్టించి పైకి అందించిన ప్రముఖ నాయకులలో ముఖ్యులు. 1944లో నేను వారికంటె రెండు మూడు సంవత్సరాలు జూనియరుగా ఉన్నాను. వారు 1944-45లో ఎల్ఎల్బి పాసై విద్యార్థి దశనుండి రైతాంగ పోరాటంలో దిగి నైజాం నిశంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన మహా ఉద్యమంలో భాగస్వాములై ప్రత్యక్షంగా ప్రజలను సమీకరించి నైజాం దౌర్జన్యం, భూస్వాముల దౌర్జన్యం ఎదిరించిన మొనగాళ్ళలో ఒకరు. అదే పోరాటంలో గుండు తగిలి గాయమైన తరువాత రహస్యంగా ఉండి చాలాకాలమైన తరువాత అరెస్టు అయి అనేక కేసులు తనపై వచ్చినప్పటికి అన్నిటిని ఎదిరించి 1952లో సాయుధ పోరాటం విరమించిన తరువాత నిర్విరామంగా వరంగల్లు జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి రైతు కూలీ ఉద్యమ నిర్మాణానికి త్యాగ నిరతితో పూనుకుని నిర్వహించిన నాయకులు. అనేక కష్టాలు వచ్చాయి. పెద్ద కుటుంబం, ఆస్తి లేదు. తను మొదలే సాక్రిఫైస్ చేసి ఎడ్వకేటుగా ప్రాక్టీసు చేయలేదు. పార్టీ ఇచ్చిన కొద్దిపాటి వేజెస్‌పై ఆధారపడుతూ అంత కుటుంబాన్ని పోషించుకుంటూ రాజకీయమైన బాధ్యతను నిర్వహిస్తూ నిన్నటివరకు మొన్నటివరకు ఆరోగ్యం క్షీణించినప్పటికి మసులుతూ వచ్చారు. వారి ఆరోగ్యాన్ని కాపాడడానికి ఎంత ఖర్చు అయినా పెట్టి ప్రయత్నాలు చేసినప్పటికి మేము ఆయన ప్రాణాలను దక్కించుకోలేకపోయాం. చాలా బాధ పడ్డారు. ఆయన చరిత్ర ఒక దేదీప్యమానమైన త్యాగమూర్తి చరిత్ర. తెలంగాణా యువతరాన్ని ఉత్తేజపరచడమే కాదు, యావత్తు యువతరంలోను ఆయనపేరు చిరస్థాయిగా ఉంటుందని నమ్ముతున్నాను. ఆయన మరణానికి భారత కమ్యూనిస్టు పార్టీతరపున ప్రగాఢసంతాపం తెలియచేస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :—అధ్యక్షా, నేను 1947 నుంచి చివర వరకు వారితో కలిసి పని చేసినవాణ్ణి. కామ్రేడ్ తీగెల సత్యనారాయణగారి గురించి సుందరయ్యగారు రాజేశ్వరరావుగారు చాలా వివరాలు చెప్పారు. 1944 లోనే ఉస్మానియా యూనివర్శిటీలో ఎల్ఎల్బి విద్యార్థిగా ఉంటూ మార్క్సిజంలోనికి ఆకర్షింపబడ్డారు. అనేకమైన వీరోచితమైన పోరాటాలు నిర్వహించారు. ఆదర్శమైన కమ్యూనిస్టుగా జీవితాన్ని గడిపారు. ఏ విధమైన అధైర్యతకాని నిస్పృహకాని లేకుండా పార్టీ కార్యక్రమాల్లో ప్రజలకు ఉత్సాహాన్ని ఇస్తూ మార్క్సిజం-లెనినిజం నిర్వచనం ప్రకారం ఉద్యమాలను తగిన పద్ధతులలో రూపొందించి నడపడంలో చాలా అనుభవం కలిగినవారు. ఉమ్మడి పార్టీగా ఉన్నప్పుడు వారు చాలాకాలం వరంగల్లు జిల్లా పార్టీ కార్యదర్శిగా పని చేసారు. తరువాత పార్టీలో చీలికలు వచ్చినప్పుడు వారు సిపిఐలో ఉన్నప్పటికి ఎట్టి భేదభావం లేకుండా కష్టజీవుల ప్రజాస్వామ్యానికి చెందిన కమ్యూనిస్టులందరూ ఒకటే అనే భావం కలిగినవారు. నాకు కత్తిపోటు సంఘటన జరగడానికి వారంరోజులు ముందుగా నేను

వారి ఇంటికి వెళ్ళి చాలాసేపు మాట్లాడాను. అదే కడసారి చూపు అయిపోయింది. వారు లేని లోటు కేవలం వరంగల్లు జిల్లాకే కాదు, మొత్తం రాష్ట్రంలోని శ్రామిక ప్రజల ఉద్యమానికి తీరనిలోటు అని చెబుతున్నాను. సభానాయకులు ప్రవేశపెట్టిన తీర్మానానికి ఆమోదం తెలుపుతూ వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—శ్రీ తీగెల సత్యనారాయణగారితో నాకు పరిచయం లేకపోయినప్పటికి ముఖ్యమంత్రి గారు సుందరయ్య గారు చెప్పిన సెంటిమెంట్సుతో ఏకీభవిస్తున్నాను. అటువంటి ప్రముఖ నాయకులు పోవడం దురదృష్టకరమైన విషయం. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబానికి సభ వారి తరఫున సానుభూతి పంపుతున్నాను. ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదిస్తారని భావిస్తూ వారి ఆత్మశాంతికి అందరం కలిసి రెండు నిముషాలు మౌనంగా నిలబడాలని ప్రార్థిస్తున్నాను.

Mr. Speaker :—Now the question is :

"This House places on record its deep sence of sorrow at the demire of Sri Teegala Satyanarayana, a former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sen)e of sympathy to the members of the ber.aved family."

The motion was adopted nem con all Members standing.

Calling Attention to Matters of Urgent Public Importance;
re; (1) Law and order Situation in Warangal District

డా. ఎం. చెన్నారెడ్డి :—గిజుగొండ పోలీసు స్టేషను క్రింది ఎలకుర్తి హవేలి గ్రామానికి చెందిన చల్లా జనార్ధనరెడ్డి కుమారుడు చల్లా తిరుపతి రెడ్డి 10–3–1980 తేదీ రాత్రి సుమారు 7-00 గంటలప్పుడు నర్సంపేట నుండి బస్సులో తిరిగి వస్తున్నాడు. తిమ్మంపేట, ఎలకుర్తి గ్రామాలకు చెందిన కుమారి శకుంతల గణపతి మరో ఎనిమిది మంది మార్క్సిస్టులు లక్నేపల్లి బస్సు స్టాపువద్ద అతనిని బస్సులో నుండి బలవంతంగా దించారు. అతనిని తిమ్మంపేట గ్రామానికి ఎత్తుకొనిపోయి అక్రమంగా ఒక ఇంట్లో నిర్బంధించారు. నర్సంపేట తాలూకా సి.పి.ఎం ఆఫీసు కార్యదర్శి అయిన శ్రీ సరంపల్లి మల్లారెడ్డి సలహా మేరకు నిందితులు, తిరుపతిరెడ్డిని చంపే ఉద్దేశంతో అతని గొంతు నులిమి, చనిపోయి వుంటాడని భావించి, అతనిని పక్కనవున్న పొలాల్లోనికి మోసుకొని వెళ్ళారు. నిందితులు అతనిని పూడ్చిపెట్టడానికి గుంట త్రవ్వుతూ ఆ పనిలోవుండగా తిరుపతి రెడ్డికి స్పృహ వచ్చింది. అది రాత్రి సమయం అయినందున వారి కబంధ హస్తాల నుండి తప్పించుకోగలిగాడు. 11–3–80 తేదిన అతను ఫిర్యాదు చేసిన మీదట నర్సంపేట పోలీసు స్టేషనులో ఐ.పి.సి. 147, 365, 323, 307 సెక్షన్ల క్రింద 28/80 నెంబరు నేరం కేసు నమోదు చేయబడింది దర్యాప్తు జరుగుతున్నది అతను ఎం.జి.ఎం ఆసుపత్రిలో ఇన్‌పేషంటుగా చికిత్స పొందుతున్నాడు నిందితు లందరూ మార్క్సిస్టులు. వారు పరారిలో ఉన్నారు. వారినిపట్టుకోవడానికి ప్రత్యేక

బృందాన్ని పంపించడం జరిగింది. దర్యాప్తు పూర్తిగావించబడుతున్నది. త్వరలో ఛార్జిషీటు దాఖలు చేయబడుతుంది. దీనికి ముందు సి.పి.ఎం.కు చెందిన పి. చంద్రా రెడ్డి మరో 15 మంది వ్యక్తులు కలసి ఎలకుర్తి గ్రామానికి చెందిన ఇదే తిరుపతి రెడ్డిని మరో ముగ్గురిని 15-1-80 తేదీన ఎత్తుకొనిపోయి నర్సంపేట తాలూకా చాపలబండ గ్రామంలో శ్రీ డి. ఎదుళ్ళ నరసయ్య, నరసింహారెడ్డి గారల ఇండ్లలో రెండు రోజులపాటు అక్రమంగా నిర్బంధించి హింసించారు. విశ్వసనీయమైన సమాచారం అందగానే పోలీసులు ఆ గ్రామంపై దాడిచేసి వారిని రక్షించి వారి ప్రాణాలను కాపాడారు. అక్కడికక్కడే అయిదుగురు వ్యక్తులను అరెస్టు చేశారు దీనికి సంబంధించి నర్సంపేట పోలీసు స్టేషనులో 15/80 నెంబరు నేరం నమోదైంది. శ్రీ తిరుపతిరెడ్డి ఇందిరా కాంగ్రెసు సానుభూతిపరుడు. 15-1-80 తేదీన ఎలకుర్తి గ్రామానికి చెందిన సి.పి.ఎం. కార్యకర్త బోయిన సమ్మయ్య హత్యలో ఇతనికి పాత్ర ఉన్నదని మార్క్సిస్టులకు గట్టి అనుమానం ఉన్నది.

శాల్పల్ గ్రామ నివాసి దేవులపల్లి నరయ్య ఉరఫ్ దేవయ్య (ఇందిరా కాంగ్రెసు) 14-3-1980 తేదీన ఉదయం సుమారు 11-30 గంటలప్పుడు మహబూబాబాదులోని తన ఎరువుల దుకాణంలో కూర్చొని ఉండగా నాటు రివాల్వార్‌తో అతనిపై కాల్పులు జరిపారు. పాంట్లు, చొక్కాలు ధరించిన 22 నుండి 25 ఎండ్ల వయస్సుగల ముగ్గురు వ్యక్తులు ఎరువుల దుకాణానికి వెళ్ళి వారిలో ఒకరు రివాల్వార్‌తో నాలుగు సార్లు కాల్పులు జరిపాడు. మిగతా ఇద్దరు నిందితులు అతనిపై రెండు కత్తులు విసిరారు. ఒకడు అతనికి దగ్గరగావున్న మేజా బల్లపై ఒకనాటు బాంబును కూడా వేశాడు. ఆ ముగ్గురు దుండగులు నేరం జరిగిన ప్రదేశాన్నుండి వెంటనే అదృశ్యులైనారు ఈ సంఘటన జరిగినపుడు సుభష్ అనే పేరుగల దేవయ్య యొక్క అక్కౌంటెంటు దుకాణంలోనే ఉన్నాడు. నేరం జరిగిన స్థలం అనేక దుకాణాలతో, జన సమ్మర్థంతో, రద్దీగా ఉన్నప్పటికీ ప్రజలు వారిని తరిమి పట్టుకోడానికి ఎట్టి ప్రయత్నం చేయలేదు. గాయపడిన దేవయ్యను ప్రథమ చికిత్సచేసి అతనిని వెంటనే చికిత్స నిమిత్తం ఎం. జి. ఎం. ఆసుపత్రికి తరలించారు. అదే రాత్రి సుమారు 11.00 గంటలకు గాయాలవల్ల అతను మరణించాడు. మహబూబాబాదు పోలీసు స్టేషనులో ఐ. పి. సి. 302: ఎస్. ఇ. ఎస్. చట్టంలోని 25 (ఎ), 27 ఎ సెక్షన్ల క్రింద 26/80 నెంబరు నేరంగా కేసు నమోదు చేయబడి దర్యాప్తు జరుగుతున్నది. ఈ నేరానికి ఉగ్రవాదులు బాధ్యులని ఇప్పటివరకు జరిపిన దర్యాప్తులో తేలింది. ఇందులో మార్క్సిస్టుల హస్తం ఉన్నదని, ఇవటీలి మధ్యంతర ఎన్నికల్లో ఇందిరా కాంగ్రెసు విజయాన్ని పురస్కరించుకొని కుట్రతో ఈ నేరం చేశారని ఫిర్యాదు చేయబడింది. దర్యాప్తు కట్టుదిట్టంగా చురుగ్గా సాగుతున్నది. లభించిన కచ్చితమైన ఆధారాలు పరిశీలించబడుతున్నాయి. కొన్నేళ్లుగా ఉగ్రవాదులకు చెందిన "లిన్ పియావో అనుకూల", "సిటసి" వర్గాలు దేవయ్యను హతమార్చాలని చూస్తున్నాయి. గడచిన పెక్కు సంవత్సరాలుగా అతని రక్షణకై అతని గ్రామం శాల్పల్‌లో ఒక

సాయుధ దళం కూడా ఉంచబడింది. ఉప్పెరపల్లి గ్రామ సర్పంచి శ్రీ చింతకింద వీరమల్లు (ఇందిరా కాంగ్రెసు) 18-3-1980 తేదీన ఉదయం సుమారు 8-15 గంటలప్పుడు, వేసవినాటు పై సర్వీసు బస్సులో ఉప్పెరపల్లి నుండి వరంగల్లు వస్తుండగా, మెండారి గ్రామం దగ్గర చంపబడ్డాడు. దారిలో ఇద్దరు వ్యక్తులు బస్సులోకి ఎక్కారు. నేరం జరిగిన స్థలం వద్ద వేచియున్న సుమారు 20, 25 మంది వ్యక్తులు వెళ్ళుతున్న బస్సును ఆపారు. డ్రైవరు బస్సును ఆపడానికై నిందితులు రోడ్డు మీద ఒక బాంబును కూడా వేల్చారు. సి. పి.ఎం. తాలూకా కార్యదర్శి సోమా రాజన్న. వరంగల్లు జిల్లా మార్క్సిస్టు పార్టీ తాత్కాలిక కార్యదర్శి కళ్లెపు వెంకటయ్య, నర్సంపేట సి. పి. ఎం. ఆఫీసు కార్యదర్శి నర్సంపల్లి మల్లారెడ్డి. మరో ఆరుగురు బస్సులోకి ఎక్కి చింత కింద వీరమల్లు పైబడి అతన్ని పొడిచి చంపారని ఆరోపించబడింది. గీజుగొండ పోలీసు స్టేషనులో ఐ.ఇ. చట్టంలోని 6వ సెక్షనుతోబాటు ఐ.పి.సి. 147,148,149, 341, 302, 324 సెక్షన్ల క్రింద 25/80 నెంబరు నేరంగా కేసు నమోదు చేయబడి దర్యాప్తు జరుగుతున్నది. ఈ నేరం జరిగినప్పటి నుండి దుండగులందరు పరారీలో ఉన్నారు. హతుడు వీరమల్లు నర్సంపేట తాలూకాలో చురుకైన ఇందిరా కాంగ్రెసు కార్యకర్త. నర్సంపేటలో 25-12-1978 తేదీన మార్క్సిస్టులు అతనిపై దౌర్జన్యం జరిపారు. కాని అతను తప్పించుకొన్నాడు. 1967 లో మార్క్సిస్టులు ఉప్పెరపల్లి గ్రామంలోని అతని ఇంటిపై దాడి చేశారు. అతను తప్పించుకొన్నప్పటికి అతని అనుచరులు ఇద్దరిని చంపారు. ఈ రెండు హత్యలే కాకుండా మార్క్సిస్టులు ఆ గ్రామంలో ఐదు ఇంటి దోపిడీలు కూడా చేశారు. 25-12-1978 తేదీన అతనిపై దౌర్జన్యం జరిపినప్పటినుండి మార్క్సిస్టులకు భయపడి అతను వరంగల్లులోనే నివసిస్తున్నాడు. ఇటీవల నర్సంపేటలో 5-3-1980 తేదీన శాంతి సంఘం ఏర్పడినందువల్ల వీరమల్లు తన ప్రాణానికి ముప్పులేదని నమ్మి ఉగాది పండుగకు ఉప్పెరపల్లిలోని తన ఇంటికి వెళ్ళి తిరిగి వస్తుండగా బస్సులో అతను చంపబడ్డాడు. మార్క్సిస్టులు గత 13, 14 సంవత్సరాలుగా హతునిమీద కన్నువేసి యున్నారు. మహబూబాబాదులో 14-8-1979 తేదీన శాసన సభ్యులు శ్రీ ఎం. ఓంకార్ పై జరిగిన హత్యా ప్రయత్నానికి సంబంధించిన కేసులో అతన్ని, అతని సోదరుడు అశోక్‌ను, దాసరి ప్రతాపరెడ్డి అనే మరో వ్యక్తిని 3-10-1979 తేదీన అరెస్టు చేశారు. దాసరి ప్రతాపరెడ్డి సోదరుడు దాసరి నరసింహారెడ్డి ఇందిరా కాంగ్రెసుకు చెందిన మరో కార్యకర్త. నరసింహారెడ్డి కమ్మెపల్లి గ్రామ సర్పంచిగా ఉండేవాడు 1979 జనవరిలో నర్సంపేటలో శాంతి సంఘం ఏర్పడిన పిదప 24-2-1979 తేదీన మార్క్సిస్టులు ఇతన్ని చంపారు. ఈ రెండు సంఘటనలు అనగా ఎలకుర్తి హవేలికి చెందిన సిహెచ్. తిరుపతి రెడ్డిపై హత్యా ప్రయత్నం, చింతకింది వీరమల్లు హత్య మార్క్సిస్టు కార్యకర్తలు ముందుగా వేసుకొన్న ప్లాను ప్రకారం జరిపిన దాడులు.

పై మూడు కేసుల్లో దర్యాప్తు చురుగ్గా సాగుతున్నది.

(Mr. Deputy Speaker in the Chair).

11-40 a. m. శ్రీ సి. సుందరయ్య :—అధ్యక్షా, కాల్ అటెన్షన్ వచ్చింది. ముఖ్యమంత్రి గారు వారికి వచ్చిన పోలీసు రిపోర్టును చదివారనుకోండి. కొన్ని వాస్తవాలు వున్నవి. దానికి వెనుక వున్న రాజకీయ ఉద్దేశాలలోకి వెళ్ళి మరొకసారి ముఖ్యమంత్రిగారి ముందుకు, ప్రజల ముందుకు, సభ ముందుకు తీసుకురావలసివస్తున్నది. ఇటువంటివి 1965 నుంచి జరుగుతున్నాయని చెప్పడం జరిగింది. 65 నుంచి కాకుండా 1945 నుంచి తీసుకొంటే మంచిది. ఏయే భూస్వాములు మార్క్సిస్ట్ పార్టీ వారిని చంపారు. కమ్యూనిస్ట్ పార్టీ ఏకముగా వున్నప్పుడు వారిపైన చేసిన అన్యాయాలు, కక్షతో ఒకరినొకరు చంపుకొంటున్నారు అని ఎప్పుడూ జరుగుతున్నాయని అంటే సాధ్యం కాదు. జరిగింది కాదని చింతపల్లి వీరమల్లు గాని, దాసరి నర్సింహారెడ్డి గాని 1979లో జరిపారు. దాని పుట్టుపూర్వోత్తరాల లోకి పోయి కక్షతో చేస్తున్నారన్నారు 1965 నుంచి తీసుకొన్నా, లేక 1945 నుంచి తీసుకొన్నా ఈనాడు కాంగ్రెస్ ఐ గా వుండేది ఆనాడు అవిభక్త కాంగ్రెస్‌గా వుండవచ్చు. అక్కడున్న భూస్వాములు లక్షా 60 వేల ఎకరాల భూమిమీద ప్రొటెక్టెడ్ టెనెన్సీని రద్దు చేస్తూ వాటిని అమ్ముకొనడానికి ప్రయత్నం చేస్తే ప్రతిఘటించే పోరాటములో 100 ఖూనీలు చేయడం, కొన్ని వేల మందిని గ్రామాలనుంచి తరిమివేయడం అంటూ 1957 నుంచి ఆ కథలన్నీ చెప్పడము ఎందుకో అర్థము కావడంలేదు. ఇందాకా గోవర్ధనరెడ్డిగారు చౌటుప్పల పోలీసు లిమిట్స్‌లో మార్క్సిస్ట్‌లు టెర్రర్ క్రియేట్ చేస్తున్నారంటూ చెప్పినప్పుడు మేము లేము.

శ్రీ యన్. యతిరాజారావు (చెన్నూరు) :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పిన కాల్ అటెన్షన్ నోటీసులో వారి పేరు లేదు. అది వారికి సంబంధం లేదు.

శ్రీ పి. సుందరయ్య :—నర్సంపేట ఏరియాలో నక్సలైట్ దళాలు కొండపల్లి సీతారామయ్య, పుల్లారెడ్డి దళాలు మావారిని చంపిన ఘటనలపై 329 క్రింద ఇచ్చాము. దానిని అడ్మిట్ చేసినాసరే. లేక దీనిపైన మాకు మాట్లాడే అవకాశం యిచ్చినా మాకు అభ్యంతరం లేదు.

Mr. Dy. Speaker : That is alright. Why should we separate it again. They have also given a notice under Rule 329. The Speaker was kind enough to permit them to participate. Having permitted them, let them speak. Why should we waste tomorrow?

శ్రీ యన్. యతిరాజారావు :—నోటీసులో పేర్లు వున్నవారికి సమాధానము ముఖ్యమంత్రిగారు ఇచ్చారు. వారికి సమాధానము చెప్పలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—సుందరయ్యగారు 329 ఇచ్చారు. కనుక దీనిపైన మాట్లాడడానికి వీరి పేర్లు కూడ దీనిలో ఇన్‌క్లూడ్ చేయబడినాయి.

శ్రీ పి. సుందరయ్య :—అక్కడ ఏమి జరిగినా జిల్లా మార్క్సిస్ట్‌ నాయకులు రాష్ట్రస్థాయి నాయకులు అంటూ ఎక్స్‌టెండ్ చేసుకొంటూ, ఇంకా ఆల్ ఇండియా లెవెల్ నాయకులవరకూ ఎక్స్‌టెండ్ చేసుకొంటూ పోతే ఏ

సమస్య పరిష్కారము కాదు. గోవర్ధనరెడ్డిగారు రెండు గ్రూపులమధ్య జరిగిన తగాదాను తీసుకొని మా పార్టీవారు చేశారని అన్నారు. వాస్తవాలను తెలుసుకొనవలసివుంటుంది. దేవయ్యను చంపడం జరిగింది. కాంగ్రెస్‌లో వున్న సురేంద్రరెడ్డిగారు, జనార్ధనరెడ్డిగారు ఇద్దరూ భూస్వాములు. ఇద్దరూ శాసన సభ్యులు, కాంగ్రెస్ ఐ కి పట్టుకొమ్మలు. 1969 నుంచి సంబంధాలు పెట్టుకొంటూ ఒకరిని ఒకరు చంపించుకొనే కార్యక్రమములో వున్నారు. ఇప్పుడు దేవయ్యను మార్క్సిస్ట్సు చంపారని కంప్లెయింట్ ఇచ్చారు. కాని పోలీసులు మార్క్సిస్ట్సు అంటున్నారు. మైలా నర్సయ్య దళము ఈయనను ఖూనీ చేశారు. ప్రతీదీ మార్క్సిస్టుస మీద తోసి వేస్తూ చెబితే అయ్యే పని కాదు. అదే విధంగా పోలీసులు కథ చెప్పవచ్చు, ఓంకార్‌ను కత్తితో పొడిచారు, కల్లిపి వెంకటయ్య సోమరాజులను బస్సులో ఎక్కి పొడిచారని ఫిర్యాదు వచ్చింది. కేసు పెట్టాము. వారికోసం గాలిస్తున్నాము అని చెపుతున్నారు. వారు ఎందుకు పరారులో వుంటున్నారు? ఒకటి రెండు మూడు తప్పుడు కేసులు వారి మీద పెట్టి నక్సలైట్స్, కాంగ్రెస్ ఐ లీడర్లు, పోలీసులు కుమ్మక్కయి ఇలా చేస్తున్నప్పుడు వారు ఏం చేస్తారు? నక్సలైట్స్ కాంగ్రెస్ ఐ గ్యాంగుతో చంపబడటమా లేక ఏలాగో అలా తప్పించుకొని బ్రతకటమా అనే సమస్య వారి ముందు వుంటున్నది. సాయంత్రము ముఖ్యమంత్రి మాట్లాడతానన్నారు. వారేమి చేస్తారో చూడాలి. గోవర్ధన రెడ్డిగారు మార్క్సిస్టులమీద తీవ్ర చర్యలు తీసుకోవాలని చెప్పారు. అదేమార్గంలో మీరు శాంతిభద్రతలు కాపాడదలచకుంటే మేము ఏమీ చెప్పలేము. నక్సలైట్స్ నర్సంపేటలో ఆయుధాలతో ప్రదర్శన జరిపితే పోలీసులు వెంట వుండి కూడా వారి నుండి ఆయుధాలు తీసుకోలేదు. మా వాడిని ఒకడిని పొడుస్తుంటే మాత్రం రక్షించారు కాని వారి నుండి ఆయుధాలు స్వాధీనం చేసుకోలేదు.

Sri S. Alwardas (Visakhapatnam) :—Point of order Sir. Under Rule 74; " A member may with the previous permission of the Speaker call the attention of the Minister to any matter of urgent public importance and the Minister may make a brief statement thereon. Provided further that no member shall be allowed to make a speech while calling the attention of the Minister to any matter of urgent public importance. 11-50 a. m.

There shall be no debate on such statement is made but each member in whose name the item stands in the list of bussiness may, with the permission of the Speaker, ask a question. "

Mr. Deputy Speaker:—I hope all of you will appreciate that.

శ్రీ పి. సుందరయ్య :—నేను ఆ రూలింగ్ మీద మాట్లాడదలచుకొంటే కాలెన్షన్ ఇచ్చినవారు ముందు మాట్లాడాలి. ఇప్పుడు కొత్త కన్వెన్షన్ పెట్టదలచుకొంటే మాకు అభ్యంతరం లేదు.

Mr. Deputy Speaker :—The rule itself is very clear. Any way we are going to meet in the evening in the Chief Minister's Chambers.

శ్రీ పి. సుందరయ్య:—వరంగల్లులో, నల్గొండలో మార్కిస్టులు ఘాతుకాలు చేస్తున్నారు, చంపుతున్నారు. వారిమీద చర్య తీసుకోవాలి అని కాంగ్రెసు తరఫు వారు చెబుతున్నారు. పోలీసు వర్షన్ ముఖ్యమంత్రిగారు చదివి విన్పించారు. మార్కిస్టు నాయకులు బస్సులనుండి దించి చంపారని వచ్చింది. వారిలో వారు కొట్టుకొని చస్తే అది కూడా మార్కిస్టులే చంపారని, విచారిస్తున్నామన్నారు. కొండపల్లి సీతారామయ్య గ్యాంగు 43 మంది కరీంనగర్, మంథిన నుండి రివాల్వర్సు, రైఫిల్స్ తీసుకువచ్చి పుల్లారెడ్డి దళంతో చేరి లక్నారం చెరువు వద్ద చేరి ఒక అగ్రిమెంటుకు వచ్చి మార్కిస్టు నాయకులందరినీ చంపాలి అని తిరుగుతూవుంటే అది పోలీసుల దృష్టికి మేము తీసుకువచ్చాము. అటువంటివారి మీద తీసుకున్న చర్య ఏమిటని మేము అడిగితే వారికోసం వెతుకుతున్నాము, వారు మాకు దొరకడం లేదు అంటున్నారు. సాయంకాలం వరకూ ఆగండి, చర్చిద్దాం అని ముఖ్యమంత్రిగారన్నారు. ఈలోగా ప్రచారం కోసం దీనినొక వేదికగా తీసుకుని మాట్లాడితే..........

Mr. Deputy Speaker :—That is why I did not allow them to speak. I request the members on this said not to raise this issue again..

శ్రీ పి. సుందరయ్య :—మమ్మల్ని అడిగివుంటే చెప్పేవారము. రేపటికి పోస్ట్‌పోన్ చేసుకొనేవారము.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :—ఎజెండాలో వచ్చింది.

శ్రీ పి. సుందరయ్య :—ఎజెండాలో అనేక విషయాలు వస్తూవుంటాయి. మనం కలిసి ఏదైనా చేసుకోవచ్చు.

డా. ఎం. చెన్నారెడ్డి :— సుందరయ్యగారు చెప్పిన ఫీలింగ్ నాకూ కల్గుతూవుంది. సాయంత్రం ఎట్లాగూ మాట్లాడుతున్నాము కాని ఎజెండాలో చేర్చాక సమాధానం చెప్పకపోతే నా తప్పు అవుతుందని సమాధానం చెప్పాను. గౌరవ సభ్యులకు నేను అపీలు చేస్తున్నాను. మీరు అనుమతిస్తే సాయంత్రం చర్చించుకొని నిర్మాణాత్మకమైన మార్పులు చేసుకోవచ్చు.

శ్రీ పి. సుందరయ్య :— ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు సాయంత్రం చర్చించుకోవచ్చు. రేపు ఎలాగూ శాసనసభ సమావేశం అవుతున్నది కనుక రేపు దీని గురించి మాట్లాడవచ్చు. కనుక దీనిని రేపటికి పోస్ట్‌పోన్ చేయండి.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :—వుయ్ కెనాట్ హోల్డ్ ఇట్ టుమారో. సాయంత్రం మాట్లాడండి.

శ్రీ పి. సుందరయ్య :—మాట్లాడతాము. మాకు రెలవెంట్ పాయింట్ వుంది.

వారు అక్కడ చస్తూ వుంటే చావని అంటారా ? అక్కడ అందరు పరుగెత్తుకొని పోతున్నారు. దొరికితే చంపరని గ్యారంటీ యిస్తారా ? 12-00 noon

Mr. Deputy Speaker ;—Anyway you discuss in the evening. If it is necessary we will see.

శ్రీ యం. ఓంకార్ :—రేపటికి వాయిదా వేయండి. ఊరూర పరుగెత్తి కొనిపోవడం జరుగుతున్నది.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ. బుచ్చయ్య (వరంగల్) :—అధ్యక్షా, కాల్ ఎటెన్షన్ యిచ్చాము. క్లారిఫికేషనుకు అవకాశం యివ్వకుంటే ఎట్లా ?

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :—ముఖ్యమంత్రిగారు యీ రోజు సాయంత్రం కూర్చుందామని చెప్పారు.

శ్రీ ఎ. బుచ్చయ్య :—చాలా సమస్యలు వుండవచ్చు. కాని సుందరయ్య గారు ఆ ప్రాంతం విజిట్ చేసి వచ్చిన సందర్భములో జరిగిన హత్యల గురించి మేము కాల్ ఎటెన్షన్ యిచ్చాము. దాని గురించి క్లారిఫికేషను అడగడానికి అవకాశం యివ్వకపోతే ఎట్లా ?

Mr. Deputy Speaker :—You are at liberty to ask. యీవినింగు మళ్ళీ కూర్చుంటారు కాబట్టి అనవసరం.

శ్రీ పి. సుందరయ్య :—అధ్యక్షా, మావారు చచ్చిపోతూ వుంటే చూస్తూ వూరుకోవాలా ? కొండపల్లి సీతారామయ్య గ్రూపు ఆయుధాలు తీసుకొని పుల్లారెడ్డి గ్రూపుతోపాటు స్పాట్స్ పెట్టి మా ముఖ్య కార్యకర్తలను వెదకి వెదకి చంపివేస్తున్నారు. పోలీసులు వారితో కలసి వున్నారు. తెలిసినా చర్య తీసుకోవడం లేదు. చింతకింది వీరయ్యను చంపారనే పేరుతో 20 గ్రామాల మీద పడి గ్రామగ్రామములో స్త్రీల మీద మా సపోర్టర్సు మీద దాడి చేస్తున్నారు. దొరికినవారిని చిత్రహింసలకు గురి చేస్తున్నారు. ఎక్కడ చెప్పమంటారు ? ఇక్కడ చెప్పడానికి లేదంటే...

Mr. Deputy Speaker :—Now, I advise the members to kindly have a meeting in the evening. If it is necessary, we will see tomorrow.

(2) Acquisition of Land for House sites to Scs. S.Ts. and B.Cs. in Tadepalligudem.

శ్రీ కె. రంగారావు :—తాడేపల్లిగూడెంలో, 177 మొదలైన సర్వే నెంబర్లలోని 40 ఎకరాలు 93 సెంట్ల విస్తీర్ణం గల భూమి సేకరించడం జరిగింది. 3-8-1977, 5-9-1977 తేదీలందు వరుసగా ముసాయిదా ప్రకటన, ముసాయిదా రూఢి ప్రకటనలు ప్రచురించబడ్డాయి. 22-3-1979న అవార్డు జారీ చేయబడింది, 2-5-1979న భూమి స్వాధీనం చేసుకోబడింది. భూమి మొత్తం

ఖరీదు రూ. 6,21,109-25 పైసలు ఈ మొత్తానికిగాను 1979 మార్చిలో మొదటి వాయిదా రూ. 1,43,261-25 పైసలు చెల్లించబడింది. రెండవ వాయిదాగా రూ. 1,26,603-20 పైసలు చెల్లించాల్సివుంది, ఈ మొత్తం 31-3-1980 లోగా చెల్లించబడుతుంది.

అవార్డు జారీ చేసేనాటికి ప్రయోజనం పొందేవారి జాబితాకు తుది రూపం ఇవ్వడం జరుగలేదు. అవార్డుకు ముందుగానే ఇండ్ల స్థలాల కేటాయింపుకై 2000కు పైబడి దరఖాస్తులు తాడేపల్లిగూడెం తహశీల్దారు గారికి అందాయి.

సేకరించిన భూమి మునిసిపలు ప్రాంతంలో ఉన్నందున టౌను ప్లానింగ్ శాఖ లే అవుటు ప్లానును ఆమోదించవలసి వుంది. అందువలన, లే అవుటును తయారు చేయించి టౌను ప్లానింగు శాఖచే ఆమోదింప చేయవలసిందిగా తాడేపల్లి మునిసిపలు కమీషనరు గారికి వ్రాశారు.

లే అవుటు ప్లాను ఆమోదించబడి ఏర్పాటు చేసిన ప్లాట్ల సంఖ్య తెలిసిన వెంటనే తహసీల్దారు వద్ద ఉన్న 2000 దరఖాస్తుల్లో నుండి ప్రయోజనం పొందడానికి అర్హులైన వారిని ఎంపిక చేయడం జరుగుతుంది.

18 ఎకరాల భూమిని 10 నుండి 12 అడుగులు లోతు దాకా త్రవ్వినారని, ప్రభుత్వానికి దాదాపు రు. 10 లక్షల నష్టం జరిగిందనే ఆరోపణ సరికాదు. మొత్తం మీద 40 ఎకరాల మొత్తం భూమికిగాను 1 ఎకరపు విస్తీర్ణంలో మాత్రమే అర అడుగు నుండి 1 అడుగు లోతు వరకు అక్కడక్కడ త్రవ్వబడింది. సుమారు 20 రోజుల క్రితం సేకరించిన భూమిలో నుండి మట్టి తొలగింపబడిన సంగతి గురించి తాడేపల్లిగూడెం తహసీల్దారు గారికి ఒక వ్రాత పూర్వకమైన ఫిర్యాదు అందింది. సేకరించిన భూమికి కాపలాగా వుండి, మట్టి త్రవ్వుకొని పోకుండా జాగ్రత్త వహించే నిమిత్తం ఒక గ్రామ నౌకరును ఉంచడం ద్వారా తహసీల్దారు తక్షణమే చర్య తీసుకున్నారు. అందువల్ల మట్టి తొలగింపును గురించి ఏ విధమైన ఫిర్యాదులు లేవు.

శ్రీ జె. వెంకటేశ్వర రావు :— అధ్యక్షా, మంత్రిగారు యిచ్చిన స్టేటుమెంటులో బెనిఫిషియరీస్ లిస్టు ఫైనలైజు చేయకుండానే అప్పుడే ఒక వాయిదా డబ్బును కట్టాము. రెండవ వాయిదా డబ్బును చెల్లిస్తున్నామని చెబుతున్నారు. అది కూడ దాదాపు 2 లక్షలు వుంటుంది. ఆ రకంగా చేయడములో ప్రభుత్వ వుద్దేశము అర్థం కాకుండా ఉంది. ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేయకపోతే ఏమి అవుతుందో నాకు అర్థం కావడం లేదు. అంతేగాకుండా, ముఖ్యమైనటువంటిది, 18 ఎకరాలమేరకు మొత్తం యించుమించు 10 అడుగులనుండి 12 అడుగులలోతు వరకు లేక్ మాదిరిగా త్రవ్వారు. మంత్రిగారు ఒక అడుగు రెండు అడుగులు అని చెబుతున్నారు. దాని మీద నిష్పాక్షికమైనటువంటి కమిటీని వేసి ఎంక్వయిరీ చేస్తారా? మంత్రిగారు స్వయంగా వచ్చి చూస్తారా? నేను స్వయంగా చూశాను. అక్కడ

చాలా ఎకరాలలో భూమి త్రవ్వి వేయబడింది. ఈ రకమైనటువంటి ఫాల్స్ యిన్ఫర్మేషను యిస్తే యీ సభను అగౌరవపరచడం అవుతుంది. అంతేకాకుండా దీనిలో తహశీల్దారు కన్నయివెన్స్ వెస్టెడ్ యింటరెస్ట్సుతో వుంది. దానికి తగిన సమాధానం మంత్రిగారు చెప్పకుండా యీ దాటవేసే పద్ధతిలో సమాధానం చెప్పడం బాగా లేదు. ఒక తాలూకాకు మూడు నాలుగు లక్షల కంటే ఎక్కువ ల్యాండు ఎక్విజిషనుకు యివ్వడం లేదు. ఆ పరిస్థితులలో యిచ్చే డబ్బు వాయిదాలు చెల్లించడానికి సరిపోకుండా వుంటే వాయిదా చెల్లించినటువంటి ఆ భూములకు కూడ యింకా పట్టాలు యివ్వకుండా ఏదో సాకుతో యీ రకంగా కాలయాపన చేయడం మంచిది కాదు కాబట్టి దీనిమీద కమిటీని వేసి ఎంక్వయిరీ చేయించడం మంచిది, దానిగురించి మంత్రిగారు సమాధానం చెప్పాలి.

శ్రీ కె. రంగారావు :—అధ్యక్షా, ఎవార్డు పాసు అయిన తరువాత బెనిఫిషరీస్ లిస్టు వెరిఫికేషన్ జరిగిన తరువాత భూమి ఎక్వయిర్ చేయడం, స్వాధీనం చేసుకోవడం జరుగుతుంది. ఎవార్డు పాసు చేయడం జరుగుతుంది. అయితే గ్రామీణ ప్రాంతాలలో అయితే ఆ విధంగా జరుగుతుంది. ఈ భూమి మునిసిపల్ లిమిట్సులో వుంది, అందుచేత బెనిఫిషియరీస్ లిస్టును దృష్టిలో పెట్టుకొని భూమిని ఎక్వయిర్ చేసిన తరువాత మునిసిపాలిటీకి వున్నటువంటి రూల్సు అండ్ రెగ్యులేషన్సు ప్రకారం అక్కడ టౌన్ ప్లానింగువారి ఎప్రూవల్ గాని లేఅవుట్ గాని పొందవలసిన అవసరం వుంది. కాబట్టి బెనిఫిషరీస్ లిస్టు ఫైనలైజు చేయడానికి కొంత ఆలస్యం జరిగింది. అందుచేత టౌన్ ప్లానింగు వారు లేఅవుట్ ఎప్రూవ్ చేసిన తరువాత ఎన్ని ప్లాట్సు వస్తాయో తెలుసుకొని ఆ తరువాత బెనిఫిషయరీస్ లిస్టు వెరిఫై బాగుంటుందనే దృక్పథములో యీ కార్యక్రమం తీసుకోవడం జరిగిందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. రెండవ విషయం, నిన్న సాయంత్రం కలక్టరుగారికి తహసిల్దారుగారికి టెలిఫోను చేసి డైరక్టుగా మాట్లాడి లేటెస్ట్ యిన్ఫర్మేషను తెప్పించడం జరిగింది. దాటవేసే వుద్దేశం కాదు. అధికారులు అందచేసిన సమాచారం ప్రకారం 18 ఎకరాలలో గోతులు త్రవ్వలేదని, ఒక ఎకరములో మాత్రం అక్కడక్కడ గోతులు పెట్టి మన్ను తీసుకుపోవడం జరిగిందని, 20 రోజుల క్రిందట మాకు దీనిమీద ఫిర్యాదు వస్తే వెంటనే గ్రామనౌకరును కాపలా పెట్టి ఎవరు కూడ ఆ భూమిలోకి ప్రవేశించి మన్ను తీసుకుపోవడానికి వీలు లేకుండా చేశామని వుంది. గౌరవసభ్యులు చెప్పింది వాస్తవం కాదని చెప్పడం లేదు. అధికారులు యిచ్చిన సమాచారం ప్రకారం చెబుతున్నాను. దీనికి కమిటీ వేయవలసిన అవసరం లేదు. అవసరం అయితే నేను స్వయంగా చూడడానికి ప్రయత్నం చేస్తానని మనవిచేస్తున్నాను.

## (3) Diversion of Traffic via Monubolu in Nellore District.

శ్రీ కె. రోశయ్య:—నెల్లూరు జిల్లాలోని మనుబోలు గ్రామం మద్రాసు–కలకత్తా రోడ్డు మీద (జాతీయ రహదారి 1) ఉన్నది. మనుబోలు గ్రామంలో ప్రస్తుతమున్న జాతీయ రహదారి ఇరుకుగావున్నందున, రాకపోకల రద్దీని తగ్గించే

నిమిత్తం, 1976 లో ఒక్క ప్రక్క దారి నిర్మించడం జరిగింది. ఈ రోడ్డులో, ఎం 140/6 (ఎం. 87/7-8) వద్ద ఖండలేరు నదిమీద ఒక పెద్ద వంతెన కూడ నిర్మించబడింది. కలుపు రహదార్లతో సహా ఈ వంతెనకు రూ. 34 లక్షలు ఖర్చు అయింది.

2. 1978 డిసెంబరులో భారత ప్రభుత్వ నౌకాయానం, రవాణా మంత్రాంగశాఖ, జాతీయరహదార్ల మీద, రూ. 25 లక్షలకు మించినవ్యయంతో 1—4—76 న లేదా ఆ తరువాత పూర్తిచేసి రాకపోకలను ప్రారంభించిన శాశ్వత వంతెనలమీద రోడ్డు ఓవర్ బ్రిడ్జీలమీద ఈ క్రింది రేట్ల చొప్పున రుసుములు వసూలు చేయవలసిందని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

| వరుస సంఖ్య | వాహనాల వివరాలు | రూ. 25 లక్షలకు మించి రూ. 50 లక్షల వరకు ఖర్చు అయిన వంతెనలకు రుసుము |
|---|---|---|
| | | రూ. |
| 1. | మోటారు సైకిల్, స్కూటరు లేదా రెండు చక్రాలతో తిరిగే ఏవేని యాంత్రిక వాహనాలు. | 0.50 |
| 2. | మోటారు కారు, టాక్సీ, జీపు పిక్ అప్ వ్యాను, స్టేషను వ్యాగను, టెంపో, ఆటోరిక్షాలు, మూడుచక్రాల స్కూటర్లు లేదా ట్రైలరు లేకుండా వున్న ఆటో-డ్రివెన్ తేలిక వాహనాలు | 2.00 |
| | ట్రైలరుతో ఉన్నవి. | 3.00 |
| 3. | బస్సు, ట్రక్కు, ట్రక్కు-ట్రైలరులతో సహా ఇతర భారీవాహనాలు సామాగ్రితో ప్రయాణీకులతో వున్నవి. | 6.00 |
| | సామగ్రి/ప్రయాణీకులు లేకుండాఉన్నవి. | 3.00 |
| 4. | మొబైలు క్రేన్లు, డోజర్లు, ఎర్తు మూవర్లు, రోడ్డు రోలర్లు మొదలైనటువంటి పైన పేర్కొనబడని ఇతరయాంత్రిక వాహనాలు-నిండువి ఖాళీవి. | 6.00 |

క్రొత్తగా వేసిన ప్రక్కదారిమీద మనుబోలు గ్రామం వద్ద ఖండలేరుపై నిర్మించబడిన పెద్ద వంతెన, భారత ప్రభుత్వం వారి ఉత్తరువులు పరిధిలోనికి వస్తుంది. అందువల్ల, 20—12—1979 తేదీ నుండి ఈ వంతెన వద్ద టోలు పన్ను వసూలు చేయడం ప్రారంభించారు.

8 టోలు పన్ను వసూలు ప్రారంభించిన తరువాత, క్రొత్త వంతెనమీద టోలు పన్నును తప్పించుకునే ఉద్దేశంతో, అధిక భాగం వాహనాల రాకపోకలు మనుబోలు గ్రామాన్ని దాటుకుంటూ పాత ఇరుకురోడ్డు మీదుగా మళ్ళించబడ్డాయని నివేదించబడింది. ప్రక్కదారి మీద క్రొత్త వంతెన వద్ద 20-12-1979 తేదీ నుండి పన్ను వసూలు చేయడం ప్రారంభించినప్పటి నుండి మనుబోలు గ్రామంలో ఎట్టి ప్రమాదం జరుగలేదు.

శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు (రాపూరు) :—అధ్యక్షా, కొన్ని రోజులు ఆ గ్రామస్థులు బస్ కే నోచుకోలేదు, ఎందుకంటే గూడూరుకు సమీపంగా ఉంది. అందుచేత అక్కడికి వచ్చేప్పటికి బస్ లన్నీ రద్దీగా ఉంటాయి. ఇప్పుడు ఆ ప్రోజక్టు ఆ గ్రామం నుంచి డైవర్టు అయిపోయింది. అక్కడున్నటువంటి బ్రిడ్జి వీక్ అయింది. దానిమీద హెవీ లోడెడ్ వెహికిల్సు అన్నీ పోయే పరిస్థితి కనిపిస్తున్నది ఎప్పుడో ఆ విషాదకరమైన వార్త కూడా వినవలసి వస్తుంది. కాబట్టి దానికి ఏమైనా ప్రత్యామ్నాయ పరిస్థితి కలుగచేస్తారా? ఆ వెహికిల్సు ఇప్పుడు ఆ దారినుంచి పోకుండా చూస్తారా? 6 రూపాయలు కట్టమనడంవల్ల ప్రతివారు ఆ గ్రామం నుంచి వెళుతున్నారు. ఆ సమీపంగా రైల్వే గేటు ఉంది. ఆ రైల్వే గేటు వేస్తే ఒక మైలు పొడవున వాహనాలు ఆగిపోతున్నాయి. ఆ గేటు తీసిన తరువాత ఇటువైపు వాహనాలు అటువైపుకు, అటువైపు వాహనాలు ఇటు వెళ్ళేప్పుడు అచ్చటి ప్రజలు ఎంతో భయపడుతున్నారు. అచ్చట ఎలిమెంటరీ స్కూలు, హైస్కూలు ఉన్నాయి. పిల్లలు అటు, ఇటు వెళుతూ ఉంటారు. అక్కడ ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ప్రమాదాలు జరిగిన తరువాత బాధ పడితే ప్రయోజనం లేదు. ప్రివెంటివ్ మెజర్సు తీసుకోండి. మీరు టోల్ టాక్సు ఖచ్చితంగా వసూలు చేయండి. అందులో ఎవరిని ఎగ్గొట్టు చేయమని అడగడం లేదు. గ్రామంలో నుంచి కాకుండా డైవర్షను రోడ్డు త్రిప్పడానికి కావలసిన చర్యలు తీసుకోవాలి.

శ్రీ కె. రోశయ్య :—ఒక రోడ్డుకు ఇబ్బందిగా ఉందని డైవర్షను రోడ్డు వేస్తే ఇటువంటి టోల్ టాక్సు తప్పించుకొనడానికి కొన్ని చోట్ల ప్రయత్నం చేస్తారు. అందుచేత వీక్ బ్రిడ్జి అని వ్రాసిపెట్టడం కాకుండా దానిని గురించి తీవ్రంగా ఆలోచన చేస్తున్నాము. ఏవిధంగా డైవర్షను చేయాలి అని ఆలోచిస్తున్నాము. మనుబోలు గుండా వెళుతున్న వాహనాలను వారు కావాలంటే అచ్చటి శాసనసభ్యులే కాకుండా పంచాయతీ వారు అంగీకరిస్తే రోడ్డుమీద అట్ స్ట్రిప్పును క్రియేట్ చేయడం పెద్ద కష్టంకాదు. దానిని క్రియేట్ చేస్తే మా రైట్ ను ఉల్లంఘిస్తున్నారు అనే మాట వస్తుందనే ఉద్దేశంతో ఆలోచిస్తున్నాము. The department is seriously considering the matter. We will take all the necessary action.

(4) Taking up of Upper Nallamada and Nakkala Vagu drainage works.

శ్రీ ఎం. బాగారెడ్డి :—నాగార్జున సాగరు కుడి కాలువల క్రింద మురుగు పారుదల పనులను చేపట్టాల్సిన అవసరం గురించి ప్రభుత్వానికి పూర్తిగా తెలుసు, 12-10 p.m.

ప్రపంచ బ్యాంకుతో కుదుర్చుకొన్న ఒప్పందం ప్రకారం, ప్రపంచ బ్యాంకు రుణంతో అమలు జరిపే పనులన్నీ 1981, జూన్ నాటికి పూర్తి కావలసి ఉంది. బ్యాంకు పరిధిలోని నాగార్జునసాగరు కుడి కాలువకు చెందిన 15 నుండి 22 వ బ్లాకులలో మురుగు పారుదల పనులకోసం ప్రభుత్వం రూ. 10.80 కోట్ల ఖర్చుతో ఒక బృహత్ ప్రణాళికను ఆమోదించింది. నిధులు చాలినంతగా లేనందున, బ్యాంకు పరిధిలోనికి రాని ప్రాంతాలలో మురుగు పారుదల పనులు చేపట్టలేదు. పిలువబడిన టెండర్లను కూడా రద్దుచేయవలసి వచ్చింది. ఎగువ నల్లమడ, నక్కలవాగు మురుగు పారుదల పథకాలు బ్యాంకు పరిధి క్రిందికి రావు. నిధుల స్థితి మెరుగుపడిన తరువాత వాటిని చేపట్టడం జరుగుతుంది. పెదనందిపాడు, చిలకలూరిపేటలలో గల రెండు సబ్-డివిజన్లను, 22 మరియు 19 బ్లాకులలోని మురుగు పారుదల పనులు చూడటానికి సోమవరప్పాడు, అద్దంకిలకు బదిలీచేశారు.

శ్రీ ఎం వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, ఎగువ నల్లమడ, నక్కలవాగు ఈ రెండింటి ఆవశ్యకత గురించి ఆమధ్య రైతులు పెద్ద ఆందోళన చేయడం, అన్ని పార్టీల వారు ఆ ఆందోళనలో పాల్గొనడం, ప్రభుత్వంవారు హామీ ఇవ్వడం జరిగింది. స్పీకరు గారు అధ్యక్షత వహించిన సభలో హామీ ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరంలో వాటిని టేకప్ చేస్తాము, నిధులు సమీకరిస్తామని చెప్పడం, వారు ఆందోళన విరమించడం జరిగింది. అటువంటి పరిస్థితులలో చిలకలూరిపేట, పెదనందిపాడులలో ఉన్నటువంటి ఈ సర్కిల్ ఆఫీసులను తీసి డైవర్టు చేయడం చాలా అన్యాయం. వారు ఈరోజునుంచి తాలూకా ఆఫీసు కేంద్రాల దగ్గర పికెటింగు పెద్దఎత్తున చేస్తున్నారు. మీరు హామీ ఇచ్చారు, కమిట్ అయి ఉన్నారు, ప్రపంచ బ్యాంకుయొక్క నిధుల పరిధిలోకి రాకపోయినా మీరు స్పెషల్ గ్రాంటు ఇచ్చి ఆ రెండు పథకాలను చేబట్టకపోతే అద్దంకి, పెదనంది పాడు చుట్టుప్రక్కల ప్రాంతాలలో 28 గ్రామాలకు నీళ్ల ముంపు ఉండే పరిస్థితి ఉంది. వారికి ప్రభుత్వం హామీ ఇచ్చింది, ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. స్పీకరు గారు ఆ సభలో ఉన్నారు. ఇప్పుడు నిధులు లేవని మంత్రిగారు అంటున్నారు. నిధులయొక్క లభ్యతనుబట్టి మేము ఆ కార్యక్రమం చేపడతామని అంటున్నారు. ఈ పరిస్థితియొక్క తీవ్రతను గురించి ఆ ప్రాజెక్టును చేపట్టడానికి ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. నాగారెడ్డి:—ఈ సబ్‌డివిజను షిఫ్టింగ్ ఏదైతే ఉందో అది టెంపరరీగా ప్రపంచ బ్యాంకు జోన్సుకు మాత్రం షిఫ్టు చేసారు. డబ్బు లేకపోవడంవల్ల టెంపరరీగా షిఫ్టు చెసారు. అది పర్మనెంటు ట్రాన్స్‌ఫర్ కాదు. జూన్ 1981 నాటికి ప్రపంచ బ్యాంకు ఇచ్చిన లోనును పూర్తిగా యుటిలైజు చేసుకోవాలనే నిబంధన ఉంది కనుక దానిని యుటిలైజు చేయడానికి ఈ స్టాఫ్‌ను ఉపయోగించుకొంటున్నారు. 1981 తరువాత ఈ ప్రపంచ బ్యాంకు లోను యుటిలైజు చేసుకున్న తరువాత, ఈ ప్రాబ్లం సాల్వు అయిన తరువాత దానిని కూడా చేపట్టాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుంది.

(5) Collapse of Bus Stand at Nakrekal Nalgonda District.

Sri A. Vengal Reddy:—On 8th March, 1980, at about 17.00 Hours, there was a cyclone with heavy gale in Nakrekal Village in Nalgonda district. Due to the cyclone some damages took place to the R. T. C. Bus shelter portion and the temporary shed built during the time of Bus station construction.

Construction of this R. T. C. Bus station was completed in the later half of the year 1977. Bus station was in use right from the time construction is completed, bus was formally inagurated in July, 1978. The bus station consists of an A.C. Sheet shelter of double cantilever butter-fly type of 60' long and 22' wide. Two R. C.C. Annexures; one for the toilet block and one for Stalls are built on either end of the shelter. Buses are parked on one side of the shelter and the passengers, entrance is provided on the other side. Behind the bus parking bay, a temporary open shed was built at the time of construction of Bus station for houseing material. This bus station is located in a Government land at a distance of half kelometre from the former road side bus stop towards Suryapet.

In the cyclone that struck Nakrekal village onthe March, 1980, the temporary shed on the southern side of the bus station compound, built during the construction stage was blown off. The A.C. Sheets of this temporary shed were flown into the bus station shed hitting against a temporary R.C.C. jally with panel as a result of which the latter collapsed. Part of the A.C. Sheet roofing of the bus station shed also was blown off in the gale.

At the time of accident one Sri Md. Ahmed Khan, Reserve Police Constable was said to be sitting near the temporary shed located on the southern side of the bus station compound, which collapsed. As a result he sustained serious injuries, two other passengers named Sarvasree K. Peda Sathaiah and B. Lakshmaiah, who were stated to be sitting near the R.C.C. jally outside the shelter – A.C. sheet panel semi-partition– also sustained injuries. All the three were rushed to the Hospital, where Sri Md. Ahmed Khan, Reserve Police Constable was declared dead. The other two passengers sustained fractures. They were admitted in Nalgonda Hospital and are reported to be progressing.

An ex-gratia payment of Rs. 500/– was paid to the next of kin of late Sri Md. Ahmed Khan. An ex-gratia payment of Rs. 200/– was paid to each of the injured persons.

The purely temporary shed built during the bus station construction and the semi-permanent partition on the northern side of the bus

shelter shed were damaged during the cyclone apart from a portion A.C. Sheet roofing of the Bus station that was blown off. There was no damage to the structure of the bus shelter. The premliminary enquiry conducted by the Corporation revealed no defective construction. However, as a measure of extra caution, Chief Engineer, Roads & Buildings Department has been requested by the Corporation to nominate of the Quality Control Engineer to inspect and report whether the damage is on account of any defect in design or construction. His report is expected within a fortnight.

Repairs to the damages are in progress. Damaged A.C. sheet roofing has already been replaced. Its location is very convenient to the travelling public. Previously, before this bus station was commissioned, buses passing through Nakrekal used to stop on the road side in the midst of the village causing traffic bottle-necks and creating hazards to the road users on the National Highway.

12-20 a.m. శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—అసలు ఇది ఇనాగరేషను అయిన తరువాత కూడా బస్సులు పోవడానికి కష్టమయితే మరల కొంచము ఖర్చు పెట్టినారు. మూడు లక్షల రూపాయలు ఖర్చు పెడితె అసలు అది పనికి రాకుండా పోయింది, ఇపుడు ఆ గోడ కూలడం చాల విచిత్రమైన విషయం. అసలు అది గవర్నమెంటు లాండు. అది ఒక గుంట. సికం. ఊరికి దూరములో ఉంది. రాత్రివేళ స్త్రీలు పిల్లలు అక్కడ బస్సుదిగి రావడానికి చాల కష్టముగా ఉంది. ఇప్పుడు 3 లక్షలు వృథా అయింది. ప్రాణం కూడా పోయింది. మరల దీనిలోనే ఖర్చు పెట్టినట్లయితే బాగుండదు. పూర్వం ఉన్న చోట పెట్టినట్టయితే బాగుంటుంది. ఇప్పుడు అక్కడ తారు డబ్బాలు ఉన్నాయి. అక్కడ దానిని బస్సు షెల్టరుగా ఉపయోగించుకుంటే బాగుంటుంది. అట్లా చేయమని కోరుతున్నాను.. తరువాత ఈ కన్‌స్ట్రక్షను మీద కూడా ఎంక్వయిరీ చేయించమని కోరుతున్నాను.

శ్రీ ఎ. వెంగళరెడ్డి :—కన్‌స్ట్రక్షనులోగాని, డిజైనులోగాని లోపాలు ఉన్నట్టయితే వారిమీద తప్పకుండా చర్యను తీసుకుంటాను. దానిని బాగు చేయిస్తాను.

## PAPERS LAID ON THE TABLE

### Amendment to the Andhra Pradesh Civil Services (Disciplinary Proceedings Tribunal) Rules, 1961.

Sri M. Baga Reddy:—Sir, with your permission. On behalf of the Chief Minister, I beg to lay on the table a copy of the Notification issued in G.O. Ms. No. 88, G.A. (Ser.C) Department. dated 4.2.1980 containing an amendment to the Andhra Pradesh Civil Services (Disciplinary Proceedings Tribunal) Rules, 1961 as required under section 10(2) of the Andhra Pradesh Civil Services Disciplinary Proceedings Tribunal) Act, 1960

Amendment to the Andhra Pradesh Saw Mill (Regulation) Rules, 1969.

Sri M. Baga Reddy:—Sir, with your permission, on behalf of the Minister for Home and Forests, I beg to lay on the table a copy of the amendment issued in G.O.Ms. No. 357, F.&R.D. (For.III) Deparment , dated 5.5.1979, to the Andhra Pradesh Saw Mills(Regulation) Rules, 1969, and published at pages 218-221 in Rules Supplement to part-II of Andhra Pradesh Gazette issue No. 22, dated 14.6.1979, as required under section 68 of Andhra Pradesh Forest Act, 1967.

Notification issued under the Andhra Pradesh Land Revenue (Enhancement) Act, 1967.

Sri M. Baga Reddy:—Sir, with your permission, on behalf of the Minister for Revenue, I beg to lay on the Table a copy of the notification issued in G.O. Ms. No. 1506, Revenue, dated 18-12-1979 and published at page 171 in Part I of the Andhra Pradesh Gazette, dated 7th February, 1980 as required under sub-section (2) of Section 15 of the Andhra Pradesh Land Revenue (Enhancement) Act, 1967.

Notification issued under the Andhra Pradesh Land Revenue (Enhancement) Act, 1967

Sri M. Baga Reddy:—Sir, with your permission, on behalf of the Minister for Revenue, I beg to lay on the Table a copy of the notification issued in G.O.Ms. No. 1397, Revenue, dated 29-11-1979 and published at page 171 in Part I of the Andhra pradesh Gazette, dated 7th February, 1980 as required under sub-section 15 of the Andhra Pradesh Land Revenue (Enhancement) Act, 1967.

Notification issued under the Andhra Pradesh Land Revenue (Enhancement) Act, 1967

Sri M. Baga Reddy:—Sir, with your permission, on behalf of the Minister for Revenue, I beg to lay on the Teble a copy of the notification issued in G.O. Ms. No. 1149, Revenue, dated 14-9-1979 and published at page 132 in Part I of the Andhra pradesh Gazette, dated 31st January, 1980 as required under sub-section (2) of section 15 of the Andhra Pradesh Land Revenue (Enhancement) Act, 1967.

Amendment to Andhra Pradesh Bhoodan and Gramdan Rules, 1965

Sri M. Baga Reddy : —Sir, with your permission, on behalf of the Minister for Revenue, I beg to lay on the Table a copy of G.O. Ms. No. 1499/ Revenue/dated 14/12-1979 relating to the amendment to rule 2 (d) Andhra pradesh Bhoodan and Gramdan Rules, 1965 and published at page 22 of part II of the Andhra Pradesh Gazette dated 3-1-1980, as required under section 34 (3) of the Andhra Pradesh Bhoodan and Gramdan Act, 1965.

Amendment to the Andhra Pradesh Excise (Arrack Retail Sale Special Conditions of Licences), Rules, 1969.

Sri M. Baga Reddy:—Sir, with your permission, on behalf of the Minister for Roads and Buildings, I beg to lay on the Table a copy of the amendment made to the Andhra Pradesh Excise (Arrack Retail Sale Special Conditions of Licences) Rules, 1969 issued with the Government Memorandum No. 4387/T2/78-8, Revenue, dated 28-4-1979 and published at pages 1-2 in rules supplement to Part II of Andhra Pradesh Gazette dated 17th May, 1979 as required under sub-section (4) of Section 72 of the Andhra Pradesh Excise Act. 1968.

Annual Administration Report of the Andhra Pradesh

Khadi and Village Industries Board, for the year 1977-78.

Sri. P. Seshavataram:—Sir, I beg to lay on the Table a copy of the Annual Administration Report of the Andhra Pradesh Khadi and Village Industries Board for the year 1977-78, as required under sub-section (2) of the Section 22 of the Andhra Pradesh Khadi and Village Industries Board Act, 1958.

re: Amendments to the Andhra Pradesh Motor Vehicles Rules, 1964.

Sri A. Vengal Reddy:—Sir, I beg to lay on the Table under sub-sectson (3) of Section 133 of the Motor Vehicles Act, 1939, a copy in each of the following notifications issued in the G.Os. containing amendments to thh Andhra Pradesh Motor Vehicles Rules, 1964;

| Sl. No. | G. O. No. and Date | Date of publication in the Andhra Pradesh Gazette. |
|---|---|---|
| 1. | 177, T.R. & B. Dept., dt., 24-21979 | 19-4-1979 |
| 2. | 185, T.R. & B. Dept., dt. 1-3-1979 | 3-5-1979 |
| 3. | 221, T.R. & B. Dept., dt. 12-3-1979 | 19-4-1979 |
| 4. | 223, T.R. & B. Dept., dt. 12-3-1979 | 19-4-1979 |
| 5. | 347, T.R. & B. Dept., dt. 12-3 1979 | 14-9-1979 |
| 6. | 435, T.R. & B. Dept., dt. 2-5-1979 | 14-6-1979 |
| 7. | 447, T.R. & B. Dept., dt., 5-5-1979 | 21-6-1979 |
| 8. | 457' T.R. & B. Dept. dt. 9-5-1979 | 21-6-1979 |

Notifications under the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963.

Sri A. Vengal Reddy :—Sir, I beg to lay on the Table copis of the notifications issued in the following G.Os. as required under sub-section (2) of Section 9 of the Andhra Pradesh Motor Vehiclee Taxation Act, 1963 ;

| Sl. No. G. O. Rt. No. and Date | Date of publication in the Andhra Pradesh Gazette. |
|---|---|
| 1. 1281, T.R & B. Dept., dt. 4-12-1978 | 5-7-1979 |
| 2. 9, T.R. & B. Dept. dt. 3-1-1979 | 4-1-1979 |
| 3. 220, T.R. & B. Dept., dt. 3-3-1979 | 22-3-1979 |
| 4. 323, T.R. & B. Dept., dt. 26-3-1979 | 19-4-1979 |
| 5. 324, T.R. & B. Dept. dt. 26-3-1979 | 19-4-1979 |
| 6. 432, T.R. & B. Dept., dt. 10-4-1979 | 19-4-1979 |
| 7. 439, T.R. & B. Dept., dt. 12-4-1979 | 26-4-1979 |
| 8. 540, T.R. & B. Dept., dt. 28-4-1979 | 3-5-1979 |
| 9. 570, T.R. & B. Dept. dt. 75-1979 | 5-7-1979 |
| 10. 670, T.R. & B. Dept. dt. 4-6-1979 | 5-7-1979 |

Mr. Deputy Speaker: —Papers laid on the Table.

## PAPER PLACED ON THE TABLE

re: Proposed Syllabus for first year B.Sc., Agricultural Engineering Course.

Sri M. Baga Reddy :—Sir, with your permission, on behalf of Minister for Agriculture and Law, I beg to place on the Table a copy of the proposed Syllabus for first year B.S.c., Agricultural Engineering Course in pursuance of Assurauce given while answering L.A.Q.-No. 1982 (Starred) answered on 20-9-1978.

Mr. Deputy Speaker:—Paper placed on the Table.

## STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

(Vide Assurance No. 817 Part 1

A Copy of the proposed syllabus for 1st year BSc. Agricultural Engineertng Course;

Credits 2(0+2)

FIRST SEMESTER ; Ist YEAR.

*Written English*:—Word order in sentence -use of articles use of prepositions-Use of tenses and agreement of verb with subject differnt types of sentence,simple,Complex and compound paragraphs composition in miniature- Effective sentences: Characterisation of Right works how words work, principle of usage' formal style-avoiding i tritection·

*Spoken English*:–Reading short passages with proper stress, rhythum and intronation (Extensive practice) - Discription and speech with reference to reading comprehension of spoken english through exetensive practice with audivisual aids like tapes and language discs - familiarising
12-20 p.m. the students with different types of accent and proncunciation.

ENGLISH-II

SECOND SEMESTER : IST YEAR. *Credits* 2 (0 + 2)

*Written English*:—Writing of letters : Official and business Reportingof lectures and passages - writing of papers or short essays on given subjects - Improving vocabulary : Improving recognition vocabulary, work analysis, improvinn active vocabulary-synopses and summaries, the summary, summary a note taking paragraph summaries procedure, in writing summaries, summaring a long article - Grammatical conventions brief review: work order, sentence structure, forms of words, puntuation, mechanics: spelling abbrevations, use of capital letters, use of italics etc. Transformation of sentences and synthesis-Technical writing

*Spoken English*:-Reading in the class papers of technical and general importance during the class-improvement of debating skills dictation tests-Use of idiom, suffix and prefix and one word substitutes-group discussion-Comprehension and reporting of broken passages ; General scientific and technical-speaking on an anounced topic to install confidence and to help the student to acquire command over the language public speaking.

LIST OF BOOKS FOR REFERENCE.

1. Contemporary English Grammar, Structures and composition by David Green (Macmillan).
2. Hand book of general english by AN Kapoor and others.
3. Nesfield English grammar, composition and usage by Agarwala and FT wood (Macmillan).
4. Writing with a purpose (3rd Ed.) by James M. Ccg, rimmon (Houghton mifflin Co., Boston).
5. Writing and rewriting by Harry shaw harper and Row Publishers New York.

6. Writing and Researching term papers and reports; A new guide to students by Eugene Ehrillich and Daniel Murphy (Aeantam Desk Edition).

*Mathematics-I* Course No. AE(M)101

1st-year

I - Semester Ist year. (2+1) 3 Cr. Hrs.

Course Outlines: Algebra, Trigonometry vectors and differential equations.

Course outlines. 1. Vectors : Concepts of vectors and scalars with physical example. Alegebrac laws of vectors additions, substructions, scalar and vector products of two, three and four vectors and their meaning in mechanics and engineering studies (work momentum, movement of a force etc.)

*Books*. 1. Vector analysis.
By. K. Lakshminarayana.

2. Vector and Tensor Analysis.
By. Speigel.

2. *Dffierential Equations*: Formation of differential equations. Solutions of first order differential equations by variables separable method and exact differential equations. Linear second and higher order differential equations with constant co-efficients and particular integrals when the denominator does not vanish. Applications of these in mechanics.

*Books*: 1. Differential equations.
By S. Narayan.

2. Differential Equations.
By E. T. Piaggio.

3. *Algebra*: Partial fractions including Heavy sides rules for linear factors-Elementary notions of converagence and divergence of an infinite series by Ratio and comparison tests-Bionomial theorem-expansion for any index evaluation of middle term for any indenx Evaluation of indent term and general term.

4. *Trigonometry*: Complex numbers and their representations Demoiver's theorem and its applications. Exponential logaritumic Circular and Hyperahokie functions of a complex variable separations into real and irraginary parts.

*Books*: 1. Engineering Mathematic Vol I. By Venkataraman.
2. Highee Algebra By Hall and Knight.
3. Trigonometry Part-II. By S.L. Liney.

Mathematics-II Course No. AE(M) 102.

**1st-year**

II - Semester Ist Year. (2+1) 3 Cr. Hrs.

Course Title : *Calculus and Co-ordinate Geometry*

**Course Outlines.** 1. Successive differentiations-standard forms leibrite's The orom. Expansions Taylor's and Maclamins series. Indeterminate forms' 'L' Hospital rule.

Applications : Equations of Tangent and normal Angle of interc-section of two curves. Length's of tangent, Normal subtangent and subnormal. Rate measure Errors and approximations maxima and minima-curvature in certesian-parametric form.

2. Methods of integration by substitution and by parts, rational integration of Algebraic, Trigonometric, logrithem exponential functions etc.

3. Co-ordinate geometry (Two dimensions) Difintion of a conic section standard equations standard equations of parabola ellipse-Hyper-bola and rectangular Hyperbols, Tangents, Normal, poles pollars for the above conic-sections parametric representation, conjugate-diameters and asyptsates.

*Books* : 1. Calculus.
By Manic Veachum Pillay.
2. Engineering Mathematics Part-II
By Shantinarayana and
K. Venkatesham.
3. Engineering Mathematics V. I.
By Vankataraman.

*Books recommended for reference work* :

1. Theory and problems on vector analysis
By H.C Sindha and J. C. Sharma.
2. Vector Analysis : By B. R. Thakur, H. C. Shinha, S.P. Nigam and J. C. Sharma.
3. Vector and Tensor Analys By H. Lass.
4. A Text Book of Algebra By B. R. Tahakur, H.C. Singh, B. L. Agarwal and V.B. Johri.
5. A Text Book of Co-ordinate Geometry By D. K. Jha, H.C. Sinha, J.C. Sharma and V. S. Gupta.
6. Trigonometry by B. R. Thakur.
7. A Text Book of differential calculus By S.P. Nigam, H.C. Sinha and J. C. Sharma.
8. Textbook of integral calculus By H.C. Sinha, V. B. Johr and T. R. Prabhakar.
9. Mechanics for Engineering students By P. D. S. Verma.
10. Engineering Higher Mathematics By P.D.S. Verma (Publisher) Lyall Book Depot. Ludhiana, Delhi.

PHYSICS I:–Course No. AE (P) 101
1st-year -I Semest Credit Hours
(2+1) 3 Hours.

*Course Outlines* :

Theory :

1. Conservation of energy : Conservation Force, relation between froce and potential enrgy. Conservation of mechanical energy. Work

done by non-Conservative forces-Loss of mechanical energy. Principle of equivalance of mass and energy.

2. *Conservation of Linear momentun* :—Central of massmotion of centres of mass, Linear momentum of a particle and a system of particles. Conservation of linear momentum applications.

3. Fluid Dynamics : Characteristics of fluid flow. Stream lines Equation of continuity. Bernouli's equation and condition of its applicability, venturi and flow measurement, applications.

4. *Rotational Dynamics* :—Vector relation between linear and angular velocity. Torque angular momentum and their vectorial nature. Kinetic energy of rotation, concept of rotational inertia Calculation of inertia and perpendicular axe-workdone in rotation. Simultaneous translation and rotational motion of rigid body. Conservation of angular momentum.

5. Elasticity:–Hooke's law, young's modulus and its determination by Searli's method. Bulk modulas, rigidity modulus and their relation with young's modulus. Elastic limit and yielding point. Determination of rigidity modulus by Toraion method.

6. Surface Tensions :—Intermolecular forces, and surface tension, surface energy, capillansy, derivation of ascent formula, angle of contact and the shape of liquid minisus. Determinaion of surface tenion by capillary rise method. Ploughing and its importance in soil, water conservation.

7. Kinetic theory of Cases :—Concept of an ideal gas. Calculation of gas pressure on the kinetic theory. Root mean squares speed of a molecule, kinetic interipritation of temperature, and Boltzman's constant Equipartision of energy- specific heats of a gas. Ratio and difference between two specific heats of a gas. Adiabatic gas equation. Mean-free path. Brownin movement. Vanderwall's equation of State Critical volume, temperature and pressure and their relation with the constants of vander-wall's equation. Boyle's temperature joule Thomson effect. Temperature of inversion in terms of Vanderwalls' constants.

8. Heat : Isothermal and adia-batic operations, equations of an. adiabatic, work done by a gas during isothermal and adiabatic expannsion. Determination of game /by element and Desorme' methods Reversible and irrversible processes. The carnot cycle and carnot engine

Efficiency of heat engine in terms of temperature of source and sink, Petrol, diesel steam engines. The mechanical equivalent of heat, Joulers and callender and harn's method for determination of J. Newton's law of coolling . Specific heat determination by the law of coolling.

*PRACTICALS :—*

1. Moment of Inetia by Bifilar suspension.
2. Moment of Inretia by Fly wheel.
3. Youngs modulus by Searle's method.
4. N. Torsion method (Static method).
5. Surface tension by capillary rise method.
6. Thermal conductivity of a good conductor by Searle's method.
7. Thermal conductivity of a bad conductor by Lee's method.
8. (Gamma) by element's and desorte's method.
9. Specific heat by Newton's law of cooling.
10. Viscosity by poiseuilles method.
11. Bulk-density of soil.
12. True density of soil sample.

PHYSICS-II Course No. AE (P) 102

II Semester 1st year Credit

Course (2 +1) 3

*Course outlines ;*

*Theory.*

1. Oscullations :—Simple Harmonic Oscillator, differential equation governing speed, acceleration and period of particle under simple harmonic motion. Thorsional pendulum compound pendulum, combination of two simple harmonic motions of same frequency but in perpendicular directions. Lissajens figures. Damped and forced oscillations and reasonance.

2. Sound :—Waves, transverse and longitudinal, phase velocity and wavelength, characterlistics of wave motion V-n relations, Newton's formula for the velocity of sound in gases, laplace correction, effect of dersity pressure, temperature, wind-velocity and humidity-stationary waveand progresses waves. Laws of vibration of stings, fundamental and harmonic of a vibrating string, sonometer, Melde's expit. Determ nation of Velocity in air by reasonance method-Velocity of sound in rod by Kunts tube expo-sound measurement units-Doppler.s effect-Phenomennon of heats-mach number.

3. Optics : Photometeru, Luninous intensity , illuniation, Lumnious flux and their units. Flicker and Lummar Brodhan photometers.

Combination of two thin lenses separated by a distance. Defects of images. Acharomatic combination of lenses Huygen's eye pieces.

Inferenc :—Qualitiative treatment of Huygen's principal and young's experiment.

Intensity of interference pattern in young's expt. Interferene from thin films. Transmitted and reflected Newtone's rings. Michelson's interferometer.

*Diffraction* :—Freasnel and frautoffer differaction-Fresnel differenction at a st. edge. Fraunhofer differaction at a single slit and double slit. Fraunhofer diffraction at a circular Resolving power of a telescope.

*Prisna Spectorgraphy* :—Dispersion through a prism, Disperision without deviation and deviation without dispernsion, dispursive power constant deviation spectroscope. Production of pure spectrum spectrometer and its uses. Types of spectra, ultra violet and Infra and radiasions, complete range of the electromuguetic radiation. Absorpation and emission spectra and their analysis. Phosphorescence and Fluorecence.

*Gratimg and Spectra* :—Differaction due to multiple slits. Plane diffraction grating. Measurement of wavelength of light. Resolving and dispuration powers of a grating X-ray diffraction Bragg's law.

*Polarisation* :—Plane polarisation, polariod, polarisation by reflection. Double refraction, construction of a Nicol prism. Circular polurisation, quarter wave plate. Elliptical polarisation. Optical activity and half share polarimeter.

*Practicals*:

1. g. by compound pendulum.
2. Velocity of sound in air-by resonance tube.
3. Verification of laws of vibration of strings (Sonometer)
4. Melde's experiment.
5. Velocity of sound by kundt's tube.
6. Determination of wave length of mono-chromatic light by Newtons' rings experiment.
7. Resolving power of telescope.
8. Spectrometer-i-d curve Determination of refractive index.

9. Determination of using place transmission grating. (Normal incidenes)
10. Determination of specific rotation using polarimeter.
11. Determination of angle of minimum deviation for various colours of spectrum refractive index of the prism.
12. To verify the relation between volume of air and the frequency of note that produced resonance with it.

COURSE TITLE GENERAL CHEMISTRY

CHEMISTRY-I : Course No. AE (C) 101 I year I semester Credit House (2 1) 3.

*Course outlines*

*Theory:* Atmoic structure-Chemical bondings-Electronic theory of valancy Kinetic theory of gases Radio activity Isobopes Isohars Radio active istopes and their uses in Agriculture of Technology of Water Boilen feed Water Hardness temporay and permanent Boiler scales their formation water softening Lime and soda methods, Phosphate treatment-Demineralisation Boiler Correosion, Dissolved gases dissolved salts-Foaming and priming Physical and Chemical properties and classification of insultating materials Principles of measurement of dielectric constants. Fuels soild, liquid and gaseous fuels Nuclear energy Fission and fusion of Atomic nuclei-Sources of nuclear fuels Explosive and Rocket fuels.

*Practicals* : Irrigation water analysis Determination of total soluble salts Determination of salts in irrigtion water by conductivity method Determination of Carbonates and bicarbonates Determination of Cholorides Determination of Calcium Determination of sodium-sodium and Sulphates Determination of Sodium absorption ratio Measurement of Surface tension and Viscoity PH meter and determination of PH-Estimation of Na,K, and Ca, by flame photometer.

*Chemistry-II*

Course No AE(C) 102 I year II Semester.

Credit House (2-1)3

Course Title : Physical and Inorganic Chemistry

Course Outlines :

*Theory* :

1. Phase rule and its application to the following systems :

(*a*) Water (*b*) Carbondioxide (*c*) Binary metallic and iron and Carbo

2. Thermochemistry-Internal energy and Enthalph Hess law Heat of combustion with Bomb calorimeter

3 Chemical equilibrium and Chemical kinetics.

4 Electro Chemistry and corrosion and electrochemical theories on corrosion.

5 Meterogenous catalysis theries and industrial applications.

6. Surface chemistry adsorption, types of adsorption longmier adsorption Isotherms Gaseous films on solids.

7. Modern concept of acids bases PH buffer solutions.

8. Transitional clements General principles and processes involved in metullergy Properties and uses of important alloys and intermetallic compunds Glass and Certemics Cements, Mortars and clays. Lime and gypsum materials, their properties with respect of agricultural usages Non ferrous alloys Chemical composition Analysis and applications-Semix conductors (i.e.) Sillicon, Germanium Selenium.

*Practicals*:—Qualitiative analysis of Acid and basis radicals Volumentric analysis-Redox reactions-Prepa·ation of standard solution of Oxalic acid-Titration of KM No4 x (COOH) 2-Estimation of Ferrious Sulphate-Indometry Estimation of Copper Sulphate Agrentometry: Estimation of Chlorides Gravimentric estimations: Sulphates-Iron Calcum-Magnesieum.

Course No. State-Math 100 Ist Year II Semster Credist (11)2
Title of the Course Elements of Statistics

Definition and scope of statistics Collection, classification and tabulation of data; frequency distribution; Diagramatic and graphic representation of Data: Measures of Central tendency; measures of dispersion, concepts Nuee Hypothesis, levels of signficance, degrees of freedom Statistical population, sample testa of significance; standard normal deviate test; test for one sample and two F-Test, simple corretion and regression.

*Practical.* Problems of different aspect covered in theory.

## AGRONOMY-I

Course No. AE(Ag) 101 Credits (1=1)2 Hrs.

Course title: Whether and Soil Incrop Production
I year Semester.

*Theory*:

Development of Agriculture as a Science-Weather and its importance in Agriculture-Agricultural Seasons-Soil physical properties-Tilltage and intercultivation Soil fertility and its management-Manures and

fertilisers Management of saline, alkaline and acidic soils. Crop rotation and mixed cropping in relation to soil fertility.

*Practicals* : —

Study of materiological instruments and their working. Tillage and intercultivation implements. Indentification of manures, fertilisers and green manure seeds and crops Methods of fertiliser application. Participation in farm operations and maintenance of practical records

Course title : Agicultural Botany Credits :(2+1)3

Course No. AE (AB) III.

— — Ist year I Semester.

*Course outlines* : —

*Plant morophology*:—Root and its modifications stem its modification leaf and its modifications flower. flower Polluiation and fertilization fruits types seeds. Structure and germination of few importance seed types.

*Seed production practicals*:—Field standards seed multiplication in cereals, pulses, oilseeds and fibres-moisture of the seed at the time of harvest-different methods of threshing of harvest different method of drying cleaning of grading-seed treatment methods of storage-detrioration of seed-longevity and vaibility of storage.

*Water relations*:—Differences, Osmasoses, absorption translocation and transpiration water requirement of plant factors affecting Water-requirement.

*Plant Ecology*:—Plant adoptration to enviornment Hydrophytes mesophytes and lerophytes vegetin types of India.

*Practicals* :—

Simple exersises on the above topics.

HORTICULTURE-I

*Course Title.* Principles of Horticulture.

Course No. 181 Credits 2(1+1)

Ist Year II Semister

*Definition.* Divisions of Horticulture-Importance and scope of Horticulture-area and production-nutritive economy of country.

Special features of tree crops-climatic requirements influence of temparature, light and humidity on the performance of tree crops. Horticultural Zones of India and Andhra Pradesh Root system of tree crops- soil characteristics selection of site for estiablishment of Orchards Planning Layout, Planning and Systems of planning.

*Propagation.* Sexual and Asexual methods, relative merits of these methods, Propagation by seed, cutting, layering, grafting, budding and

other vegetative propagation mehtods. Stock-scion relationship, Factors affecting the efficiency of asexal propagation.

Orchard culture, manuring irrigation and other intercultivation operations.

Training and pruning, objectives, common methods of training and pruning of fruit plants, disbudding, deblossoming fruit thinning, root prunning etc.

Factors effecting flowering, fruit set and fruit drop compatable pollinizers.

Test or maturity, harvesting, grading, packing storage and marketing of horticulatural crops. Plant growth regulators-their use in horticulture.

*Practicals* :

Study of the garden tools and implements preparation of seedbed, raising of seedlings and trsnsplaning, Vanamaho-stava

Propagation by various methods-Potting mixturres for different plants, methods of irrigation, Manurial practices followed in orchards.

Farm Forestry

Course No. 584 Cred lits 2(1+1)

Ist year I semester.

Forest resources and potential in Andhra Pradesh, India and World Classification of forest vegetation. Principles of Seed collection and treatment of forest trees, seeding and nursery practices, methods of conservation of forest resources. Effect of forest cover on the site Effect and methods of timber seasoning and preservation. Merits, and demertis of animal grazing in forest, tree soil interaction in relation of eclnogv.

*Practicals* :

Field trips. methods of raising forest nurseries, Miscroscopic examination and identification of wood specimens (commercial timbers).

I. Presentation of the Report of the Committee on Public Accounts;

Sri L. Narayana, Chairman, Committee on Public Accounts:

I beg to Present the following three reports of the Committee on Public Accounts;

(1) Fifth Report on Misappropriations, Losses, etc.

(2) Sixth Report on Supplementry Report of the Comptroller and Auditor General of India for the year 1975-76 (Civil)

(3) Seventh Report on Appropriation Accounts, Finance Accounts. Revenue Receipts and the Report of the Comptroller and Auditor General of India for the year 1975-76 (Civil).

Mr. Deputy Speaker:—Reports Presented.

2. Presentation of the Report of the Committee on Welfare of Scheduled Tribes:

Sri P. Jangan Naik:—Chairman, Committee on Welfare of Scheduled Tribes:

I beg to present the following two reports of the Committee on Welfare of Scheduled Tribes:

(1)Third Report of the Conmittee on Welfare of Scheduled Tribes on action taken by the Government on the recommendations of the Committee of the House to enqiure into matters relating to deficits and misappropriations, etc. in Girijan Cooperative Corporation.

(2)Fourth Report of the Committee on Welfare of Scheduled Tribes on Action taken by the Government on the reeommendation contained in the First report on Educational Facilities, Representation in Services, Medical facilities and other Soeio-economic schemes implemented for the Welfare of Scheduled Tribes of the Committed on Welfare of Scheduled Tribes (1976-77).

Mr. Deputy Speaker :—Reports Presented.

## GOVERNMENT BILL

### The Andhra Pradesh Appropriation Bill, 1980.

Sri G.Rajaram :—Sir, I beg to move.

"That the Andhra Pradesh Appropriation Bill, 1980 be taken into consideration."

Mr. Deputy Speaker —Motion moved.

శ్రీ పూాల సుబ్బయ్య :—అధ్యక్షా, ఈ బిల్లు ద్వారా ప్రభుత్వము 1562,92,79,200 రూపాయలు పొందుతుంది. మంచేదే. ఖర్చుపెట్టవలసిందే అభివృద్ధి కార్యక్రమాలపైన. కాని ప్రభుత్వ విధానం చూస్తూఉంటే దాని ఖర్చు వగైరాలు చూస్తూఉంటే అభివృద్ధి కార్యక్రమాలపైన పెద్ద దుబారా జరుగుతోంది వాస్తవ ఖర్చుకంటే అనేది స్పష్టమవుతుంది. అధ్యక్షా, చాల విషయాలు ప్రభుత్వం గమనంలోనికి తీసుకోకుండా ఉన్నది. ఒకటి. ఇప్పుడు కోస్తా ప్రాంతంలో నర్సాపూర్ బందరు మధ్యలో నూనె సహజవాయువుల నిక్షేపాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది మన రాష్ట్రానికే కాకుండా దేశం యొక్క నూనె కొరతను కూడా తీర్చే పరిస్థితిలో ఉన్నది. ఇది బొంబే హైకంటే కూడా పెద్దదిగా చెపుతూ ఉన్నారు ఎక్స్పర్ట్సు. ఇట్లాంటి దానిపైన

మనం వెంటనే చర్య తీసుకోవాలి. దానిపైన తగినటువంటి నిధులు ఖర్చు చేయాలి. కాని ఈ రోజు పేపరు చూస్తే ఈ నూనె సహజవాయువుల హెడ్ క్వార్టర్సు మద్రాసులో ఉంటుంది అని తెలుస్తోంది. మద్రాసులో హెడ్ క్వార్టర్సు ఉంటే సర్వాపూరంలో ఉండే నూనె నిక్షేపాలపైన ఆధిపత్యం చేయడం అంటే ఇది జరిగితే తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని భావించవలసి ఉంటుంది. ఇది ఈ రాష్ట్ర ప్రజల పరిస్థితులను బాగుచేసేదానికి, దేశ వ్యాప్తంగా నూనె కొరతను తీర్చేదానికి ఉద్దేశించిన ఈ నూనె సహజవాయువుల హెడ్ క్వార్టర్సు మద్రాసులో ఉండడానికి వీలు లేదు. ఈ ప్రభుత్వం దీనిని ఎలాంటి పరిస్థితిలోనూ ఒప్పుకోవడానికి వీలు లేదని అది విజయవాడలో ఉండాలని మనవి చేస్తున్నాను.

తరువాత డైవర్షన్ ఆఫ్ కృష్ణా వాటర్స్ టు రాయలసీమ.దీని విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ ఉన్నది. నేను ఢిల్లీ పోయి వచ్చాను. సి. డబ్లు. పి. డి. వారితో చర్చించాను. అక్కడ సెక్రటరీతో చర్చించాను. చౌదరిగారితోకూడా చర్చించాము ఈ రాష్ట్రానికి కేటాయించిన 800 టి.ఎం. సీటిలో ఈరాష్ట్రప్రభుత్వం సి. డబ్లు. పి. సితో ఆమోదించే పరిస్థితి లేదు. అని స్పష్టంగా చెప్పారు. మీకు కేటాయించిన నీరు 800 టి.ఎమ్.సి.ల నుంచే తీసుకుని మోడరనైజేషన్ ఆఫ్ కెనాల్సు. కె. సి. కెనాల్ కు వినియోగించుకోవాలని, 800 టి.ఎమ్.సి. లు రిజనరేషన్ ఆఫ్ వాటర్ చేసుకోవాలని, అంతకు మించి దొరకదని సెక్రటరీ చెప్పాడు, ఎడ్వయిజర్, ఇరిగేషన్ శ్రీనివాసమూర్తి చెప్పాడు, గనీఖాన్ చౌదరీగారు కూడా స్పష్టంగా చెప్పారు. కనుక ప్రభుత్వం వెంటనే ఒక రాజకీయ తీర్మానం చేయాలి - 800 టి. ఎమ్. సి. ల నీటిలో రాయలసీమ కరువు నివా
12-30 p. m. రణకు, మంచినీటి కొరత తీర్చడానికి 100 టి.ఎమ్.సి.ల నీరు కేటాయిస్తున్నామని. అందుకు అనుగుణంగా చేయకపోతే శ్రీశైలం రైటు కెనాల్ గానీ, శ్రీశైలం లెఫ్టు కెనాల్ గానీ రాదని మనవి చేస్తున్నాను. జూరాల ప్రాజక్టుకు 18.8 టి.ఎమ్.సి. నీరు ఇవ్వవలసిన విషయంలో ఇంతవరకు అక్కడికి రిపోర్టు రాలేదు. అందువల్ల ఈ కరువు ప్రాంతాలైన రాయలసీమకు, మహబూబునగర్ కు, గిద్దలూరు, మార్కాపురం, కంబం, ప్రాంతాలకు నీరు ఇవ్వాలంటే 800 టి. ఎ. మ్. సి. లలో 100 టి. ఎమ్. సి. లు కేటాయించి, వెంటనే కేంద్రానికి పంపిస్తే కేంద్ర ప్రభుత్వం ఆమోదిస్తుంది. లేకపోతే రాయలసీమకు నీరు లేదని, దానిని డిజర్టుగా చేసే అభిప్రాయంతో ఉన్నారని భావించవలసి ఉంటుంది. అంతే కాదు, రాయలసీమ ప్రజలు దీనిపైన చాలా ఆవేశంతో ఉన్నారు. వారు రంగంలోకి వచ్చారంటే పెద్ద ఎత్తున ఆందోళన జరుగుతుందని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. చేతులు కాలేక ఆకులు పట్టుకున్న సామెతలాగా చేయకుండా వెంటనే చర్య తీసుకొని, నీటిని కేటాయిస్తుందని, ప్రభుత్వం పోయి సి.డబ్ల్యు.పి.సి. లతో మాట్లాడి వారి ఆమోదం తెస్తుందని భావిస్తున్నాను. 1974 లోనే నేషనల్ ఫెస్టివల్సు ఉత్తర్వును బీడి, సిగార్ కార్మికులకు ఎక్స్టెండ్

చేస్తూ జి.ఓ.ఎమ్.ఎస్. నెం, 784 చేసారు. 1-9-76 లో జి. ఒ. విడుదల చేశారు. జరిగింది ఏమంటె బీడీ యజమానులు హైకోర్టులో రిట్ వేసారు. అడిట్ పెండింగ్‌లో ఉంది. ఇది 1976 నుంచీ ఉంది కాబట్టి కేసును మనం అడ్వాన్సు చేయించవచ్చు. 30 లక్షల నుంది బీడీ కార్మికులు ఉన్నారు. వారి జీవిత పరిస్థితులు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. ప్రభుత్వం వెంటనే ఆ కేసులో తగు శ్రద్ధ తీసుకొని ఎడ్వాన్సు చేయించి తీర్పు వచ్చేటట్లు చేయించాలని కోరుతున్నాను. ప్రభుత్వం ఈ విషయంలో కదలాలి, కేసును ఎడ్వాన్సు చేయించి బీడీ కార్మికులకు న్యాయం చేయించాలి. మార్కాపురంలో పలకల పరిశ్రమలో 8 పండగ సెలవులు ఇవ్వడం లేదు. జి. ఒ. అమలు చేయడం లేదు. జి. ఒ. వెంటనే అమలు అయ్యేటట్లు ప్రభుత్వం పూనుకోవాలి. ముఖ్య మంత్రిగారు కొన్ని హామీలు ఇచ్చారు. ఆ హామీలు వారు నిలబెట్టుకోవాలి. వారి షష్టిపూర్తి సందర్భంలో ఏలూరులో విద్యార్థుల పైన ఎలాంటి కేసులు ఉన్నా వాటిని ఉపసంహరించుకుంటామని అన్నారు. అయితే కేసులు జరుగుతున్నాయి. ఉపసంహరణ జరగలేదు. ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకొని ఆ కేసులు ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. విజయవాడ భాస్కరరావు పేటలో ఫైరింగు అయింది. జుడిషియల్ ఎంక్వయిరీ చేయించమంటే మెజిస్ట్రేరియల్ ఎంక్వయిరీ వేశారు. ఆ రిపోర్టు ఇంత వరకు రాలేదు. సి. పి. ఐ., సి. పి. ఎం., కార్యకర్తలపైన స్థానికంగా 307 సెక్షను క్రింద కేసులు పెట్టారు. అది కూడా ఉపసంహరించుకుంటామని ఒక సందర్భంలో చెప్పారు. ఇంతవరకు జరగలేదు. అది కూడా ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. చల్లపల్లిరాజా భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నది-ఎందుకంటే మినహాయింపు తీసివేయబడ్డాయని. ఆ ప్రభుత్వ భూములలో-పక్కలగడ్డ దగ్గిర హరిజనులు భూములు లేకుంటే, ప్రభుత్వంఇళ్ళ స్థలాలు ఇస్తారు అన్నారు అని ఆ పేదలు ప్రభుత్వ భూములలో ఇళ్ళు వేసుకొన్నారు. ఆ ఇళ్ళను జమీందారు కొడుకులు కాల్చివేసినారు. జమీందారు కొడుకుల మీద కేసు పెట్టకుండా హరిజనులమీద పెట్టారు. ఆ కేసు ఉపసంహరించుకుంటాము అన్నారు, చేయలేదు. మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చండి. ఇది ప్రజా స్వామ్యంలో సరైన చర్యగా వుంటుంది. ప్రభుత్వం తాను ఇచ్చిన హామీలను నెరవేర్చడం మంచి సాంప్రదాయం అవుతుంది. ప్రభుత్వం వెంటనే కదిలి ఆ కేసులను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. ధర్మసాగర్ నుంచి హనుమకొండకు మంచినీరు సప్లయి చేస్తున్నారు. అక్కడ ఒక మీడియమ్ ప్రాజక్టు ఉంది. దానికి నిధులు కేటాయించరు. కేటాయించిన నిధులు ఖర్చు చేయరు. పని ప్రారంభించరు. ఒక ధోబీ ఘాటు ఉంది. దానికి కలెక్టరు రూ. 50 వేలు మంజూరు చేశారు. కానీ ఖర్చుపెట్టరు. ఆ గ్రామంలో కోపరేటివ్ సొసైటీ ఉంది అది సక్రమంగా నడవకుండా చేస్తున్నారు. మంత్రి హయగ్రీవాచారి దీనికి అడ్డుపడుతున్నారు-అని అందరూ చెపుతూ ఉంటారు. ధర్మసాగర్ గ్రామానికి చెందిన మంత్రి ఆ గ్రామానికి చెందిన మంచి పనులలో అడ్డు తగులుతున్నారంటే దాని అభివృద్ధిని వారు ఆ విధంగా కాంక్షిస్తున్నారా అనిపిస్తున్నది. ధర్మసాగర్ చెరువులో నీరు నిలబెట్టడానికి, దాని క్రింద నీరు పారించుకొని

సేద్యం చేసుకుంటున్న వారికి నీరు ఇవ్వకుండా ఆగిపోయింది. వారికి నష్ట పరిహారం ఇవ్వడానికి 40 సంవత్సరాలు పట్టిందంటే రైతుల పరిస్థితి ప్రభుత్వం ఆలోచించాలి. ఆర్థిక మంత్రి ఈ 1500 కోట్ల బడ్జెటులో నుంచి అయినా వారికి ఇవ్వవలసిన నష్టపరిహారాన్ని ఇచ్చి రైతుల యెడల ప్రభుత్వానికి ఉన్న సుహృద్భావాన్ని నిరూపించుకోవాలని కోరుతున్నాను. ధర్మసాగరం రైతుల నుంచి అక్రమంగా రూ. 50, రూ. 100 చొప్పున వసూలు చేస్తున్నారని, ఆ విధంగా అక్కడి పట్వారీ రూ. 20 వేలు వసూలు చేశాడని తెలిసింది. కాని దానిపైన చర్య తీసుకోలేదు. కారణం అక్కడ మంత్రి ఉన్నారు. రోడ్ల విషయంలో ఫుడ్ ఫర్ వర్క్ క్రింద మంజూరు చేస్తే దానికి అడ్డుతగిలాడు. ప్రకాశం జిల్లాలో మంత్రి ఓబుల్ రెడ్డిగారు మార్కాపురంలో ఉన్నారు. అక్కడ ఇళ్ళు కట్టుకుంటున్నారు. అక్కడ బస్సు స్టాండు మంజూరుఅయింది. పునాది వేయడానికి రెండుసార్లు మంత్రి నిర్ధారణ చేసినా ఓబుల్ రెడ్డిగారు అడ్డంతగలడం వల్ల జరగడం
12 40 p.m. లేదు. అందువల్ల మంత్రివర్యులు ఇటు వరంగల్ లో చూచినా అటు ప్రకాశం జిల్లాలో చూచినా-చాలా చోట్ల ఈ మంత్రులు అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించడానికి బదులుగా, వారు సహాయం చేసే దానికి బదులుగా అడ్డం తగలడం చూస్తూ ఉంటే ఇది అభివృద్ధా? దీనిని మీరు కాంక్షిస్తున్నారా అని వారిని అడక్క తప్పదు. దీనికి మంత్రిమండలి, అందులో మన ఆర్థికమంత్రి తప్పకుండా సమాధానం చెప్పవలసిన పరిస్థితి ఉందని మనవి చేస్తున్నాను.

నల్లమడ డ్రెయిన్ గురించి చెపుతూ ఉన్నారు. నల్లమడ, నక్కలవాగు ఈ డ్రెయిన్ అభివృద్ధి గురించి డబ్బును కేటాయించండి, దీని వల్ల రైతులు దెబ్బ తింటున్నారు, నష్టపోతున్నారు అని గౌరవసభ్యులు సుందరయ్యగారు ఎన్నో సార్లు చెప్పారు. దీని గురించి అక్కడ రైతాంగము అంతా కదులుతున్నారు. ఆందోళన చేస్తున్నారు, ఎన్నో మహజర్లు పంపారు, మంత్రి మండలి దగ్గరికి వచ్చి చెప్పుకున్నారు. చెప్పుకున్నా చెవిటి వాడి ముందు శంఖు ఊదినట్లు అక్కడ నల్లమడ, నక్కలవాగు రైతుల యొక్క గోడు చెప్పడానికి వీలు కాకుండా ఉంది.

మనము విశాఖపట్నంలో స్టీలు ప్లాంటు పెట్టాలి, పెడతాము అన్నారు బాగానేఉంది. 1982కి పెట్టాలి. అయితే ఈ స్టీలు ప్లాంటుకు సరిపడే నీరు ఎక్కడి నుంచి తీసుకువస్తారు? రేవాడ నుంచా, ఎంత నీరు ఆలోచన చేయండి. ఏలేరు నుంచి తీసుకురావాలా? దీనిపైన మీరు కేటాయించిన డబ్బు రు. 4.50 కోట్లు. మీరు ఇప్పటి నుంచి రౌండ్ ది క్లాక్ గా డబ్బు ఖర్చు పెట్టందే 1982 సంవత్సరానికి స్టీలు ప్లాంటుకు తగిన నీరు కేటాయించలేరు. కాబట్టి, మీరు కేటాయించిన ఈ డబ్బు చాలా తక్కువ. తక్కువ డబ్బు కేటాయించారు, దీనిని అశ్రద్ధ చేస్తున్నారు. ఆ విధంగా చేస్తే తప్పకుండా పెద్ద పరిశ్రమ రు. 2,500 కోట్ల పరిశ్రమ, 50 వేలు, 60 వేలకు పైగా ఉద్యోగాలు, రాష్ట్రములో పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడే ఇంత పెద్ద ప్రాజక్టుకు మీరు అన్యాయం చేసినట్లుగా భావించ

వలసినటువంటి పరిస్థితి ఉంటుంది. కాబట్టి, వెంటనే మంత్రివర్యులు ఈ విషయంలో చర్యలు తీసుకోవాలి.

మెడికల్ ఉద్యోగులు, వారు తమ డిమాండ్సు గురించి ఇచ్చారు. వారు రివిజన్ ఆఫ్ పే స్కేల్సు గురించి చెపుతున్నారు. డాక్టర్సు కూడా చెప్పింది అదే రివిజన్ ఆఫ్ పే స్కేల్సులో అన్యాయం జరిగితే మేము దానిని రివైజు చెయ్యం అని చెప్పడం-అది ప్రభుత్వం వైపున న్యాయమా, అన్యాయమా? ప్రభుత్వమే ఆలోచన చేయాలి. ఒక అన్యాయం జరిగితే అ అన్యాయాన్ని సర్దుబాటు చేయండని కోరితే, మేము చేయమని చెప్పడం-డిస్క్రిపెన్సీ ఉంది ఒప్పుకుంటారు, అయితే దానిని సర్దుబాటు చేయరా? చేయమని అనడం న్యాయమా? కాబట్టి ప్రభుత్వం ఈ రివైజ్డు పే స్కేల్సు విషయంలో తప్పనిసరిగా న్యాయం చేయాలి. డాక్టర్సు వారు చాలా పెద్ద బుద్ధితో స్ట్రయిక్ విరమించి డ్యూటీలలో చేరారు. వారి ఎడల ప్రభుత్వం తప్పనిసరిగా సక్రమమైన చర్యలు తీసుకోవాలి. అదే విధంగా ఆ ఎంప్లాయీస్‌కి, వారి యొక్క రివిజన్ ఆఫ్ పే స్కేల్సు విషయంలో తగు విధంగా శ్రద్ధ తీసుకోవాలని, ఈ అప్రోప్రియేషన్ బిల్లు ద్వారా కేటాయించిన ఏ మొత్తాలను ప్రభుత్వం తీసుకుంటోందో, ఆ మొత్తాలను సక్రమంగా వినియోగింపచేసి దానికి ఈ రోజు వచ్చిందే, రవీంద్రభారతి విషయంలో మనందరికి తెలిసినదే రు. 12 లక్షలు అసలు దాని కట్టుబడి అయితే రు. 24 లక్షలు దానికి రిపేర్సు అంటే అసలు కంటె కొసరు ఎక్కువ అన్నట్లు ఇది ఏమిటి ? అందువల్ల దూబారా జరుగుతోంది. మీరు దూబారా జరక్కుండా సక్రమముగా ఈ డబ్బును ఆయా పద్దులపై ఖర్చు చేసి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. సుందరయ్య:— అధ్యక్షా, ఈ అప్రోప్రియేషన్ బిల్లు మీద మాట్లాడేటప్పుడు దీనిలో పెద్ద మార్పులు ఇప్పుడు చేయగలిగింది ఏమీ లేదు. బడ్జెటు ప్రవేశపెట్టినప్పుడే దీనికి ప్రయారిటీస్ గాని ప్లాన్ కాని లేదు. ఏదో డబ్బు వస్తోంది, ఏదో ఖర్చు పెడుతున్నామనే పద్ధతి ప్రకారంగా చేశారు. సరే, దాని మీద అనేక డిమాండ్సు వచ్చినప్పుడు బడ్జెటులో ముందు ఏవి ప్రతిపాదించారో వాటికి తప్ప మంత్రిగారు ఒక అడుగు కూడా ఏమీ ఆలోచించిన ధోరణి కనపడ లేదు. ఏమైనా, అరణ్య రోదనం అయినా మాది, కొన్ని విషయాలు మంత్రిగారి దృష్టికి తీసుకురావాలి. ఈరోజు, మన దేశములో, ఏదో మేము ఇచ్చాము, వరల్డు బ్యాంకు ఇస్తుంది అని సమాధానాలు ఏమయినా చెప్పవచ్చు. ఈ బడ్జెటుకు పెద్ద సాంక్టిటీ ఏమీలేదు. మీరు ఎప్పుడూ రీ అప్రోప్రియేషను అని చెప్పి 10 శాతం చొప్పున చేస్తారు. సప్లిమెంటరీ గ్రాంట్సు అని చెప్పి కొన్ని పూర్తిగా మానేసి కొన్ని వదలి వేస్తూ ఉంటారు. ఈ బడ్జెటు పాస్ చేశాము అన్నంత మాత్రాన దానికి పెద్ద విలువ ఉంటుందని నేను అనుకోను, ఇక్కడ వచ్చిన విమర్శను బట్టి దేనికి ప్రయారిటీ ఇవ్వాలి అనేది చూడాలి. మీరు ఇంకో సప్లిమెంటరీ బడ్జెటు అనండి ఇంకోటి అనండి, ఏదయినా తీసుకురావచ్చు. దీనిని దృష్టిలో పెట్టుకొని గవర్నమెంటుకు కొన్ని సూచనలు, వాటికి విలువ ఉన్నా

లేకపోయినా ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకొని చెప్పవలసి వస్తుంది. గత సంవత్సరం నుంచి ఈరోజు వరకు విపరీతమైన వర్షాభావం వల్ల త్రాగే దానికి నీరు లేదని అన్ని జిల్లాల నుంచి వస్తున్నది. అందుచేత దానికి ప్రయారిటీ ఇచ్చి చేయాలి, బడ్జెటులో ఏవో కేటాయించాము అనేది సమస్య కాదు. మిగిలిన అన్ని డిపార్టుమెంటుల నుంచి తగ్గించేసి, కొత్త స్కీముల నిర్మాణం వాయిదా చేసి, వీలైతే అన్నిటిని వాయిదా వేసి మంచినీటి సమస్యకు మొదటి స్థానం ఇచ్చి అవసరమైన చర్యలు తీసుకోవాలి. ఏదో పట్టణాలకు విపరీతంగా ఇవ్వడం సమస్య, ఇంకొకటి అనండి. అసలు త్రాగేదానికి కూడా నీరు లేని పరిస్థితి ఉంటే రోడ్లు అంటుంటే, వాటిని ఆపుచేయండి కొంత కాలం. మిగిలిన అనేక స్కీములు ఆపు చేయండి. భవనాలు ఎందుకు కడతారో నాకు అర్థం కాదు. ఇప్పుడు 30 ఏళ్ళుగా గడిపాము ఈ శాసనసభ పెట్టుకొని. ఇబ్బంది ఏమీ లేదు. పెద్ద భవనం కాని సరిపోదని మీరు 500, 600 మెంబర్సును కొత్త శాసనసభకు తీసుకురాబోయేది లేదు. రూ. 1.50 కోట్లు ఖర్చు పెట్టి భవనం కట్టే బదులు ఆ డబ్బుతో మినీ ఎలక్ట్రిక్ బోరింగు వేసి మెట్ట తాలూకాలలో దానికి విద్యుచ్ఛక్తి ఇస్తే-బోరింగు వేసిన చోటల్లా నీళ్లు అడుగున ఉండిపోతున్నాయి కాని పైకి రావడం లేదు. అక్కడ బోరింగు వేసి ఎలక్ట్రిసిటీ ఇస్తే రు. 30 వేల అవుతుంది. ఆ రకంగా ఇస్తే 450 గ్రామాలకు ఈ సంవత్సరములో ఈ రు.1 50 ఖర్చుచేస్తే సరిపోతుంది ఈ రు. 1.50కోట్లు భవనాలకు తగలేసేదానికన్నా ఆ బావులకు ఇస్తే బాగుంటుంది. ఇంక రోడ్లు. వాగ్దానాలు చాలా చేయవచ్చు. ఇచ్ఛాపురం నుంచి తడ వరకు రు. 200 కోట్లు ఖర్చు పెట్టి కోస్తా రోడ్డు వేస్తాము అంటే ఉన్న రోడ్లకే దిక్కు లేదు. కోస్తా రోడ్డుకు రు. 200 కోట్లు అని ఇప్పుడు ఖర్చు పెడతాము అంటే అది వేసేటప్పటికి రు.500 కోట్లు అవుతుంది. ఎందుకు వచ్చిన ప్లాన్స్ ఇవి? బడాయికి చెప్పుకొనే ప్లాన్సు తప్ప ఆచరణలో వచ్చేవి కాదు. ఏమైనా సరే మా ప్రభుత్వం అనుకుంది మేము చేస్తాము అంటే ప్రస్తుతానికి మేము చేయగలిగింది ఏమీ లేదు. మీ పార్టీలో ఉన్న వారు, ప్రతిపక్షంలో ఉన్న వారు రోజూ అడుగుతున్నది ఏమిటి? త్రాగే దానికి నీరు లేదు ఒకటి రెండు మైళ్ళు వెళ్లి తెచ్చుకోవలసి వస్తోంది, పశువులకు కూడా త్రాగేదానికి నీరు లేదు అంటున్నారు. దీని కోసం మిగిలిన అన్ని పనులు వాయిదా వేసి ముందు త్రాగే నీటి కోసం ఖర్చు పెట్టాలి. దీనికి కావలసిన విద్యుచ్ఛక్తి ఇచ్చే బాధ్యత గవర్నమెంటు తీసుకోవాలి. ఈ బడ్జెటులో ఇది చాలా అవసరం, ఇది చేయమని నేను కోరుతున్నాను. దీని కోసం భవనాల నిర్మాణం వెనక్కి నెట్టినా ఇబ్బంది లేదు. ఇరిగేషన్ మంత్రిగారు చెప్పారు, మేము పెద్ద స్కీములను తీసుకున్నాము. ఇప్పటికే కొన్ని వేల కోట్లు ఖర్చు పెట్టాము, ఇంకా రు.1500 కోట్లు కావాలని చెప్పారు. ఈ నాటి అంచనా రు.1500 కోట్లు అంటే ఎప్పటికి పూర్తి అవుతుంది? పూర్తి చేసే దానికి వారు ఏటేటా ఖర్చు పెట్టేది రు.125 కోట్లు, ఆ ప్రకారంగా చేసుకుంటూ పోతే ఇంకో పదేళ్ళు పడుతుంది. ఈ 10 ఏళ్లలోపల ఈ రు.1500 కోట్లు రూ.3000 అవుతుంది.అందుచేత ఏదో ఊరికే ప్రాజెక్టులు తీసుకున్నాము ఇంకా కొత్త ప్రాజెక్టులుతీసుకుంటామని చెప్పడంతప్ప ఇదివరకే తీసుకున్న అత్యవసర ప్రాజెక్టులు

పూర్తిచేయవలసిన ప్రాజెక్టులకు ఖర్చుపెట్టి,మిగిలినవి వెనక్కినెట్టికొంచెము ఎక్కువ వాయిదా వేయడం మంచిదని చాలా పర్యాయములు చెప్పాను, మరల ఇప్పుడు ఇంకొక పర్యాయం చెపుతున్నాను. ఇప్పుడు పూల సుబ్బయ్యగారు గట్టిగా చెప్పారు. రాయలసీమ ప్రజలు బ్రిహ్మాండముగా ఆందోళన చేస్తున్నారని ఆయన చెప్పారు. అది కొత్త సంగతి ఏమీ కాదు. కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టుకు బదులు నాగార్జునసాగర్ ప్రాజెక్టు వస్తే ఆంధ్రి, తెలంగాణా ప్రాంతానికి ఉపయోగపడుతుంది మద్రాసుకు కాకుండా, కడప రాయలసీమ జిల్లాలకు ఇస్తామని చెప్పారు. మనము వాగ్దానము చేసి 80 ఏళ్లు కావస్తున్నది. దానికి ఏమైనా చర్య తీసుకున్నారా అంటే ఏదో బచావత్ కమిటీ అని, ఆ కమిటీ అని స్కీమని అంటున్నారు. దానికి అనేక పర్యాయములు ముఖ్యమంత్రిగారితో చెప్పాము, ఈ కొత్త మంత్రివర్గం వచ్చిన తరువాత 1978లో చెప్పాను. దానికి రాయలసీమకు నీరు ఇవ్వకుండా నేను మద్రాసుకు నీరు తీసుకుపోయే సమస్య రానివ్వనని అన్నారు. సరే, బాగానే ఉంది. నాకు మద్రాసుకు నీరు రానివ్వకుండా పోవడమా లేదా అన్నది సమస్య కాదు, నాకు రాయలసీమకు నీరు కావాలి. ఇప్పుడు పూల సుబ్బయ్యగారు చెప్పారు. సి.పి. డబ్ల్యు. సి.పర్మిషను అన్నారు. రాయలసీమకు అదనముగా కావలసిన నీరు, అయిదు లక్షల ఎకరాలు ఇప్పుడు సాగు కావాలంటే ఇంతవరకు ఇచ్చినది కాకుండా అద 12.50 p.m
నముగా 50 టి. యం. సి నీరు కావాలి. ఎక్కడ నుంచి వస్తుంది ? మనం అనేక వాదనలు చేయవచ్చు. కాని ఢిల్లీలో వున్నవాళ్ళ బుర్ర వాళ్ళది, ఇక్కడ వున్న బుర్ర వాళ్లకు పనికిరాదు. అందుచేత వాళ్లకు చెప్పవలసింది ఏమిటి ? మనకు 80 టి.ఎం.సి. వస్తుంది. అందులో నుండి 50 టి. ఎం. సి. దీనికోసం ప్రత్యేకంగా ఎలాట్ చేస్తున్నాం, కృష్ణా డెల్టాలో ఇదివరకు రెండు పంటలు పండేచోట ఒక పంటే వుండడానికి మేము చేస్తున్నాం, అందులో కూడా గేరెంటీగా నాలుగు నెలలకు వచ్చే పంటకు ఇస్తున్నాం ఏమైనా సరే ముందు 50 టి.ఎం.సి. వాటర్ మేము ఇస్తున్నాం అని ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని ఎందుకు చేయకూడదు ? అది చేయకుండా ఏదో నాగార్జునసాగర్ కుడి కాలువ, ఎడమ కాలువ లైనింగ్ చేస్తే 400 కోట్లు ఖర్చు అవుతుంది అనే ఆలోచనలు చేస్తూ దానికోసం ప్రపంచ బ్యాంకుతో రాయబారాలు కూడా జరుపుతున్నారు. ప్రపంచ బ్యాంకు చేత మనం కాళ్లూ చేతులూ కట్టించుకొని మన అవసరం తీరే విధంగా రాయలసీమకు గాని ? ప్రకాశం జిల్లాకు గాని త్రాగడానికి మంచినీరు లేకుండా ఏదో సిమెంటు లైనింగ్ అని చేసి రెండవ పంటకు, మూడవ పంటకు కూడా గేరెంటీ చేసే పద్ధతి ప్రకారం వెళ్లడం అంటే ఏరకంగా ప్రియారిటీ వుంటుంది ? ఇక డ్రైనేజు విషయంలో కూడా ఏవో వాగ్దానాలు చేస్తున్నారు కాని ఆచరణలో మాత్రం శూన్యం. డ్రైనేజి కోసం ఒక్క దమ్మిడీ కూడా అదనంగా ఖర్చు పెట్టడంలేదు. ఏదో 4 కోట్ల 16 లక్షలు అని చూపించారు. కాని అక్కడ అదనంగా ఖర్చు పెట్టిన డబ్బు కనిపించడంలేదు. డ్రైనేజీ బోర్డువారు అనేక పర్యాయాలు చెప్పారు. మంత్రిగారు ఒప్పుకున్నారు, డిపార్టుమెంటు కూడా ఒప్పుకుంది. నల్లమడ గురించి

రైజ్ చేశారు. మంత్రిగారు వాగ్దానం చేశారు. ఏ విధమైన వాగ్దానాలు చేసినా అవి ఎస్యూరెన్స్ కమిటి చూసుకోవలసిందే తప్ప ఆ వాగ్దానాలు వాగాడంబరంగా మిగిలిపోయాయి కాని ఒక్కటి కూడా అమల్లోకి రాలేదు. 1968 లో మీరు డ్రైనేజీ టాక్సు వేసినప్పుడు రైతుకు డ్రైనేజి పనులు చేస్తామన్నారు. మీరు ఎంత డబ్బు ఇస్తే అంత డబ్బు మేము యిస్తాము. ఎడ్మినిస్ట్రేషన్ ఖర్చులు మేము పెట్టుకుంటాం. రిజర్వాయర్సు విషయంలో కొల్లేరు, ఉప్పుటేరు, బుడమేరు, కృష్ణా, గోదావరి డెల్టాలో ఇంప్రూవ్ చేయడానికి మేము ఖర్చు పెడతామని అన్నాం. కాని మేచింగ్ గ్రాంటు యివ్వలేదు. 38 కోట్లు వసూలు అయితే మొత్తం వందకోట్లు. అయినా ఇస్తే పదేళ్ళలోపల పూర్తి అవుతుంది ఈ సంవత్సరం పది కోట్లయినా ఇవ్వమంటే మాకు వరల్డ్ బ్యాంకు సంకెళ్ళు వేసింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు 1981 లో పూర్తి చేయాలి, అందుచేత ఇంకో దానికి ఖర్చు పెట్టలేము, డ్రైనేజి లేకుండా 20 లక్షల ఎకరాలు దెబ్బతింటుంటే మీరు చూస్తూ ఊరుకోండి అంటున్నారు. అందుచేత ఇలా కాదు, దేనికి ప్రెయారిటీ ఇవ్వాలో మీరు చూడాలి. మిగిలినవాటిని కొంచెం వాయిదా వేయండి మంచినీటి విషయంలోను, డ్రైనేజి విషయంలోను మీరు ప్రెయారిటీ ఇవ్వాలి. ఇరిగేషన్ ఏది ముందు అవసరమో ఎక్కడ ముందు అవసరమో వాటిని తీసుకోవాలి తప్ప ఇలా చేయకూడదు. ఇలా ఎన్నో చెప్పుకోవచ్చు. పన్నుల విషయాన్ని గురించి కూడా చెప్పవచ్చు. ఆ రికార్డులో చూస్తేగాని ఏమి కొలతలు ఉన్నాయో చెప్పలేము కాని భూమి శిస్తును పూర్తిగా రద్దు చేయడానికి మా కమీషన్ ఆలోచిస్తుందని రెవిన్యూ మంత్రిగారు చెప్పారు. అవన్నీ వచ్చిన తరువాత చేస్తాము అన్నారు. ఎంతకాలం ఆలోచిస్తారు ? మేము ఆలోచించడం లేదు, మేము చేయలేము అని స్పష్టంగా చెపితే అర్థం వుంటుంది కాని అనవసరంగా ఉద్యోగస్థుల మీద పడతారెందుకు ? ఫైనాన్స్ సెక్రటరి మీదనో, ప్లానింగ్ సెక్రెటరీ మీదనో పడతారెందుకు ? వాళ్ళు మీకు సజెషన్ ఇచ్చినందుకా ? మీకు వచ్చేది 30 కోట్ల కన్నా ఎక్కువ లేదు, లాండ్ రెవిన్యూ, నీటి శిస్తు అన్ని శిస్తులు కలిపినా మీకు 30 కోట్లకన్నా ఎక్కువ రాదు, దానిని పూర్తిగా మీరు రద్దు చేయండి. ఈ హరాస్‌మెంట్ తగ్గుతుంది. మీరు సేల్స్ టాక్స్ రూపకంగా మార్కెట్లోకి వచ్చినప్పుడు దాని మీద వేయండి అని చెప్తే అది అంగీకరించి వర్కవుట్ చేయమంటే చేస్తారు కాని దానికి మీనమేషాలు లెక్కించుకుంటూ కోటి మంది రైతులనుంచో లేక 70 లక్షల కుటుంబాలనుంచో వసూలు చేస్తాం, పాసు పుస్తకాలు ఇస్తాము అని చెప్పి రోజూ అల్లరి చేయడం తప్ప లాభంలేదు. దాని గురించి ఎంత కాలం ఆలోచిస్తారు ? రెండేళ్ళు నుంచి చెపుతున్నారు. 1978 లో మొదటి బడ్జెట్ వచ్చినప్పుడు గవర్నరు స్పీచ్‌లో చెప్పారు, ఇప్పటికి చెపుతున్నారు. ఎంతకాలం ఈ ఆలోచన ? ఇక పోతే నిరుద్యోగుల గురించి ఏమైనా చేస్తున్నారా అంటే అదిలేదు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించనంత కాలం మన రాష్ట్రంలో శాంతిభద్రతలు వుండవు. ఈ శాంతి భద్రతల విషయంలో వరంగల్‌లో జరిగిన దానిని గురించి నేను చెప్పదలుచుకో

లేదు కాని ఈ సందర్భంలో ఒక మాట చెప్పదలుచుకొన్నాను. సబ్-ఇన్‌స్పెక్టరును సస్పెండ్ చేస్తున్నామని ఈరోజు ముఖ్యమంత్రిగారు చెప్పారు. సబ్-ఇన్‌స్పెక్టరు ఏమి పాపం చేసాడో మాకు అర్థంకావడంలేదు. పై ఆఫీసర్ల ఆర్డర్సు లేకుండా ఉదయం నాలుగు గంటలకు ఎం. ఎల్. ఏ. క్వార్టర్సుకు వెళ్ళి సోదా చేయడానికి ఏ సబ్-ఇనస్పెక్టరుకైనా దమ్ములు ఉన్నాయా? దానికి బాధ్యులైనవారు ఒక పెద్ద పోలీసు ఆఫీసరా? లేక కాంగ్రెస్-ఐలో వచ్చిన తగాదాలో ఒక మంత్రి బాధ్యులా? వాళ్ళను సస్పెండ్ చేస్తే బాగుంటుందికాని అది చేయకుండా ఒక సబ్-ఇనస్పెక్టరును సస్పెండ్ చేస్తామంటే అది న్యాయమా? అప్పటికి సమయం మించిపోయింది, మేము జోక్యం చేసుకోలేకపోయాం. కాని నిజంగా పైనుంచి ఏ ఆర్డర్సు లేకుండా ఒక సబ్-ఇనస్పెక్టర్ తానే స్వయంగా కక్షసాధింపు చర్యగా ఇలాచేస్తే ఆయనను సస్పెండ్ మాత్రమే కాదు, డిస్మిస్ కూడా చేయండి, మాకు అభ్యంతరం లేదు. ఇది మా పార్టీ విషయంకాదు, మా పార్టీవారిమీద దౌర్జన్యాలు చేసేవాళ్లు, హత్యలు చేసేవాళ్ళు వున్నారనుకోండి, ఆ విషయం తరువాత మాట్లాడుకోవచ్చు. కాని ఇది పార్టీ విషయం. సురేందర్‌రావుగారు విప్‌గా పనిచేస్తున్నారు. తమ ఇంటికి ఉదయం నాలుగింటికి వచ్చి సోదా చేసారని వారు చెపుతున్నారు, పోలీసువారేమో తాము సోదా చేయలేదు ఎంక్వయిరి చేసామని చెపుతున్నారు. పోలీసులు ఎప్పుడూ అట్లానే అంటారు. వాళ్ళు చేసిన తప్పులు అంగీకరించిన సంఘటన ఒక్కటికూడా లేదు. కాంగ్రెస్-ఐ పార్టీ విప్‌గా వున్నటువంటి వ్యక్తి పోలీసులు తమ ఇంటికి వేకువ జామున నాలుగు గంటలకు వచ్చి రెండు గంటలపాటు సోదా చేసారని చెపుతూంటే పోలీసులేమో తాము సోదా చేయలేదు, విచారించాం అన్నారు. అసలు వాళ్ళను ఇంటికి ఎవడు వెళ్ళమన్నాడని అడుగుతున్నాను. వారెంటులేకుండా ఎం.ఎల్.ఏ. ఇంటికైనా, ఎవరి ఇంటికైనా ఉదయం నాలుగు గంటలకు వెళ్ళి విచారించడమంటే ఈ విధంగా గంటకు ఒకడు వచ్చి విచారిస్తే ఆ ఎం.ఎల్. ఏ. గతి ఏమౌతుంది? కావాలంటే మీ సైన్యాన్నంతా ఎం.ఎల్.ఏ. క్వార్టర్సు చుట్టూ పెట్టి తప్పిపోయిన మనిషిని పట్టుకొనడానికి తెల్లారేదాకా వుండలేరా? స్పీకర్ గారి వద్దకు వెళ్ళి ఆర్డర్సు తెచ్చుకోలేరా? స్పీకర్‌గారు క్లియర్‌గా చెప్పారు. కాని ముఖ్యమంత్రిగారికి ఎందుకు సందేహం వచ్చిందో అర్థంకాదు. వార్డెన్ పర్మిషన్ ఇవ్వవచ్చు అన్నారు. అప్పుడు మొదటి ఘటన అయిపోయింది. స్పీకర్ దానిమీద ఇచ్చిన రూలింగ్ ఏమిటి? తన పర్మిషన్ లేనిదే ఎం.ఎల్.ఏ. క్వార్టర్సలోకి ఎవరూ రాకూడదని రూలింగ్ ఇచ్చారు. ఆ సందర్భంలో ఇక్కడవున్న మంత్రులు ఎవరైనా దానిని నోట్ చేసుకొని స్పీకర్‌గారి పర్మిషన్ లేనిదే ఎం.ఎల్.ఏ.ల ఇండ్లు సోదా చేయవద్దని పోలీసులకు ఆర్డర్సు పంపిస్తే వాళ్ళు ఎట్లా సోదా చేస్తారు? ఇకపోతే సురేందరరావుగారు ఇంకొక విషయం చెప్పారు. ఈ సోదా ఎవరికోసం జరిగిందంటే జగన్‌మోహన్‌రావు అనే ఒక భూస్వామినిచంపి పరారీలోవున్న వ్యక్తిని పట్టుకొనడానికి అని అన్నారు. అయితే తన యింటిని సోదా చేయడానికి రెండు రోజులముందే ఆ వ్యక్తిని అరెస్టు చేసారనీ, ఆ వ్యక్తిని పోలీసులు లాకప్‌లో పెట్టి చిత్రహింసలు పెడుతున్నారనీ, పోలీసులు తనమీద

కక్షతోనే తన ఇంటిని సోదా చేసారని వారు చెప్పారు. కాని పోలీసు రిపోర్టు ఏ విధంగా వుంది? అతను పరారీలో వున్నాడని పోలీసులు చెపుతున్నారు, కాని తన ఇంటిని సోదా చేయడానికి రెండురోజుల ముందే అతనిని అరెస్టు చేసారని ఎం.ఎల్.ఏ. గారు చెపుతున్నారు. అరెస్టు చేసిన వెంటనే చట్టప్రకారం మెజిస్ట్రేటు ముందు హాజరు పరచాలి. కాని ఎలా జరుగుతోందంటే అరెస్టు చేసిన తరువాత వాళ్ళను చితక్కొట్టడం, పోలీసులు చెప్పినట్టుచేస్తే వాళ్ళను బ్రతకనివ్వడం లేకపోతే కాల్చిపారేయడం లాంటివి చేస్తారు. వాళ్ళ కాళ్ళు చేతులు విరగ్గొడతారు. ఈ విధంగా జరుగుతుంది. ఒక శాసనసభ్యుడు చెపితే దానిని గురించి విచారించకుండా ఏదో పోలీసులు ఇచ్చిన రిపోర్టును ఇక్కడ చదివితే ప్రయోజనంలేదు, పోలీసులు ఇటువంటి రిపోర్టు ఇస్తారని బహుశా ముఖ్యమంత్రి గారు అనుకోలేదేమో. మొత్తంమీద నేను మనవిచేయదలచుకొన్నది ఏమిటంటే ఈ రోజు ముఖ్యంగా మీరు ప్రజలకు త్రాగునీటి సదుపాయం కల్పించాలి. తరువాత లా అండ్ ఆర్డర్ విషయంకూడా చూడాలి. ఏదో అధికారం తమ చేతుల్లో వుంది, పోలీసులు తమ చేతులలో వున్నారని వారిని ఉపయోగించుకొని ప్రతిపక్షాలను అణచడానికి ప్రయత్నంచేస్తే దానివల్ల లా అండ్ ఆర్డర్ బాగు పడడం కాదుగాని దానివల్ల దేశంలో అరాచకం ప్రబలి అది నియంతృత్వానికి దారితీస్తుంది, అదే మెరుగంటే మేము చేయగలిగింది ఏమీలేదు. ప్రజలే సమాధానం చెపుతారు. ఇకపోతే మరొక విషయం చెప్పదలచుకొన్నాను. ఇప్పుడు మనం ఇక్కడ బడ్జెట్ పాస్‌చేస్తే కలెక్టర్లకుగాని ఇతర అధికారులకు గాని డబ్బు పోవడానికి ఏ ఆరు నెలలో పడుతుంది. అలా ఆరు నెలల తరువాత వారికి డబ్బు చేరితే లాభం లేదు. మనం మార్చి నెలలో బడ్జెట్ పాస్ చేస్తున్నాం. ఏప్రిల్ నెలాఖరువరకు పంచాయతీ సమితులకు, కలెక్టర్లకు, తహసిల్దార్లకు ప్రయారిటీని బట్టి డబ్బు ఇచ్చి ఇంత డబ్బు మేము ఇస్తున్నాం, ఈ స్కీం మీరు టేకప్‌చేయండి

1-00 P.m. అని చెపితే పని జరుగుతుంది తప్ప డబ్బు ఎప్పుడో ఇస్తే లాభం వుండదు. ఏలూరు కాలువకురు 70 లక్షలు ఇచ్చారు. నాకు తెలుసు ఆ భాగవతమంతా. ఒక నెలలో పని అంతా పూర్తి అయిపోతుంది కాని చీఫ్ ఇంజనీర్ ఇచ్చిన ఆర్డర్ ఏమిటి? మేము మార్చి 27 నుండి మాత్రమే నీరు వదలివేస్తున్నాం, ఏప్రిల్ 6 నుండి మళ్ళీ మూసివేసి మళ్ళీ చేస్తున్నాం అంటే అర్థం ఏమిటి? వీళ్ళు చేసే పని సక్రమంగా చేయకుండా నీళ్ళు వదలివేస్తే కొట్టుకొనిపోతుంది. కాంట్రాక్టర్స్, వారు డబ్బు చేసుకోవచ్చు. మరల కొత్తగా చేసుకోవడం. ఎందుకువచ్చిన దండుగమారి పనులు. ప్రభుత్వం ముందుగాయిస్తే ఈ పన్నులన్నీ ముందుగా చేసే దానికి అవకాశం ఉంటుంది. శాంక్షన్ చేసినడబ్బు వెనువెంటనే క్రింద వారికి యిచ్చే పద్ధతి చేసుకోకుండా దయాదాక్షిణ్యం మీద ఏది కావాలంటే దానికి యివ్వడం లేనిదానికిలేదు అంటే పరిపాలనా విధానం కాదు. వీటిని కూడా దృష్టిలో పెట్టుకొని చూడాలి. బిల్లుపాస్ అయినదనే దృష్టి కాకుండా ప్రయారిటి గురించి ఆలోచించమని కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ జి. రాజారామ్ :— అధ్యక్షా, 1980-81 సంవత్సరపు బడ్జెటును ఖర్చు పెట్టడానికి ప్రవేశపెట్టిన ఎప్రాప్రియేషన్ బిల్లుపైన గౌరవ సభ్యులు

పూల సుబ్బయ్యగారు, పెద్దలు సుందరయ్యగారు కొన్ని అభిప్రాయాలు వ్యక్త పరిచారు. సామాన్యంగా ఎప్రాప్రియేషన్ బిల్లుపైన మాట్లాడుతూ సభ్యులు ఎప్పుడూ కూడా మిస్ఎప్రాప్రియేషన్ అనడం సహజం. మొట్టమొదటిసారి గౌరవసభ్యులు నాపై దయతో ఈసారి ఆ పదం ఉపయోగించలేదు. వారు కొంత విశ్వాసంతో ఈ డబ్బును దుర్వినియోగం కాకుండా చూస్తాను అని వారు అభిప్రాయపడుతున్నారు. దానికి నేను వారికి కృతజ్ఞతలు చెప్పడమే కాకుండా వారికి నేను హామీ యిస్తున్నాను. దుబారా ఖర్చులు అని పూల సుబ్బయ్యగారు అన్నారు. కొన్ని వారు నిదర్శనాలు చెప్పారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా దేనికి దుబారా ఖర్చులు పెట్టదు. అక్కడక్కడ ప్రజల యొక్క, ఆ ప్రాంతం యొక్క ఒత్తిడివల్ల ఉద్యోగులను ప్రభుత్వం ఆదేశించడం, ఒక కార్యక్రమానికి అంచనా వేయమన్నప్పుడు వారు తొందర తొందరగా అంచనా వేస్తారు. అప్పుడప్పుడు కావాలని తక్కువ అంచనా వేస్తారు. ఎక్కువ అంచనా వేస్తే ప్రణాళికలో చేరదేమోనని తక్కువ అంచనా చూపించి శాంక్షన్ చేయించుకుంటే ముందు కార్యక్రమం కొనసాగుతుందని డిపార్టుమెంట్ అండర్ ఎస్టిమేట్ వేసి శాంక్షన్ తీసుకుంటారు. తరువాత రివైజ్‌డ్ ఎస్టిమేట్ అని ముందుకు వస్తారు. రివైజ్‌డ్ ఎస్టిమేట్ అనడానికి అనేక కారణాలు ఉంటాయి. తక్కువ అంచనాయే కాదు. అప్పుడప్పుడు ఈవెంట్స్ ఓవర్ టేక్ చేస్తూ పోతూ ఉంటాయి. అకస్మాత్తుగా ధరలు పెరిగిపోవడం, అందులో అనేక విధాలుగా యిబ్బందులు రావడం జరుగుతూ ఉంటుంది. ఒక విధంగా సాయిల్ దొరుకుతుంది అనుకుంటే ఇంకో రకమైన సాయిల్ రావడం, లూజ్ సాయిల్ రావడం రాక్ సాయిల్ రావడం జరుగుతూ ఉంటుంది. గౌరవసభ్యులు అనుకుంటారు. ఒకప్పుడు రూ. 10 కోట్లు అయింది ఇప్పుడు రూ. 20 కోట్లు ఎందుకు అయింది? తిని పోయారు అని విమర్శలు చేస్తూ ఉంటారు. ప్రాక్టికల్‌గా చూసినప్పుడు ఈ కారణాలు ఉంటాయి. మన రవీంద్ర భారతి ఎగ్జాంపుల్ ఇస్తూ రూ. 12 లక్షలు దాని నిర్మాణానికి అయితే రూ. 24 లక్షలు రినోవేషన్‌గా అయినాయని వాస్తవమే. దీనిని ఎస్టిమేట్ చేసినప్పుడు, దానిలో కొంత యిన్‌వెస్టిగేట్ చేసినప్పుడు మనకు ఏమైనా లోపాలు ఉంటే సరిదిద్ది చేయడానికి ఏమీ లేదు. గౌరవ సభ్యుల దృష్టికి ఒక విషయం తీసుకువస్తాను. సర్ ఆర్థర్ కాటన్ గోదావరి బారేజ్ కట్టినప్పుడు పది లక్షలకు కట్టారు. దానిలో కొంత బ్రీచ్ అయితే దానిని నింపడానికి 24 కోట్ల రూపాయలు అయినాయి. అదే విధంగా నిజామ్‌సాగర్ ప్రాజెక్టు 8 కోట్ల రూపాయలు అయింది. దానికి రినోవేషన్, రిమోడలింగ్ చేయవలసి వస్తే 20 కోట్ల రూపాయలు అయింది. ఈ నాడు కాస్ట్ పెరిగిపోయింది. ఇంకా అనేక విధాలుగా హెచ్చు కావడం వల్ల అయింది. దుర్వినియోగం జరిగిన సంగతి తెలిసినట్లయితే, ఎవరైనా తప్పుడు ఎస్టిమేట్ మిస్ఎప్రాప్రియేషన్ చేసినట్లయితే ఉద్యోగులు గాని, ఎవరైనా గాని వారిపైన కఠిన చర్యలు తీసుకో డానికి వీలు పడుతుంది. ఎస్టిమేట్స్ అన్నీ పెరిగిపోతూ ఉంటాయి. కృష్ణ

నీరు రాయలసీమకు డైవర్షన్ విషయం సుబ్బయ్యగారు, పెద్దలు సుందరయ్య గారు మళ్ళీ మళ్ళీ మనవి చేస్తున్నారు. గతంలో అనేకసార్లు ఈ విషయాలు తెలవిచ్చారు. తీవ్రమైన బాధతో ఆందోళన జరుపుతామని కూడ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాని ప్రభుత్వం ఎన్నడూకూడ రాయలసీమకు నీరు యివ్వము అనే మాట అనలేదు. రాయలసీమకు నీరు యిస్తుందని కమిట్‌మెంట్ యిచ్చాము గాని యివ్వము అని అనలేదు. అయితే వాగ్దానాలు చేస్తారు, వాటిని నిలుపుకోరు. కనీసం చేసిన వాగ్దానం నిలుపుకోవాలి అని గౌరవసభ్యులు అన్నారు. వాగ్దానాలను ప్రజలను మోసపుచ్చడానికి చేయడం లేదు. మభ్య పెట్టడానికి చేయడం లేదు. ఈ పని చేయాలి అని సదుద్దేశ్యంతో ప్రభుత్వం తరపున వాగ్దానాలు చేయడం జరుగుతుంది. కొన్ని కొన్ని సందర్భాలలో వాగ్దానాలు తొందరగా చేసుకోగలుగుతాము. కొన్ని సందర్భాలలో అనుకోకుండా వచ్చిన పరిణామాల వల్ల, పరిస్థితులవల్ల జాప్యం జరుగుతుంది. మనం ఏమైనా ఊహించామా ? గత రెండు ఏళ్ళ నుంచి కంటిన్యూయస్‌గా సైక్లోన్ కాకుంటే కరువు, కరువు కాకుంటే సైక్లోన్ అనేది మనం చూశాము. ఇది తీరని పెద్ద దెబ్బ తీసినది. మన ఆర్థిక వ్యవస్థపై దెబ్బతీసినది. వీటినన్నిటిని ఎదుర్కొంటూ రాష్ట్రం యొక్క ఆర్థిక వ్యవస్థ ముందుకు కొనసాగుతోంది గాని ఆగిపోలేదని సంతోషించవలసి ఉంటుంది. అనుకోకుండా, అకారణంగా వచ్చిన పరిస్థితి వల్ల జాప్యం జరుగుతోంది గాని వాగ్దానాలు నిలుపుకోకపోవడం కాదు. నీరు యిస్తాము. ఆ ఉద్దేశ్యంతోనే శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిగా తయారైనట్లయితే పని కొనసాగడానికి వీలు పడదని మొట్టమొదట రెగ్యులేటర్స్ కడుతున్నాము. తరువాత పని మొదలు పెడతాము అంటే వీలు కాదు. 100 అడుగుల ఫౌండేషన్ వేయడానికి వీలు ఉండదు. అందుకని రెగ్యులేటర్స్ ఉద్దేశపూర్వకంగా చేస్తున్నాము. ఎలా యివ్వాలి, ఎంత యివ్వాలి అనే విషయంలో పెద్దలు సుందరయ్యగారు నాగార్జునసాగర్ క్రింద ఉన్న ఆయకట్టును కొంత తక్కువ అయినా చేసి వారికి యివ్వాలని అన్నారు. వారి సహృదయానికి వారిని అభినందిస్తున్నాను. వారి వంటి సహృదయులు ఎంతమంది ఉన్నారు ? నాగార్జున సాగర్ క్రింద ఆయకట్టు తగ్గించి, ఒకే పంటకు నీరు యిచ్చి నీరు మిగిలించి రాయలసీమకు యిస్తామంటే ఈ ప్రాంత ప్రజలు గాని,.........

శ్రీ పి. సుందరయ్య :— రాయలసీమ, ప్రకాశం, మహబూబ్‌నగర్ జిల్లాలకు నీళ్ళు తీసుకుపోవడానికి కాల్వలు త్రవ్వడం, కరెంటు ఇవ్వడం రెండవ పంటకు సంబంధించి అవసరం.

1–10 p.m. శ్రీ జి. రాజారాం:—వర్షాభావం వుంది. అందరికీ లాభంగా వుండేందుకు గ్రౌండ్‌నట్ మొదలయిన పంటలు వేయమంటే వెట్ క్రాప్‌కు, పాడికి ఇవ్వాలని ముఖ్యమంత్రిగారిపై వత్తిడి తెచ్చి తీసుకున్న విషయం మీకు తెలుసు. ఒక ప్రాంతం మరొక ప్రాంతం మధ్య ద్వేషం రేపి చెయ్యాలని కాదు. బచావత్ రిపోర్టులో ఇంకొక విషయం కూడా వుంది. అవన్నీ ఎగ్జామిన్ చేస్తున్నాం. సర్‌ప్లస్ వాటర్ అంతా ఆంధ్రప్రదేశ్ వాడుకోవచ్చునని వారు అన్నారు.

శ్రీ పూల సుబ్బయ్య :—రాయలసీమకు నీరు ఇవ్వాలి. నాగార్జునసాగర్ ప్రాజెక్టు సందర్భంలోనే ఆ హామీ ఇచ్చారు. ఆ హామీని అమలు జరపమని మేము అడుగుతున్నాం.

శ్రీ జి. రాజారాం :—ఈ ప్రభుత్వం రాయలసీమకు నీరు ఇవ్వడానికి కమిట్‌మెంట్ ఇచ్చివుంది. ఆ కమిట్‌మెంట్ నిలుపుకుంటాము, రెండు లక్షల ఎకరాల భూమి సేద్యం కావడం కొరకు ఇవ్వడం జరుగుతుందని చెప్పడం జరిగింది. దానికి అవసరమైన నీరు తప్పకుండా కేటాయిస్తున్నాం, కాల్వలు త్రవ్వి అనుకున్న ప్రకారం 800 టి ఎం సి నీరు ఇస్తాము. అందులో సందేహమేమీ లేదు.

గౌ. సభ్యులు శ్రీ సుబ్బయ్యగారు బీడీ వర్కర్సు విషయం చెప్పారు. ప్రభుత్వం సదుద్దేశంతోనే చేసింది కాని, వారు హైకోర్టుకు వెళ్ళారు, ఈరోజున ప్రతి విషయంలోనూ హైకోర్టుకు వెళ్ళడం స్టే తెచ్చుకోవడం జరుగుతున్నది. బీడి కార్మికుల సంఘాన్ని ఏర్పాటు చేయడంలో నేను కూడ ఒక భాగస్వామిని. అందువలన, వారి విషయంలో నాకు సంపూర్ణమైన సానుభూతి వుంది, దీనిని ఎక్స్‌పిడైట్ చేయించడానికి ప్రయత్నిస్తాం. గౌరవ సభ్యులు సుందరయ్యగారు పదేపదే మంచినీటి సరఫరా ఇబ్బంది విషయం చెబుతూవస్తున్నారు. వాస్తవమే. ఈ సంవత్సరం అనావృష్టి వలన అనేక ప్రాంతాలలో, అనేక గ్రామాలలో యీ ఇబ్బంది చూస్తున్నాం. ఒక కోటి రూ.లు దీని కొరకు కేటాయించిన విషయం బడ్జెట్ ప్రసంగంలో మనవిజేశాను. కలెక్టర్సుకు డబ్బులు ఇవ్వడం జరిగింది. యుద్ధ ప్రాతిపదికపై గవర్నమెంటు రిగ్స్, ప్రైవేటు రిగ్స్ అన్నీ ఎంగేజ్ చేసి యీ పని కొనసాగించమని చెప్పడం జరిగింది.

ఇక, విధానసభ భవననిర్మాణం గురించి, ఇది వేస్ట్‌ఫుల్ ఎక్స్‌పెండిచర్ అన్నారు కొందరు, నేనొకమాట మనవిజేస్తాను, మనం ప్రజాస్వామ్యంలో వున్నాం. ప్రజాస్వామ్యంలో విధానసభకు ఒక హుందాతనం ఉండాలి. ప్రజలచే ఎన్నుకోబడి వచ్చిన సభ్యులకు కనీస సౌకర్యాలయినా కల్పించబడాలి, ఎన్నో సందర్భాలలో గౌరవ సభ్యులు అక్కడ సరియైన వసతులు లేవని, రూమ్స్ చాలడంలేదని చెప్పడం జరిగింది. మనకు సంబంధించినవారు వచ్చినప్పుడు కూర్చోడానికి కూడా సరిపోయే స్థలం లేదని చెప్పారు. ఆ అభిప్రాయాలను పురస్కరించుకుని ముందుగా కొంత కార్యక్రమం మొదలుపెట్టాం. కోటి యాభై లక్షలు మనం ఈ సంవత్సరమే పెట్టలేదు. ఇది ఒక ఫేజ్డ్ ప్రోగ్రాం క్రింద జరుగుతుంది ప్రజావసరమైన కార్యక్రమాలను నిలిపి ఇది చెయ్యాలని కాదు. తడ-ఇచ్ఛాపురం నుంచి రోడ్డు విషయం వుంది. రాష్ట్రంలో చివరకు మనం సాధించవలసినకార్యక్రమాలు, అభివృద్ధికి సంబంధించి ఒక డెవలప్‌మెంటల్ బ్లూ ప్రింటు వేసుకోవడం అవసరం. దానిని బట్టి మాస్టర్ ప్లాన్ వేసుకుంటాము. ఆ బ్లూ ప్రింటు ప్రకారం ప్రయారిటీస్ ఫిక్స్ చేసుకుని పని చేసుకుంటూ వెడతాం. అందుకుగాను బ్లూ ప్రింటు అవసరం. ఆంధ్రరాష్ట్రం యొక్క తుది నిర్మాణం ఎట్లా ఉంటుందో ప్రజలకు చెప్పాలి.

శ్రీ పి. సుందరయ్య :—యాభై ఏళ్ళ తరువాత ఆంధ్ర రాష్ట్రం ఎట్లా వుండబోతుందో చెప్పండి, మాకు అభ్యంతరం లేదు ఇప్పుడే ఇవి రావని కూడా చెప్పండి, ఇవన్నీ చేయబోతున్నామని మాత్రం నమ్మించకండి, కల కలగానే చెప్పండి, వాస్తవమేమిటో కూడ చెప్పండి.

శ్రీ జి. రాజారాం :—ప్రజలు మమ్మల్ని విశ్వసిస్తున్నారు. మేము ఏమి చెయ్యగలమో చెబుతున్నాము, కార్యక్రమాలు జరుగుతున్నవి, ప్రజలు గమనిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ అంతిమంగా ఎంత అభివృద్ధిని సాధిస్తుందో, ఏ రూపంలో నిర్మాణం జరుగుతుందో చెబుతున్నాము. అంతకంటే మరేమీ కాదు. ఎవరిని మభ్యపెట్టాలని కాని తప్పుడు వాగ్దానాలు చేయాలని కాని ఉద్దేశం కాదు. సదుద్దేశంతో చేస్తున్నాము. రాష్ట్ర అభివృద్ధికి అన్నిరకాలుగా చేయాలని ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది కనుక పనులన్నీ చేస్తామని మనవి చేస్తూ గౌరవ సభ్యులు ఈ బిల్లును ఆమోదించాలని కోరుతున్నాను.

1-20 P.m

Mr. Deputy Speaker :—The question is:

"That the Andhra Pradesh Appropriation Bill, 1980, be taken into consideration."

The motion was adopted and the Bill considered.

Mr. Deputy Speaker:—The question is:

"That Clauses 2, 3, Schedule Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

The motion was adopted. Clauses 2,3, Schedule, Clause 1 Enacting Formula and Long Title were added to the Bill.

Sri G. Rajaram:—Sir, I move:

"That the Andhra Pradesh Appropriation Bill, 1980 be passed."

Mr. Deputy Speaker:—Motion moved.

శ్రీ పి. సుబ్బయ్య :—తీరప్రాంతంలో సహజ వాయువు, నూనె గనులు పడ్డాయి. హెడ్ క్వార్టర్సు మద్రాసులో ఉంచాలనే అభిప్రాయం వస్తున్నది. అది మన రాష్ట్రానికి దెబ్బ. మంత్రివర్యులు దీనిపై ఏమి చెబుతారు ?

శ్రీ జి. రాజారాం :—గౌరవ సభ్యులు చదివే ఉంటారు. గౌరవనీయులైన రోశయ్యగారు ఇటీవల ఢిల్లీకి వెళ్ళినప్పుడు ఈ సమస్యపై చర్చించారు అక్కడ. నరసాపురంలో వీలైనంత తొందరలో కార్యక్రమం మొదలు పెట్టాలని కేంద్ర ప్రభుత్వంతో చెప్పారు. హెడ్ క్వార్టర్సు ఎక్కడ ఉంటేనేమి ? మనం ఏమి చేయగలుగుతాం ? ప్రతి రాష్ట్రం ఇక్కడే కావాలంటే ఎట్లా ?

శ్రీ ఎం. ఓంకార్ :—లెజిస్లేచరు స్టాఫ్ రేయింబవళ్లు పని చేస్తున్నారు కదా. వారికి ఏదైనా ఇన్సెంటివ్ ఇవ్వాలని అడిగాము. క్రితం సారి పే కమిషనుకు రిఫర్ చేస్తాం అన్నారు. కాని రిఫర్ చేయలేదు. ఎప్రిప్రియేషను

బిల్లు పాసయే సందర్భంలోనైనా ఏమైనా హామీ ఇస్తారా? లెజిస్లేచరులో పనిచేసే టెంపరరీ ఉద్యోగులను పర్మినెంటు చేసే విషయమై రిప్లయి ఇవ్వండి.

శ్రీ జి. రాజారాం:—గతలో ప్రభుత్వం అనుకోకుండా, ఎవరూ ఊహించకుండా. పి ఆర్ సి కి రిఫర్ చేయమని విషయాలు విచారించి వర్క్-ఛార్జిడ్. ఎన్ ఎం ఆర్ వంటి విషయాలపై నిర్ణయాలు తీసుకున్న విషయం తమకు తెలుసు. ప్రభుత్వ ఉద్యోగులైనా శాసన సభలో పని చేస్తున్న వారైనా అందరిని ప్రభుత్వం ఒకే భావంతో చూస్తున్నది. వారి ఇబ్బందులు దూరం చేస్తామని మనవిచేస్తున్నాను.

Mr. Deputy Speaker: — The question is:

"That the Andhra Pradesh Appropriation Bill, 1980 be passed".

The motion was adopted and the Bill was passed.

## SUPPLEMENTARY ESTIMATES OF EXPENDITURE 1979-80

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:— అధ్యక్షా, రెండు నిమిషాలు వ్యవధి ఇచ్చారు అన్నారు. ఒకే ఒక అంశం టచ్ చేసి సెలవు తీసుకుంటాను. 30 సంవత్సరాలై స్వతంత్రం వచ్చిన తరువాత మన దేశంలో ఇంకా 70 మంది నిరక్షరాస్యులుగా ఉన్నారు. ఈ నిరక్షరాస్యత మూలంగా సాంఘికంగా ఆర్థికంగా అభివృద్ధి కావడానికి అవరోధం ఉండడం వల్ల కేంద్రంలో అప్పట్లో అధికారంలోనికి వచ్చిన జనతా ప్రభుత్వం ఆరవ పంచవర్ష ప్రణాళిక కాలంలో రానున్న ఐదు సంవత్సరాలలో వయోజన విద్య కార్యక్రమాన్ని పూర్తిగా జయప్రదంగా నిర్వర్తించి దేశంలో నిరక్షరాస్యతను పూర్తిగా తొలగించాలని 200 కోట్ల రూపాయిలు ఆరవ ప్రణాళికలో కేటాయించిన విషయం తమ దృష్టికి తెస్తున్నాను. దేవుడు వరం ఇచ్చినప్పటికి పూజారి అడ్డు పెట్టినట్లు, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి వయోజన విద్య గురించి పట్టలేదు. 1978-79 సంవత్సరంలోనే ఈ రాష్ట్రంలోని 11 జిల్లాల్లో ఒక్కొక్క జిల్లాలో 300 వయోజన విద్యా కేంద్రాలు ప్రారంభించవలసి ఉంది. ఆ సంవత్సరం 40 లక్షల కేటాయింపు జరిగితే 6 లక్షలు మాత్రమే ఖర్చు చేసారు. 1979-80 సంవత్సరంలో మిగిలిన 12 జిల్లాల్లో ఒక్కొక్క జిల్లాకు 300 కేంద్రాలు చొప్పున ప్రారంభించవలసి ఉంది. న్యాయంగా 1980-81 అంటే ఈ సంవత్సరానికి మొత్తం 23 జిల్లాలలోను రెండవ దశగా మరొక 300 కేంద్రాలు ప్రతి జిల్లాకు కార్యక్రమం తీసుకోవలసి ఉండింది. కాని ఎక్కడన్నవావే గొంగళి అంటే మహారాష్ట్రంలో వేసిన చోటనేఉంది. తమిళనాడు, గుజరాతు, మహారాష్ట్ర, రాజస్థాను వంటి రాష్ట్రాలలో కేటాయించబడిన కోట్ల రూపాయలు వినియోగించుకుని మాకు చాలలేదని ఇంకా కార్యక్రమం తీసుకున్నామని అదనంగా కేటాయించామని అడుగుతుంటే ఇచ్చిన డబ్బును ఖర్చు చేసుకోలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది ఈ డిపార్టుమెంటులో జరిగే వ్యవహారాలు వింటుంటే బుర్ర తిరుగుతుంది. ఈ కేంద్రాలను సూపర్వైజ్ చేయడానికి సూపర్వైజర్లను కొన్ని సెంటర్లకు కలిపి ఒక అసిస్టెంటు ప్రాజెక్టు

ఆఫీసరును వేస్తారు. దీనిని గురించి 22-10-79 నాటికి ప్రభుత్వానికి చేరేట్లు అప్లికేషన్లు పెట్టాలి అన్నారు. పది వేల అప్లికేషన్లు వచ్చాయి. వాస్తవానికి జనతా ప్రభుత్వం ఈ పథకం ప్రారంభించడంలో ఒకవైపు చదువుగాని గ్రామీణ ప్రజలకు అక్షరాస్యత కలుగుతుందని మాత్రమే కాక మరొక వృత్తిలో ఉన్న వారికి పార్టుటైం ఎంప్లాయిమెంటు ఉంటుందని వారి ధ్యేయం. వచ్చిన పది వేల అప్లికెంట్సులోను నాలుగు వేలమంది పోస్టు-గ్రాడ్యుయేట్లు ఉన్నారు. సెలక్షనుకు 18-30 సంవత్సరాల వారిని పంపాలని అనుకున్నారు కాని చివరకు ఇంటర్వ్యూకు 30 సంవత్సరాలు పై వారిని పంపారు. ఒక్కొక్క జిల్లాల్లో నాలుగైదు వందల అప్లికెంట్సు ఉంటే 6-7 గురినే ఇంటర్వ్యూకు పంపారు. ఈ పంపించిన 6,7 మందిలో 2 వేలు, 3 వేలు యిచ్చినవారికి ఉద్యోగము యిచ్చారు. మిగతా వారికి లేదు. అనేక వేల రూపాయలు అభ్యర్థుల వైపునుంచి ఖర్చు అయింది. రాష్ట్రమొత్తముమీద చాల కొద్దిమందిని రిక్రూట్ చేశారు.

1-30 p.m. మిస్టరు డెప్యూటీ స్పీకర్ :—హౌస్ అనుమతితో సభ కాలాన్ని గం 2.15ల వరకు పొడిగిస్తున్నాను.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :—అడల్ట్ ఎడ్యుకేషన్ డైరెక్టరు ఆమోదము లేకుండా డైరెక్టరేట్‌లోని యుడిసి. రాములు చేశారు అంటే నమ్మలేకుండా వున్నాను. 22-10-79 నాటికి అప్లికేషన్స్ అందవలసివుంటే అక్టోబరు 3 వ తేదీన అప్లికేషన్ రిసివ్ చేసుకొన్న పరిస్థితి వుంది. డిపార్టుమెంట్స్‌లో పనిచేసేవారు డిపార్టుమెంటుద్వారా పంపవలసివుంటే ఆ కమైన రికమెండేషన్ లేకపోయినా మురళి అనే అతనిని పోస్టు చేశారు. సుబ్బారాయుడు అనే అతనిని నంద్యాల, కళ్యాణదుర్గలకు అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసరుగా వేశారు. వారినుంచి కొన్ని వేల రూపాయలు తీసుకున్నారు. దానిపైన మంత్రిగారు విచారణ చేయించాలని ఈ కాగితాలను పంపిస్తున్నాను. పి. ఎస్. చలం పశ్చిమగోదావరికి చెందినవారు. పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాలకు బెజవాడలో 23, 24 డిసెంబరు నాడు ఇంటర్వ్యూ జరిగింది అతని అప్లికేషన్ యిప్పటికీ రాలేదు, 26 డిసెంబరు 1979 నాడు యుడిసి, రాములు డైరెక్టుగా ఇతని అప్లికేషన్ తీసుకొని కర్నూలులో ఇంటర్వ్యూ జరిపే లిస్టులో వీరి పేరు పెట్టారు. అతనినుంచి 6 వేలు తీసుకొని సెలక్టు చేయించడం జరిగింది. హైదరాబాదు సిటీలో శ్రీమతి కనకదుర్గను సెలక్టు చేశారు. కృష్ణా జిల్లాకు చెందిన ఎన్. సుశీలను మహబూబ్‌నగర్‌కి వేశారు. గుంటూరుకు చెందిన సాంబశివరావును ఆదిలాబాదుకు వేశారు. ఆంధ్రజ్యోతి అనే ఆమెను రంగారెడ్డి జిల్లాకు వేశారు. కడప జిల్లాకు చెందిన ఆర్ రత్నంను సూర్యాపేటలో పోస్టు చేశారు. వేల రూపాయలు తీసుకొని ఈ విధంగా పోస్టు చేశారు. 10 వేల మంది అప్లికేషన్స్ పెట్టారు. అందులో చాల కొద్దిమందిని ఇంటర్వ్యూ చేసి డబ్బు యిచ్చినవారికి ఉద్యోగాలు యివ్వడంవల్ల మన రాష్ట్రములో వయోజన విద్యకు

తీవ్రమైన విఘాతము కలుగుతున్నది. ప్రభుత్వ ఎడ్యుకేషన్ జాయింట్ సెక్రటరీగారి చేత ఎందుకు యిడిసి ఈ విధంగా చేయడానికి అవకాశము కల్గిందీ విచారణ చేయించి జరిగిన లోటుపాట్లను అరికట్టి ప్రయోజన విద్యా వ్యాప్తి జరిపించవలసిన అవసరం వుంది. గ్రామీణ ప్రజలు చదువు రాకుండా అట్లాగే నిరక్షరాస్యులుగా వుంచేనే మన కల్లబొల్లిమాటలు వింటారనే వెస్టెడ్ ఇంటరెస్ట్సు వుంచే చేయగలిగేది ఏమీ లేదు. సిన్సియర్‌గా ప్రయోజన విద్యా వ్యాప్తికి కృషి చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. శ్రీరామమూర్తి:—అధ్యక్షా, ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన సంప్లిమెంటరీ పద్దును బలపరుస్తున్నాను. అప్రాప్రియేషన్ బిల్లును ఇప్పుడే పాస్ చేసుకొన్నాం. ఆయా శాఖలకు కేటాయించిన మొత్తాలు 2 నెలలకొకసారి ఫైనాన్స్ డిపార్టుమెంటుకి పోతేగాని ఫండ్స్ రిలీజ్ కాని ఆనవాయితీ ఈ ప్రభుత్వములో వుంది. ఆయా డిపార్టుమెంట్లకు చూపించిన గ్రాంట్లు ఆ డిపార్టుమెంట్ ఫండ్స్ డ్రా చేసుకొనే అవకాశము కలుగచేసినపుడే కార్యక్రమాలు వెంటవెంటనే జరుగుతాయి. లేకపోతే గవర్నమెంటుకు వ్రాయాలి. ఫైల్ సెక్రటేరియట్ నుంచి మూవ్ అయి మంత్రులకు సర్క్యులేట్ కావలసివుంటుంది. ఇట్లా 2 మాసాలు ఆలస్యమవడంవల్ల కేంద్రము నుంచి వచ్చిన గ్రాంట్స్ లాప్స్ అయ్యే పరిస్థితి ఏర్పడుతున్నది. ఇప్పుడు గ్రాంట్ చేసిన ఫండ్స్ ఏ శాఖకు చెందిన గ్రాంట్లు ఆ శాఖ ఆధిపత్యములో వుంచాలని కోరుతున్నాను. లాండ్ అక్విజిషన్ గురించి చెప్పారు. హౌసింగ్ కాలనీస్ కన్‌స్ట్రక్షన్ గురించి చెప్పారు. 1976 లో మన ప్రభుత్వం ఒక జి.ఓ ను ఇస్యూ చేసింది. రెండున్నర ఎకరాల మాగాణి, 5 ఎకరాల మెట్ట కల సన్నకారు రైతులకు ఎగ్జమ్షన్ ఇవ్వాలి, వారి భూమి ఎక్వైర్ చేయకూడదు అని ఇచ్చారు. ఈ మధ్య మా జిల్లా లెజిస్లేటర్లు ముఖ్యమంత్రిగారితో మాట్లాడినప్పుడు సన్నకారు రైతుల నుంచి అక్వైర్ చేయడం అన్యాయమని చెబితే వారు అంగీకరించారు. ఒక డైరెక్షన్ ఇస్తామన్నారు. ఏ పరిస్థితులలోనూ వీరి ఆస్తి తీసుకొనడం తప్పనప్పుడు అటువంటి భూమినే అక్వైర్ చేసి వారికి ఇవ్వాలనే నిర్ణయమును వారు తెలియచేశారు. ఆర్డర్స్ ఇచ్చినట్లు లేదు. దానిని పరిశీలన చేయవలసివుంటుంది. సివిల్ సప్లయిస్. చౌక డిపోలద్వారా జరిగే పంపిణీవిధానములో విపరీతమైన అన్యాయం జరుగుతున్నది. జిల్లా స్థాయిలో చూస్తే కరప్షన్ ఎక్కువ అవుతున్నది. 2 వేలు జనాభాకు ఒక ఫెయిర్ ప్రైస్ షాపు పెట్టారు. వయబుల్ సొసైటీలు అని పెట్టి 6, 7 గ్రామాలకు ఒక ఫెయిర్ ప్రైస్ షాపు పెట్టి కిరసనాయిలు, చక్కెర, రైస్ తీసుకోవాలంటే చాల కష్టముగావుంది. ఎవ్వరూ రాలేరు కాబట్టి ఇష్టము వచ్చినట్లు అమ్మే పరిస్థితి కన్పిస్తున్నది. ప్రతి గ్రామానికి ఫెయిర్ ప్రైస్ షాప్ పెట్టాలి. ఇరిగేషన్ టాంకులు లీజ్ పట్టాలకిచ్చారు. 15, 20 సంవత్సరాల నుంచి లీజ్‌కి తీసుకొన్నారు. ఎప్పుడు ఎవరికి కోసము వస్తుందో తెలియదు. ఇరిగేషన్ టాంకులకు లీజ్ పట్టాలు ఇవ్వకూడదని డైరెక్షన్ ఇచ్చినదానిని ఆధారం చేసుకొని క్రిందవున్న అధికారులు పట్టాలను కాన్సిల్ చేస్తున్నామని చెప్పడం, ప్రతి సంవత్సరం అక్కడ

పండించిన పంట నుంచి రెవెన్యూ ఇనస్పెక్టరు, గ్రామాధికారులు దోపిడీ చేయడం జరుగుతున్నది. ఇస్తే డి. పట్టా ఇవ్వండి క్రింది ఆయకట్టుకు అన్యాయము జరుగుతూవుంటే పట్టా కాన్సిల్ చేయండి. 15 సంవత్సరాలనుంచి లీజు పట్టాలు వున్నాయి. వాటిని కాన్సిల్ చేయవలసివుంటుంది. శాసనసభ్యులు 2 లక్షల జనాభాకు ప్రాతినిధ్యము వహిస్తూ ప్రజా కార్యక్రమాలలో పాల్గొని మంత్రులకు గాని, కలెక్టరుకు గాని, జిల్లా అధికారులకు గాని ఉత్తరాలు వ్రాస్తే దానికి ఇదిగో ఈ కార్యక్రమం చేస్తున్నామని తెలియచేయకపోతే శాసనసభ్యుల బాధ్యత ఏమిటో చెప్పండి. సమావేశం రేపటితో ముగుస్తుంది శాసనసభ మరల జూన్, జులై నెలల్లో సమావేశమవుతుందేమో! మేము ఇంత కాలము ఇక్కడ కూర్చొని ఈ కార్యక్రమాలలో పాల్గొని మా గ్రామాలకు పోయేటప్పటికి చాల సమస్యలు వస్తాయి. వాటిని మంత్రులకు, ముఖ్యమంత్రిగారికి వ్రాస్తూవుంటాము జిల్లా అధికారులకు వ్రాస్తాము. సమాధానాలు రావు. నేను ఎవరినీ ఇంకొకటికంగా కించపరచడం కాదు ఇది పీపుల్స్ పార్లమెంటు అని చెబుతూ ప్రజాప్రాతినిధ్యం వహించినవారికి గౌరవం ఇవ్వకపోతే ఇక ఎవరో గౌరవం చేస్తారని అనుకోవడం పొరపాటు అని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. రాజారాం:—అధ్యక్షా, ఈ డిమాండ్స్ పై చర్చజరగదు కాని సాంప్రదాయ విరుద్ధం జరిగాయి గౌరవ సభ్యులు చేసిన అబ్జర్వేషన్ను దృష్టిలో పెట్టుకొని తగు చర్యలు తీసుకుంటామని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Mr. Deputy Speaker :—Now the question is :

1 40 p.m. "That the Government be granted a sum not exceeding Rs. 255,90,40,400 for further expenditure in the year 1979–80 as per the Heads of Demands shown below :

| Demand Number | Service and purpose | Sums not exceeding |
|---|---|---|
| (1) | (2) | (3) |
| | | Rs. |
| I | State Legislature | 26,44,400 |
| II | Governor and Council of Ministers | 3,56,100 |
| IV | Elections | 3,76,90,500 |
| V | General Administrative Services | 1,43,37,600 |
| VI | District Administration | 50,000 |
| VII | Land Revenve Department | 41,86,400 |

| (1) | (2) | (3) |
|---|---|---|
| | | Rs. |
| VIII | Stamps and Registration | 19,05,100 |
| IX | Excise Administration | 52,46,200 |
| X | Commercial Taxes Administration | 1,28,56,500 |
| XI | Transport Department | 1,63,06,100 |
| XII | Treasury and Accounts Administration | 32,10,500 |
| XIII | Police Administration | 7,30,44,000 |
| XIV | Jails Administration | 11,44,800 |
| XV | Stationery and Printing Department | 1,96,21,300 |
| XVI | Public Works | 2,23,49,200 |
| XVIII | Pensions | 1,53,01,000 |
| XX | Education | 7,13,39,100 |
| XXI | Medical and Health Services | 4,96,41,500 |
| XXII | Housing | 1,09,96,600 |
| XXIII | Urban Development | 1,25,39,200 |
| XXIV | Information and Publicity | 34,12,100 |
| XXV | Labour and Employment | 24,24,13,900 |
| XXVII | Social Welfare | 8,91,21,700 |
| XXVIII | Tribal Welfare | 1,50,68,000 |
| XXIX | Women and Child Welfare | 36,94,500 |
| XXX | Relief on account of Natural Calamities | 92,19,10,800 |
| XXXI | Relief and Rehabilitation | 2,60,800 |
| XXXII | Administration of Religious Endowments | 9,10,600 |
| XXXIII | Co-operation | 13,07,23,800 |
| XXXIV | Agriculture | 19,82,99,500 |
| XXXV | Minor Irrigation | 3,12,12,400 |
| XXXVI | Animal Husbandry | 1,83,46,900 |
| XXXVIII | Fisheries | 70,70,500 |
| XXXIX | Forests | 96,09,300 |
| XL | Community Development | 6,47,62,100 |
| XLI | Industries | 1,71,04,700 |
| XLII | Village and Small Industries | 18,50,400 |
| XLIII | Mines and Minerals | 2,71,600 |
| XLIV | Multipurpose River Projects | 10,90,66,100 |
| XLV | Irrigation | 20,79,78,100 |
| XLVI | Power Development | 2,79,300 |
| XLVII | Minor Port Development | 34,01,500 |
| XLVIII | Road Development | 10,54,05,400 |
| XLIX | Tourism | 15,00,000 |
| LI | Other General Economic Services | 6,03,300 |
| | Total : | 255,90,40,400 |

The motion was adopted and the Demands granted.

## GOVERNMENT BILLS

### The A.P. Gram Panchayats and Panchayat Samithis and Zilla Parishads (Amendment) Amending Bill, 1980 (L.A. Bill No. 16 of 1980.)

Sri M. Baga Reddi:—Sir, I beg to move that the Andhra Pradesh Gram Panchayats and Panchayat Samithis and Zilla Parishads (Amendment) Amending Bill, 1980 be taken into consideration.

Mr. Dy. Speaker :—Motion moved.

శ్రీ పి. సుందరయ్య:—అధ్యక్షా, 1981 మార్చి ఆఖరు వరకూ పంచాయితి సమితులు, మునిసిపాలిటీల ఎన్నికలు వాయిదా వేయాలనుకున్నారు. మనం ఇదివరకు చేసిన చట్టాల వల్ల వచ్చిన చిక్కులు, గవర్నమెంటు తనంతట తాను తెచ్చుకున్న చిక్కుల వల్ల హైకోర్టు, సుప్రీంకోర్టు జోక్యం కలుగచేసుకొనే అవకాశం ఇచ్చారు. రిజర్వేషన్‌కు సంబంధించి ఏదో రూపంలో కోర్టులలో దావాలు వస్తున్నాయి, కమ్యూనిస్టుపార్టీ తరపున మేము కొన్ని సూచనలు చేశాము. డిస్క్రిమినేషన్ అవుతుంది, దావాలు వేస్తారని చెప్పాము. గిరిజనులకు వీటో అధికారం లాగా అన్ని నియోజకవర్గాలలో మొత్తం పంచాయితి సమితులలో మూడు ఎగ్జిక్యూటివ్ కమిటీలు పెట్టి హరిజనులు, గిరిజనులు విధిగా వుండాలని అయిదు సంవత్సరాలలో మూడవవంతు, మూడవవంతు చొప్పున సర్పంచులుగా ఉండవచ్చునని సమితి అధ్యక్షులుగా ఉండవచ్చునని పెట్టవచ్చు. దానివల్ల ఇంటిగ్రేషన్ వస్తుంది అని చెబితే మా పాలిసి అది కాదు, రిజర్వేషన్ 14 పర్సెంట్ ఎస్.సి.లకు ఇస్తామని చెప్పారు. వారు హైకోర్టుకు వెడితే రిజర్వేషన్స్ సాగించవచ్చునన్నారు. తరువాత గిరిజనుల విషయం వస్తే వారూ హైకోర్టుకు వెళ్ళారు. 22 లక్షలమంది గిరిజనులుగా నమోదు అయి, 14 లక్షల మంది గిరిజనులు సమితి ఏరియాలలో, 8 లక్షల మంది ఇతర ప్రాంతాలలో వున్నారు. లోకల్ బోర్డు యాక్టు ప్రకారం, ఆ సిద్ధాంతం ప్రకారం ఆ ప్రాంతాలలో, ఆ స్థానిక సంస్థల ఏరియాలలో మేము నివశించడం లేదు, ఇంకోచోట ఇంకో సమితిలో పాల్గొనటానికి వీలులేదు. హైదరాబాదులో వుండి ములుగులోనో, సాలూరులోనో అధ్యక్షుడు అవుదామంటే దానిలో అర్థం లేదు. అందువల్ల మాకు రిజర్వేషన్ వల్ల లాభం లేదు ఆ ప్రాంతంలో నివశించే గిరిజనులకు హక్కు వుంది, మాకు లేకుండా వుంది, ఇందులో డిస్క్రిమినేషన్ వుందని వారు హైకోర్టుకు వెళ్ళారు. హైకోర్టు లోతుగా, పరిగాఢంగా ఆలోచించి నిర్ణయంగా ఇవ్వాలి. డిస్క్రిమినేషన్ లేకుండా చేయాలి కనుక మీరు ఎన్నికలు జరపదలచుకుంటే జరుపుకోండి కాని తరువాత మేము చెప్పినట్లు చేయాలని అన్నారు. కనుక డబ్బు ఖర్చు అవుతుంది ఎందుకని ఎన్నికలు వాయిదా వేయవలసివచ్చింది. హైకోర్టుతీర్పు

ఎలా వున్నా సుప్రీంకోర్టుకు వెళ్ళవచ్చు. రాజ్యాంగం ప్రకారం అలా వెళ్ళే హక్కు వారికి వుంది. రిజర్వేషన్ వుండాలంటే హరిజనులు, గిరిజనులు భేదం చూపకుండా రాష్ట్రం మొత్తం మీద సమితులలో కాని, మునిసిపాలిటీలలో కాని, సర్పంచులకు గాని హరిజన గిరిజనులకు 20 పర్సెంటు రిజర్వేషన్ ఇచ్చి చేస్తే డిస్క్రిమినేషన్‌కు అవకాశం లేకుండా పోతుంది. ఆ విధంగా చట్టం మార్పు చేస్తే తప్ప లేకపోతే హైకోర్టు, సుప్రీంకోర్టు బాధ తప్పదు. రిట్ పిటిషన్‌కు అవకాశం లేకుండా, రాజ్యాంగ పరిధికి లోబడి రాజ్యాంగాన్ని కాపాడే పద్ధతిలో పోవాలి. ఇది మార్చి 81 కు తేలుతుందా, 82 కు తేలుతుందా అనేది వేరే విషయము. ప్రభుత్వం దీనిని సీరియస్‌గా ఆలోచించి హైకోర్టు, సుప్రీంకోర్టుల జోక్యం సాధ్యమయినంతవరకు లేకుండా చేసి, కాన్‌స్టిట్యూషన్‌కు అనుకూలంగా మార్చుకుంటూ చేయాలి. పార్టీ సింబల్ మీద అన్ని సంస్థలకు ఎన్నికలు జరపండి అని మేము సవరణ ఇస్తే దానిని త్రోసిపారేశారు. ఈ రోజు ప్రభుత్వం తనంతట తాను ఒక నిర్ణయానికి వచ్చింది. సమితి అధ్యక్షులకు మాత్రం పార్టీ సింబల్ ఇస్తామని, సమితి కౌన్సిలర్స్‌కు ఇవ్వము అని అంటున్నారు. మొన్న మీటింగులో చెప్పాము. సమితి అధ్యక్షునికి ఇచ్చి, సభ్యులకు ఇవ్వకపోతే డిస్క్రిమినేషన్ అవుతుంది అని మేము చెబితే ఎడ్వకేట్ జనరల్ కూడా అవునన్నారు. ఇస్తే అన్ని స్థలాలలో పార్టీ టిక్కెటు ఇవ్వండి, లేదా అన్ని చోట్లా లేకుండా చేయండి. మేము ఎడ్వకేట్ జనరల్‌ను మూడు విషయాలు అడిగాము. సమితి అధ్యక్షుని ఎన్నిక, కౌన్సిలర్స్ ఎన్నిక ఒకేసారి జరపకపోతే అది డిస్క్రిమినేషన్ క్రిందకు రాదా అని అడిగితే తప్పకుండా వస్తుంది. వారు హైకోర్టుకు, సుప్రీంకోర్టుకు వెళ్ళవచ్చు అని అన్నారు. స్థానిక సంస్థలకు, ఎన్నికలు జరగవలసిందే. ఎంత పరిమిత అధికారాలు ఇచ్చినా ఎన్నికలు జరపాలి. ఇప్పటికి ఎన్నికలు జరిపి పది సంవత్సరాలు అయింది. మన ప్రభుత్వం చేయడానికి మూడు నెలలు ఆలస్యం అవుతుంది. ఇలాంటి 1-50 p.
రిజర్వేషన్సు పెట్టడం తరచూ కోర్టుకు రావడం జరుగుతున్నది. అందుని జూన్ సెషనులో సవరణతో బిల్లు వస్తే తప్ప హైకోర్టు సుప్రీంకోర్టు బాధ తప్పదు ఎన్నికలు 81 లో జరపడం సాధ్యం కాదు. ఇంకొక సమస్య వచ్చింది. 18 ఏండ్లు దాటినవారికి ఓటింగు హక్కు యివ్వాలని. పీపుల్స్ రిప్రిజంటేటివ్స్ యాక్టులో గాని లోకల్ బాడీస్ యాక్టులో గాని జనవరి ఫస్టు రెఫరెన్సు డేట్. 81 మార్చిలో జరపాలని బిల్లు తెస్తున్నారు, మన వాతావరణ పరిస్థితి గాని పంటల పరిస్థితిగాని చూచుకొని జనవరి ఫిబ్రవరి నెలల్లో ఎన్నికలు జరిపితే కన్‌వీనియంటుగా వుంటుంది. నవంబరు డిశంబరులో అయితే కష్టం అవుతుంది అలా జరపాలన్నప్పుడు బిల్లులో సవరణ చేయాలి. ఓటర్ల లిస్టు రివైజ్ చేస్తున్నారు, జూన్ జూలైలో చేయవచ్చు ఈ లిస్టును బట్టి ఎన్నికలు జరపాలి 81 జనవరి నుండి మూడు నెలల్లో రెఫరెన్సు డేట్ పెట్టాలి అంటే 81 ఫస్టు క్వార్టర్‌లో పెట్టాలి. వీటి అన్నింటిని దృష్టిలో పెట్టుకొని సవరణ చట్టం [illegible] లేకపోతే ఎన్నికలు వాయిదా వేస్తూ పోతారు.

శ్రీ కె. గోవింద రావు :—అధ్యక్షా, 30 సెప్టెంబరు గడువును పెంచుతూ పెట్టినటువంటి అమెండ్ మెంట్ బిలు ప్రజలకు ఎట్లా కన్పిస్తున్నదంటే అనేకసార్లు మార్పులు చేశారు. యిది ఫైనలుగా జరుగుతుందా అనే పొరపాటు అభిప్రాయం కలిగే అవకాశం వుంది. ఇప్పటికి ఒకసారి పంచాయతీలకు, సమితులకు ప్రజలందరు సిద్ధపడడం అనేక మంది అప్లికేషన్లు పెట్టుకోవడం, తగాదాలు పడడం ప్రతి గ్రామం నిద్ర లేచి సమితి ఎన్నికలు జరుగుతాయనుకోవడం జరిగింది సెప్టెంబరులో జరుగుతాయన్నారు, వర్షాలు వస్తాయి జరగవు గౌరవనీయ సుందరయ్యగారు చెప్పినట్లు ఎప్పుడు జరుగుతాయో చెప్పలేము అందుకని గడువు మరికొంత పెంచి ప్రతిసారి అభాసుపాలు కావడం మంచిదికాదు. సాంప్రదాయ సిద్ధంగా వస్తున్నది అనుకోకుండా వుండేదానికి ఆ పెట్టేది 31 మార్చి 81 వరకు అని పెట్టాలి. సంవత్సరం గడువు వుంది. కాబట్టి యీ గడువు లోపల ప్రెసిడెంటు మెంబర్ల పవర్సు విషయం ఆలోచన చేయాలి. అది అలంకారప్రాయంగా వుంది. డేటు డే బిజినెస్‌లో ప్రెసిడెంటు మెంబర్సును కన్సల్ట్ చేయాలని ఎగ్జిక్యూటివ్ యిన్‌స్ట్రక్షన్సు యిచ్చినట్లు వింటున్నాం. చివరకు యిన్‌స్ట్రక్షను కాపీలు ప్రెసిడెంటు మెంబర్సుకు యివ్వని ఘటనలు వున్నవి అందుచేత యీరకంగా అటు యిటు గాకుండా వుండేదానికంటే సంపూర్ణమైనటువంటి పవర్సు పని చేయడానికి యిస్తే బాగుంటుంది. అవసరమైన సవరణ చేసి లేక ఎగ్జిక్యూటివ్ యిన్‌స్ట్రక్షన్సు యిచ్చి ప్రెసిడెంటు మెంబర్సుకు సంపూర్ణమైనటువంటి పవర్సు ఇచ్చి నడపడాని ప్రోత్సాహం కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్దన రెడ్డి:— అధ్యక్ష మహాశయా, దీనిని సమర్థించడానికి బాగానే వుంది. డెవలప్ మెంటల్ యాక్టివిటీస్‌కు పంచాయతీలు, సమితులు సెంటరు అనుకున్నాము, కాని దినదినం వాటిలో డెవలప్ మెంటల్ యాక్టివిటీస్ లేకుండా పోతున్నాయి. ఇదివరకు సమితిలో హెల్తు యాక్టివిటీస్ వుండేవి. Doctor is not participating అని యిప్పుడు సమితుల్లో వుండే దవాఖానాలు సమితుల్లో భాగస్వాములు కావు, ఇండస్ట్రీస్ భాగస్వాములు కావు ఒక ఫుడ్ ఫర్ వర్కు ప్రోగ్రాం కార్యక్రమాలు తప్ప పంచాయతీలలో వేరే కార్యక్రమాలు లేవు. They are now ceased to be centres of developmental activity. ముఖ్యంగా సిక్స్ పాయింటు ఫార్ములా క్రింద వచ్చే ఫండ్సు పంచాయతీ సమితుల ద్వారా ఖర్చు అయ్యేవి. కరీంనగరం జిల్లాకు 40 లక్షలు వచ్చేవి వుండెను. కార్యక్రమం మొదలయిన తరువాత యింకా 20 లక్షలు వచ్చేవి ఆగిపోయాయి, ఆ 20 లక్షలు ఎప్పుడు యిస్తారు అంటే యీ సంవత్సరం యిస్తామని పోయిన సంవత్సరం చెప్పారు, యిప్పటికి రాలేదు. తెలంగాణాకు యిట్లా 6 పాయింట్సు ఫార్ములా క్రింద వచ్చే డబ్బు అంతా రావడం లేదు. జోనల్ సిస్టం అయిన తరువాత చాలా అన్యాయం జరుగుతున్నది తెలంగాణ ప్రాంతములో. 6వ జోను, 4వ జోను రెండవజోను అని పేరు మాత్రమేగాని

అమలు చేయడం లేదు. స్పెషల్లీ కోఆపరేటివ్ సెక్టారులో ఆంధ్ర ప్రాంతం జోను వేరే వున్నా, అక్కడి వారిని యిక్కడ ఎపాయింటు చేయడం, ట్రాన్స్‌ఫర్ చేయడం వల్ల తెలంగాణాలో వుద్యోగాలు లేకుండా పోతున్నవి. జోనల్ సిస్టం పూర్తిగా తీసివేయండి తెలంగాణా వారికి ఎపాయింటుమెంట్సు, ట్రాన్స్‌ఫర్సు యిక్కడనే కావాలని కోరుతున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి:— అధ్యక్షా, ఈ అమెండుమెంటు బిల్లు ఎందుకు వచ్చింది తమకు తెలుసు. 31 మార్చితో గ్రామ పంచాయతీ కమిటీల గడువు తీరిపోతుంది. ఇంతకు ముందు పంచాయతి సమితులకు, జిల్లాపరిషత్తులకు ఎక్స్టెన్షన్ యివ్వనందువల్ల సమితులు గాని జిల్లాపరిషత్తులు గాని పని చేయడం లేదు. పెద్దలు సుందరయ్య గారు ఒక మంచి మాట చెప్పారు. పంచాయతీ సమితుల్లోగాని, జిల్లాపరిషత్తుల్లో గాని కోఆపరేటివ్ బ్యాంకుల్లో గాని ప్రజా ప్రతినిధులు వుంటే యీ సంస్థలు బాగా పని చేస్తాయని. ప్రభుత్వాధికారుల చేతుల్లో వుంటే ఆ విధంగా పని చేయవు అనేది వాస్తవమైనటువంటి మాట. ఎన్నికలు పెట్టుకోవాలని ప్రభుత్వం ఎంత స్థిరంగా నిర్ణయం తీసుకున్నా కొన్ని పరిస్థితుల వల్ల అనుకున్న ప్రకారం జరగడం లేదు. ఆ పరిస్థితులు అన్ని మాకు తెలుసు. అవి అన్ని చెప్పి సభ సమయాన్ని వృథా చేయదలచుకోలేదు. కొన్ని విషయాలు పెద్దలు, సుందరయ్య గారు గౌరవసభ్యులు గోవిందరావు గారు ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. ప్రభుత్వం దీని గురించి చాలా సీరియస్‌గా ఆలోచన చేస్తున్నది. ముఖ్యమంత్రిగారు యీ మధ్యన కేబినెట్ సబ్‌కమిటీని వేశారు దీనిని థరోగా చర్చించడానికి, లీగల్‌గా అవసరమైతే ఎడ్వొకేట్ జనరల్‌తో ఆలోచించి ఎక్కడెక్కడ మార్పులు తీసుకురావాలా అనే విషయం పరిశీలన చేస్తున్నాము. ఆ సబ్‌కమిటీ యిదే రోజు నాలుగు గంటలకు మీట్ కాబోతుంది. గోవిందరావు గారు యింకొక విషయం చెప్పారు. ప్రిసైడింగు మెంబర్సుకు ఏమి పవర్సు వున్నవో తెలియవు అన్నారు. లాస్ట్ టైము స్పీకరు గారి అనుమతితో జి.ఓ. ను టేబులు మీద పెట్టాము. కొంత మందికి దొరకకపోయినా నేను ప్రిసైడింగు మెంబర్సు అందరికి జి.ఓ. కాపీలను పంపిస్తాను. దానితో సరిపోతుంది. యిక సీరియస్‌నెస్ అవసరం లేదు అని కాదు. ముఖ్యంగా ప్రభుత్వం అనుకున్నది, ఎలక్షన్సు పెడుతున్నాము ఈ నెల రెండు నెలల్లో, ప్రిసైడ్ చేస్తున్నవారికి ఎన్ని అధికారాలు, అవకాశాలు యిచ్చినా లాభకరంగా వుండవు ఈ రెండు నెలల కొరకు అని ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించ లేదు. ఎలక్షన్సు ఇప్పుడు కొంచెము ముందుకు పోతున్నాయి కాబట్టి దానిని కూడా ప్రభుత్వం తప్పకుండా కన్సిడర్ చేసి ఎఫెక్టివ్‌గా వర్కు చేసే విధానంగా ఆలోచిస్తామని మనవి చేస్తున్నాను. శ్రీ సుందరయ్యగారు, గోవిందరావుగారు చెప్పినట్లు సెప్టెంబరులోగా ఎన్నికలు కావాలంటే వర్షాకాలం రావచ్చు, ఈ ఇబ్బందులన్నీ ఉండవచ్చు, శ్రీ గోవిందరావుగారియొక్క అమెండుమెంటు ఏదైతే ఉందో దానిని ప్రభుత్వం ఒప్పుకొంటుందని మనవి చేస్తున్నాను. శ్రీ సుందరయ్యగారు,

గోవిందరావుగారు, జనార్ధనరెడ్డిగారు చెప్పిన విషయాలను దృష్టిలో ఉంచుకుంటామని మనవిచేస్తూ దీనిని పాస్ చేయాలని కోరుతున్నాను.

2-00 p. m. శ్రీ కె. సత్యనారాయణ :— సంవత్సరం మనం పొడిగిస్తున్నాము. కమిటీ మీటింగ్సు ప్రిసైడ్ చేయడం తప్ప ఏ రకమైన ఇనస్ట్రక్షన్సు వారికి వచ్చాయో మాకు తెలియడం లేదు. ఏనాడు మేము ఆ ఆఫీసుకు వెళ్ళినా ఆ రకమైన మర్యాదలు కాని మంచిచెడ్డలు కాని ఏమీ వుండవు. రోజువారి వ్యవహారాలతో ఏమీ సంబంధం లేని మీటింగును రెండు, మూడు మాసాలకు ఒకసారి ప్రిసైడ్ చేయడం తప్ప దాని ఎఫెక్టివ్ ఫంక్షనింగుకు ఉపయోగపడడం లేదు. ఎఫెక్టివ్ ఫంక్షనింగుకు ఏదో జి. ఒ. ఇచ్చారని అంటున్నారు. లాస్టుటైం ఇచ్చిన జి. ఒ. ఏమిటో మాకు ఇంతవరకు స్పష్టంగా తెలియదు, ఇనస్ట్రక్షన్సు ఏమిటో తెలియదు, అందువల్ల ఆ ఇనస్ట్రక్షన్సు ఇచ్చివుంటే వాటిని టేబులు మీద పెట్టమనండి. ఎఫెక్టివ్‌గా పని చేయడానికి, ఎఫెక్టివ్‌గా ఇంప్లిమెంటు కావడానికి అవసరమైనటువంటి ఫుల్ పవర్సును ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :—జిల్లా డెవలప్‌మెంటు బోర్డు అని ఒకటి పెట్టారు దానికి కలెక్టరు చైర్మన్, ఎప్పుడో ఒకసారి పిలుస్తారు. దానిలో ఏమి జరుగుతుందో తెలియదు. ఫంక్షన్సు అన్ని కలెక్టరుగారు చేస్తారు. మమ్ములను పిలిచినప్పుడు ఏమీ జరుగవు. ఇక్కడినుంచి ఫండ్సు వచ్చినా వాటిని ఏమి చేయాలనే వ్యవహారం గురించి ఆ బోర్డులో చర్చించడం జరుగదు. కలెక్టరు సోమోటోగా చేస్తున్నారు, మమ్ములను సంప్రదించరు. కాబట్టి ఫంక్షన్సు కూడా మా సంబంధంగా ఉండాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. నాగారెడ్డి :— పంచాయతీ సమితిని ప్రిసైడ్ చేసే సభ్యుల యొక్క పవర్సు గురించి గౌరవ సభ్యులు చెప్పారు. గత సమావేశంలో ఆ జి.ఓ.లు టేబులు మీద పెట్టడం జరిగింది అయినా చాలామంది చూడలేకుండా ఉండవచ్చు, తీసుకొని ఉండకపోవచ్చు. నేను ఇప్పుడు ప్రిసైడింగు మెంబర్సు కందరికీ ఎన్ని జి.ఓ.లు ఉన్నాయో వాటన్నిటినీ పోస్టుద్వారా పంపిస్తాము. ఎఫెక్టివ్‌గా పనిచేయడానికి ఏమి స్టెప్సు తీసుకోవాలో అవి తీసుకుంటామని మనవి చేస్తున్నాను. జిల్లా డెవలప్‌మెంటు కమిటీ విషయం చెబుతాను. ఒక్కొక్క మినిస్టరును ఇన్‌ఛార్జిగా చీఫ్ మినిస్టరుగారు పెట్టారు. ఆ జిల్లాలో సమావేశాన్ని ఆయనే ప్రిసైడ్ చేస్తాడు. ఆ ఫంక్షనింగు ఎఫెక్టివ్‌గా చేయడానికి మేము ఆలోచిస్తామని మనవిచేస్తున్నాను.

Mr. Deputy Speaker: —The question is :

"The Andhra Pradesh Gram Panchayats and Panchayat Samithis and Zilla Parishads (Amendment) Amending Bill, 1980 be taken into consideration".

The Motion was adopted and the Bill was considered.

Sri K, Govinda Rao : —Sir, I beg to move :

"In clause 2 for the words and figures "the 30th September, 1980". substitute the" 31st March, 1981.

Mr. Deputy Speaker :—Amendment moved.

The question is :

In Clause 2 for the words and figures " the 30th September, 1980 substitute" the 31st March, 1981."

The Amendment was adopted.

Mr. Deputy Speaker : The question is :

"Clause 2, as amended, do stand part of the Bill".

The Motion was adopted and Clause 2, as amended, was added to the Bill.

Mr. Deputy Speaker: The question is :

"Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill".

The Motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri M. Baga Reddy : Sir, I beg to move :

"The Andhra Pradesh Gram Panchayats and Panchayat Samithis and Zilla Parishads (Amendment) Amending Bill, 1980 be passed.'

Mr. Deputy Speaker :—Motion moved.

The question is :

"The Andhra Pradesh Gram Panchayats and Panchayat Samithis and Zilla Parishads (Amendment) Amending Bill, 1980 be passed."

The Motion was adopted and the Bill was passed.

## THE ANDHRA PRADESH GRAM PANCHAYATS (AMENDMENT) BILL, 1980

Sri M. Baga Reddy : Sir, I beg to move :

"The Andhra Pradesh Gram Panchayats (Amendment) Bill, 1980 be taken into consideration."

Mr. Deputy Speaker : Motion moved.

(శ్రీ) సి.హెచ్. విఠల్ రెడ్డి:-అధ్యక్షా, దీనిద్వారా పంచాయితీ ఎన్నికలు ఒక సంవత్సరం వాయిదా పెడుతున్నారు. వాయిదా వేసేటప్పుడు ప్రభుత్వం పునరాలోచన చేయాలని మనవిచేస్తున్నాను. నాన్ షెడ్యూల్డు ఏరియాలో ఉన్న ఎరుకల వారిని ట్రయిబల్సుగా ప్రకటించారు, మొత్తం షెడ్యూల్డు ప్రాంతంగా

ఉన్నచోట రిజర్వేషన్ను పెడుతున్నారు. కాబట్టి నాన్ షెడ్యూల్డు ఏరియాలో ఉన్న లంబాడీలకు, ఎరుకలవారికి కూడా రిజర్వేషన్ను పెడితే బాగుటుంది. ఈ నాడు కొంతమంది షెడ్యూల్డు ప్రాంతాలకుపోయి నిలబడే అవకాశం ఇవ్వాలని రిట్ పిటీషను వేసారు. నాన్ షెడ్యూల్డుఏరియాలో ఉన్న లంబాడీలకు. ఎరుకలవారికి రిజర్వేషన్ను ఇవ్వడం మంచిది. దానిని గురించే పునరాలోచన చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. బాగారెడ్డి:—ఈ మొత్తం వ్యవహారమంతా హైకోర్టులో రిట్ పిటిషనులో నడుస్తున్నది. కనుక ఇక్కడ మేము చెప్పడం న్యాయంకాదు. శ్రీ విఠల్ రెడ్డిగారు చెప్పిన విషయాలను దృష్టిలో ఉంచుకుంటాము.

Mr. Deputy Speaker;—The question is:

"The Andhra Pradesh Gram Panchayats (Amendment Bill, 1980 be taken into consideration."

The Motion was adopted.

Sri K. Govinda Rao:—Sir. I beg to move:

"In Clause 2 for the words and figures "the 30th September, 1980" substitute "the 31st March, 1980."

Mr. Deputy Speaker:—Amendment moved.

The question is:

"In Clause2 for the words and figures 'the 30th September, 1980 substitute "31st March, 1931."

The Amedment was adopted.

Mr. Deputy Speaker:—The question is:

"Clause 2, as amended, do stand part of the Bill."

The Motion was adopted and Clause 2, as amended, was added of the Bill.

Mr. Deputy Speeker:—The question is:

"Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

The Motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

*Sri M. Baga Reddy*:—Sir, I beg to move:

"The Andhra Pradesh Gram Panchayats (Amendment) Bill, 1980 be passed."

Mr. Deputy Speaker,—Motion moved.

The question is:

"The Andhra Pradash Gram Panchayat (mendment) Bill, 1980 be passed."

The Motion was adopted and the Bill was passed.

## ANNOUNCEMENT

re: Joining of Sri C.M. Ramanadha Reddy MLA in Congress Legislature Patry.

Joining of Sri C.M. Ramanadha Reddy,
M.L.A.in Congress (I) Legislature Party.

Mr. Deputy Speaker:—I have received a letter from Sri C. M. Ramanadha Reddy, M.L.A. informing that he has joined the Congress (I) Legislature Party and I have also received a letter from the Leader of the Legislature Party that Sri C. M. Ramanadha Reddy, M.L.A.has been admitted into Congress–I Legislature Party.

The House now stands adjourned till 8-30 a.m. tomorrow.

(The House then adjourned till half past eight O' Clock on Friday, the 20th March, 1980)

---

## CONTENTS —(Contd.)


PAGES.

Calling Attention to Matters of Urgent Public Importance:

re: (1) Law and Order situation in Warangal District. .. 197

re: (2) Acquisition of 42 Acres of Land for House sites to S.Cs., S.Ts. and B.Cs., in Tadepalligudem Area. .. 203

re: (3) Diversion of Traffic via. Monabolu in Nellore District. .. 205

re: (4) Taking up of Upper Nallamada and Nakkalavagu Drainage Works. .. 207

re: (5) Collapse of Bus Stand at Nakrekal, Nalgonda District. .. 209

Papers laid on the Table. .. 210

Paper Placed on the Table. .. 213

Presentation of the Report of:

1. Committee on Public Accounts. 224

2. Committee on Welfare of Scheduled Tribes. 225

Government Bill:

The Andhra Pradesh Appropriation Bill, 1980. 225

Supplementary Estimates of Expenditure for 1979-80. 239

Government Bills:

1. The Andhra Pradesh Gram Panchayats and Panchayat Samithis and Zilla Parishads (Amendment) Amending Bill, 1980. 244

The Andhra Pradesh Gram Panchayats (Amendment) Bill, 1980. 249

Announcement:

re: [illegible] Reddy, MLA in Congress (I) [illegible] .. [illegible]